ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

4-8-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 185, పేజీలు : 10+4 వెల : 6.50


హర్యానాలో మళ్లీ ఘర్షణలు.. తృటిలో తప్పించుకున్న జడ్జి

5లో

జ్ఞానవాపి మసీదులో సర్వేకు హైకోర్టు అనుమతి

# ప్రతి ప్రభుత్వ బడికి అంతర్జాలం



## ● పాఠశాలల్లో బాలికల భద్రత కోసం ప్రత్యేక చర్యలు ● రాష్ట్రంలో నాడు, నేడు కింద 468 జూనియర్ కళాశాలల అభివృద్ధి ● ప్రతి స్కూల్‌లో కంటింజెన్సీ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవాలి: సిఎం జగన్

**విజయవాడ,ఆగను3,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఇంటర్నెట్ (అంతర్జాలం) సదుపాయం కల్పించనున్నట్లు సిఎం జగన్మోహనరెడ్డి తెలిపారు.తద్వారా అత్యంత ఖరీదైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా లభిస్తోందన్నారు.ఏ కార్పోరేట్ పాఠశాలల్లోను లేని సదుపాయాలు ప్రభుత్వ స్కూళ్లలోకి అందుబాటులోకి వస్తాయని తెలిపారు.పాఠశాల విద్య,బాలిక సంరక్షణ,డిజిటలైజేషన్, బాలికల సంరక్షణ,భద్రత తదితర అంశాలపై సిఎం జగన్ అధికారలుకు పలు కీలకాదేశాలు జారీ చేసారు. సమాచార, పౌర సంబంధాల శాఖ సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్ అధికారులకు వివరిస్తూ ప్రతి పాఠశాలల్లో అన్ని తరగతుల్లో డిజిటల్ పద్దతిలో విద్యాబోధన కోసం టీవీలు ఏర్పాటుచేస్తామన్నారు. దశల వారిగా అన్ని పాఠశాలల తరగతి గదుల్లో డిజిటల్ స్క్రీన్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఇందుకు సంబంధించి తాను విద్యా అధికారులతో నిరంతరం పర్యవేక్షణలో ఉంటానన్నారు. విద్యావ్యవస్థ అభ్యున్నతిని మనం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతి ప్రణాళిక కచ్చితంగా అమలు కావాలన్నారు.నాడు,నేడు కింద పనులు పూర్తి చేసుకున్న స్కూళ్లలో నిర్వహణ వచ్చే ఏడాది విద్యాకానుక ఈ విద్యాసంవత్సరమే అందించిన క్రమంలో ఎక్కడైన విద్యార్థులకు ఈ కిట్ అందకుంటే,ఆ దిశలో చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పాఠశాల పరిధిలో బాలిక భద్రత కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు.

పాఠశా లలనిర్వహణ,నూతనంగా అందుబాటులో తెచ్చిన సాంకేతిక సదుపాయాలపై పర్యవేక్షణకు ఒక ప్రత్యేక అధికారికి బాధ్యతలు అప్పగిస్తామ న్నారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని సూచిస్తున్నారు. అలా చేయడంవలన ఆయా పాఠ్యంశాలపై మీద గట్టిపట్టున్న ఉపాధ్యాయుల సేవలను సమర్ధంగా వినియోగించుకోవాలని అధి కారులను ఆదేశిస్తున్నారు.ఉపాధ్యాయుల్లో అపార ప్రతిభ ఉంటుందని.ఆ ప్రతిభను వ్యక్తికరించే దిశలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఉపాధ్యాయులను మంచి చదువుల కోసం వాడుకోవాలని, అందుకనే నూతన విద్యావిధానమని సిఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేస్తున్నారు. విద్యార్థులకు మనం 8వ తరగతిలోనే ట్యాబ్స్ ఇస్తున్నామన్నారు. ఇవి మంచి ఎడ్యుకేషనల్ కంటెంట్‌తో ఉంటాయి.

మారే తరగతికి అనుగుణంగా కంటెంట్ ఉంటుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు నైపుణ్యం ఉన్న టీచర్లతో బోధనకే నూతన విద్యా విధానమని ముఖ్యమంత్రి తెలిపారు. అమలులోకి వచ్చిన నూతన విద్యా విధానంలో ఒక స్కూలు మూసేయ కూడద ≫2



## ఢిల్లీ ఆర్డినెన్స్‌కు లోక్‌సభ ఓకే

### బిల్లుపై చర్చలో ఆప్, విపక్ష సభ్యుల రభస

**న్యూఢిల్లీ,ఆగస్టు 3:** ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతం దేశరాజధాని ప్రాదేశిక ప్రాంతంలో అధికారుల నియామకాలు, బదలీలకు సంబంధించి ప్రవేశపెట్టిన సవరణ బిల్లుకు మూజువాణి ఓటుతో లోక్‌సభ ఆమోదం తెలిపింది. మొత్తం విపక్షం వాకౌట్‌చేయడంతో అధికార పక్ష సభ్యుల మెజార్టీతో ఈ బిల్లును ఆమోదించారు. ఢిల్లీలో పాలనా సేవల నియంత్రణ బిల్లును ఆమోదిస్తున్నట్లు స్పీకర్‌ప్రకటించారు. తీవ్రస్థాయిలో వాగ్యుద్ధం, చర్చలుజరిగిన అనంతరం ప్రతిపక్షం సభనుంచి వాకౌట్‌చేసింది. బిల్లును ఏకపక్షంగా లోక్‌సభ ఆమోది స్తోందని చెపుతూ బిల్లు ఆమోదం పొందిన తర్వాత విపక్షం బాయ్‌కాట్‌చేసింది. అంతకుముందు నుంచి కూడా ప్రతిపక్షకూటమి ఇండియాలో భాగస్వామిగా ≫2

## వర్శిటీలు, ట్రిపుల్ ఐటిలలో నియామకాలకు గ్రీన్‌సిగ్నల్

### 3295 మంది అధ్యాపక పోస్టులకు 23న నోటిఫికేషన్ జారీ

### సెప్టెంబరు 3,4 వారాల్లో ఆన్‌లైన్ పరీక్షలు

### అక్టోబరు 10 నాటికి ఫలితాలు విడుదల

### నవంబరు 15 నాటికి ఇంటర్వ్యూలు సహా నియామక ప్రక్రియ పూర్తి


**విజయవాడ.ఆగస్టు 3,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, ట్రిపుల్ ఐటీలలో అధ్యాపకులు నియామకాలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు.ట్రిపుల్ ఐటీలలో అధ్యాపకులు నియామకాలపై సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో విశ్వవిద్యాలయాలు, ట్రిపుల్ ఐటీల్లో 3295 పోస్టుల భర్తీకి సీఎం జగన్ ఆమోదం తెలిపారు.నవంబరు నాటికి నియామక ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ పోస్టుల భర్తీపై ఆగస్టు 23న నోటిఫికేషన్ జారీ అవుతుంది. మొత్తం 3295 అధ్యాపక పోస్టులకు సంబంధించి ఈ నోటిఫికేషన్ ఉంటుంది. సెప్టెంబరు 3,4 వారాల్లో పరీక్షలు నిర్వహిస్తారు.అక్టోబరు 10 నాటికి పరీక్షా ఫలితాలు విడుదల చేస్తారు.రిటన్ టెస్ట్ ఫలితాలు విడుదల అనంతరం నెల రోజుల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు.నవంబరు 15 నాటికి ఇంటర్వ్యూలు సహా నియామక ప్రక్రియ పూర్తవుతుంది.ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటారు.ఆన్‌లైన్ పరీక్షా విధానంలో ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాల్లో పూర్తి స్థాయి రెగ్యులర్ సిబ్బంది నియామకానికి సమావేశంలో సిఎం జగన్ అంగీకరించారు. విశ్వవిద్యాలయాల్లో 2635 అసిస్టెంట్ ప్రొపెసర్లు, అసోసియేట్ ప్రొపెసర్లు, ప్రొపెసర్లుతో పాటు ట్రిపుల్ ఐటీల్లో 660 పోస్టుల భర్తీ చేస్తారు. ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖలో దాదాపు 51వేల పోస్టులను భర్తీ చేస్తారు.ఉన్నత విద్యాశాఖలో అత్యున్నత ప్రమాణాల కల్పనలో భాగంగా ఇప్పటికే ప్రపంచ స్థాయి కరిక్యూలమ్ ఏర్పాటు దిశగా సన్నాహాలు చేస్తున్నారు.ఈ అంశాలన్నింటి ఉటంకిస్తూ సీఎం జగన్ సమావేశంలో మాట్లాడుతూ ట్రిపుల్‌ఐటీలో 660 అధ్యాపక, సహాయక ప్రొపెసర్లు, సంయుక్త ప్రొపెసర్లు, ప్రొఫెసరు పోస్టుల భర్తీకి అధికారులు చేసిన ప్రతిపాదనలకు అంగీకరిస్తున్నట్లు తెలిపారు. ≫2

## ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణంపై స్టే

### రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు షాక్

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వానికి రాష్ట్ర హైకోర్టు ఊహించని షాకిచ్చింది.అమరావతిలో సిఆర్డీఎ పరిధిలో ఆర్-5 జోన్ ఇళ్ల నిర్మాణంపై రాష్ట్ర హైకోర్టు స్టే విధించింది. ఇళ్ల నిర్మాణాలు నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. గురువారం ఆ మేరకు హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది.ఆర్-5 జోన్ ఇళ్ల నిర్మాణాన్ని నిలువరించాలని కోరుతూ దాఖలైన వ్యాజ్యాలపై జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు, జస్టిస్ సీహెచ్ మానవేంద్రరాయ్, జస్టిస్ రవినాథ్ తిల్హారిలతో కూడిన హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. రాజధానేతర ప్రాంత వాసులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు అమరావతి ఆర్-5 జోన్ ఏర్పాటు చేసారు. 1402 ఎకరాలను గుంటూరు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టరుకు బదిలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.హైకోర్టు,సుప్రీం కోర్టుల్లో రైతులు దాఖలు చేసిన పిటిషన్లపై విచారించిన అనంతరమే ఆ న్యాయస్థానాల ఆదేశాలను అనుసరించి ప్రభుత్వం ఆ స్థలాల్లో ఇళ్ళ స్థలాలు పంపిణీ చేసింది.ఈ స్థలాల్లో సిఎం జగన్ గత నెలలో ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపనచేసారు. గుంటూరు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్లులకు బదిలీ చేస్తూ ఇచ్చిన జీవో ఇచ్చారు. అయితే ఆర్-5 ≫2




## పవన్ మూడోవిడత వారాహి యాత్ర 10 నుంచి

### విశాఖలో యాత్ర మొదలు: నాదెండ్ల

**విజయవాడ.ఆగస్టు3,ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ మూడో విడత వారాహి విజయయాత్ర ఈ నెల 10 నుంచి విశాఖపట్టణంలో మొదలవుతుందని ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. వారాహి యాత్ర ఏర్పాట్లపై ఉమ్మడి విశాఖపట్టణం జిల్లా నాయకులతో ఆయన గురువారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ గత రెండు విడతల్లో నిర్వహించిన వారాహి విజయయాత్రను ≫2



సాగునీటి ప్రాజెక్టులపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇస్తున్న చంద్రబాబు నాయుడు

## గోదావరి నీళ్లు సీమకు ఇవ్వడమే నా లక్ష్యం

### మూడు నెలల్లో వైఎస్సార్సీ పని ఖాళీ: మాజీ సిఎం చంద్రబాబు

**అనంతపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త బ్యూరో:** గోదావరి నీళ్లను రాయలసీమకు ఇవ్వటమే తన జీవిత లక్ష్యం అని, మూడు నెలల్లో వైఎస్సార్సీ పని అయిపోతుందని మళ్లీ ఎప్పుడు వైఎస్సార్సీ అధికారంలోకి రాదని టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వెల్లడించారు. సాగునీటి ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమంలో భాగంగా అనంతపురంలోని వైవిఆర్ కళ్యాణ మండపంలో గురువారం సాగునీటి ప్రాజెక్టులపై టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ చేశారు. అనంతపురం జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు టిడిపి హయాంలోనే ఎక్కువ నదులు ఖర్చు చేశామని వైఎస్సార్సీ హయాంలో ఏమి చేయలేదని పలు లెక్కలతో చంద్రబాబు వివరించే ప్రయత్నం చేశారు. హంద్రీనీవా సుజల స్రవంతి పథకంలో భాగంగా జీడిపల్లి రిజర్వాయర్‌ను నిర్మించి నీళ్ల ఇవ్వడం వల్లే కియా కార్ల ఫ్యాక్టరీ వచ్చిందని అది టిడిపి వల్లే సాధ్యమైందని ఆయన వెల్లడించారు. వైఎస్సార్సీ హయాంలో ప్రాజెక్టులకు చేసింది ఏమీ లేదని ఆయన దుయ్యబట్టారు. సిఎం జగన్ ప్రాజెక్టుల కోసం ఏం చేయకపోగా ≫2



## ఇసుక తవ్వకాలు ఆపండి

### ఎన్జీటీ ఆదేశం

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు వెంటనే ఆపాలని నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ (ఎన్‌జిటీ) తీర్పును వెల్లడించింది. నాగేంద్రకుమార్ ధాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ≫2



గురువారం మన్యం బంద్ కారణంగా పాడేరులో రోడ్లు నిర్మానుష్యంగా మారిన దృశ్యం - '3'లో



గురువారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీకి తన సోదరుడు ఆరికె చక్రవర్తి ఆత్మకథను బహూకరిస్తున్న బిజెపి ఎంపి, ప్రముఖ నటి హేమమాలిని

# లోక్‌సభ ఓకే

≫ ఉన్న ఆమ్ ఆద్మీపార్టీ సభ్యులు సభలో తీవ్ర అభ్యంతరాలు లేవనెత్తారు. విపక్ష కూటమి సైతం ఢిల్లీసేవలు బిల్లు కేంద్రం పరిధిలో ఉంటే ప్రజా స్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను నియంత్రించడమే అవుతుందని, నిష్క్రియ ప్రభుత్వాలుగా మార్చడానికి, అధికార పక్షం రాజకీయ లబ్ధికే చేపట్టిందని విమర్శలు చేసారు. మణిపూర్ హింస పైనా చర్చజరగాలని డిమాండ్‌తోపాటు సేవల నియంత్రణ బిల్లును వెనక్కితీసుకోవాలంటూ విపక్షాలు నిరసనలు ప్రకటించాయి. బిల్లు ప్రవేశ పెట్టడంలోని ఆంతర్యాన్ని వివరిస్తూ హోంమంత్రి సుదీర్ఘ ప్రసంగంచేసారు. ప్రతిపక్షాలు అడ్డుకోవడం అర్థరహితమని, ఈ బిల్లుతో పర్యవేక్షక అధికారాలు మొత్తంకేంద్రం పరిధిలోనే ఉండాలని స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కొనసాగుతోందని ఆనాటి రాజకీయ ఉద్దండులు సైతం ఇదే చెప్పారని, ఢిల్లీకి రాష్ట్రహోదాను కూడా వ్యతిరేకించారని అమిత్‌షా తన ప్రసంగంలో విపక్షాలను దుయ్యబట్టారు. ఎట్టకేలకు ప్రతిపక్షం వాకౌట్‌తో ఢిల్లీ సేవల నియంత్రణ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందింది.

**నెహ్రూ, అంబేద్కర్‌లే ఢిల్లీకి రాష్ట్రహోదా వ్యతిరేకించారు: అమిత్‌షా**

ప్రతిపక్ష పార్టీలు తమ కూటమి గురించి మాత్రమే కాకుండా ఢిల్లీ గురించి ఆలోచించాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సూచించారు. కేంద్రం పార్లమెంటులోప్రవేశపెట్టిన ఢిల్లీ అధికారుల నియంత్రణ బిల్లుపై జరుగుతున్న చర్చలోభాగంగా ఆయన విపక్షాలకూటమి ఇండియాపై చురకలువేసారు. జవహర్‌లాల్ నెహ్రూ, అంబేద్కర్ వంటి నాయకులే ఢిల్లీకి రాష్ట్రహోదాను వ్యతిరేకించారని గుర్తుచేసారు. మీకూటమిలో ఉన్నారన్న ఒక్క కారణంచేత ఢిల్లీలో జరుగుతున్న అవినీతికి మద్దతు పలకవద్దని అన్ని పార్టీలను కోరుతున్నానని, ఎందుకంటే ఈకూటమి ఉన్నప్పటికీప్రధానిమోడీ రాఉన్న ఎన్నికల్లో పూర్తి మెజార్టీతో విజయం సాధిస్తారని ప్రకటించారు. ప్రస్తుతం ఢిల్లీలో ఆమ్ ఆద్మీపార్టీ అధికారంలో ఉందని, ఆపార్టీ కొత్తగా ఏర్పడిన ప్రతిపక్షాలకూటమి ఇండియాలోభాగం అయింది.

ఈక్రమంలోనే అమిత్‌షా ఈసూచనలుచేసారు. అలాగే ఆప్‌పై తీవ్ర స్థాయి విమర్శలుకూడాచేసారు. 2015లో ఢిల్లీలో ఆపార్టీ అధికారంలోకి వచ్చింది. వారి ప్రధన ఉద్దేశ్యం ఘర్షణ పడటమే. ఇక్కడ బదిలీల అంశం సమస్యకాదని, వారి బంగ్లాల నిర్మాణం వంటి వాటిలో జరుగుతున్న అవినీతిని దాచేందుకు విజిలెన్స్ విభాగాన్ని నియంత్రిస్తుండటమే అసలు సమస్య అని అన్నారు. 2015 ముందువరకూ వివిధ ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఢిల్లీలోని పాలనా వ్యవహారాలు సజావుగా కొనసాగాయని ఆప్‌పై విమర్శల దాడిచేసారు. నెహ్రూ, సర్దార్ పటేల్, సి.రాజగోపాలాచారి, రాజేంద్ర ప్రసాద్, బిఆర్ అంబేద్కర్ వంటి నాయకులు ఢిల్లీకి పూర్తిస్థాయి హోదా ఇవ్వాలన్న ఆలోచనను వ్యతిరేకించారని ఆయన సభలో ప్రస్తావించారు.

# ప్రతి ప్రభుత్వ బడికి అంతర్జాలం

≫ న్నారు. ఒక్క టీచర్‌ను కూడా తొలగించకూడదని అధికారులకు స్పష్టం చేశారు. విద్యారంగంలో సమూల మార్పులతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ వారంలో ప్రతిపాదనలను ఖరారు చేయాలని ఆయన ఆదేశించారు. నూతన విద్యావిధానం అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఈపి) ప్రకారం.. నాణ్యమైన విద్య, నాణ్యమైన బోధన, నాణ్యతతో కూడిన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా నూతన విద్యావిధానం అమలు చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. విద్యార్థుల నిష్పత్తికి తగినట్టుగా ఉపాధ్యాయులు ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పష్టం చేశారు. నాడు-నేడు పనులు నిధుల విడుదల దగ్గర నుంచి పనుల వరకు షెడ్యూల్ ప్రకారం నిర్ణీత సమయంలోగా అన్నీ జరగాలని సిఎం చెప్పారు. దీనివల్ల ఫలితాలు త్వరగా పిల్లలకు అందుతాయన్నారు. నూతన విద్యావిధానం ప్రతిపాదనల ప్రకారం అంగన్‌వాడీ సెంటర్లను మ్యాపింగ్ చేసిన అధికారులు వాటి వివరాలను సిఎంకు తెలిపారు. నూతన విద్యావిధానం కోసం కొత్త తరగతి గదుల నిర్మాణం వల్ల రెండో దశ నాడు-నేడుకు ఎలాంటి భంగం రాకూడదని సిఎం స్పష్టం చేశారు. చదువు మాత్రమే సామాజిక రుగ్మతలను, అసమానతలను తొలగిస్తుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులను నూతన విద్యావిధానం దోహదం చేస్తోందన్నారు. నాడు,నేడు మొదటి విడతలో రూ.4000కోట్లకు పైగా వ్యయంతో 16వేల విద్యాలయాల రూపురేఖలు మార్చివేసామన్నారు. ప్రభుత్వ బడులన్ని ఇప్పుడు కార్పొరేట్ పాఠశాలకు మించిన మౌలిక వసతులు కలిగి వున్నాయన్నారు. పిల్లలు ఇప్పుడు తాము ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులమని ఘనంగా చెప్పుకుంటున్నారన్నారు. నాడు,నేడు రెండో దశ ఖర్చు అంచనా రూ.11,267కోట్లు అని తెలిపారు. నాడు,నేడు కింద 468 జూనియర్ కళాశాలలు అభివృద్ధి చేస్తామన్నారు. నాడు,నేడు పనులకు సంబంధించి సచివాలయాలలో 12వేల మంది ఇంజనీర్లు,సిబ్బందికి శిక్షణను ఇప్పవిస్తున్నట్లు తెలిపారు. స్కూల్లో శానిటేషన్ వ్యవస్థ అత్యంత స్వచ్ఛంగా సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. టాయిలెట్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధను చూపించాలన్నారు. నాడు-నేడు యథావిధిగా కొనసాగించాలని ఆదేశించారు. కనీసం 21,654 తరగతిగదులు నిర్మించాల్సి ఉంటుందన్నది ప్రాథమిక అంచనా అని అధికారులు తెలిపారు. మొదటి విడత నాడు-నేడు, రెండవ విడత నాడు-నేడు ఇది అదనం అని చెప్పారు. దీనిపై సమగ్ర నివేదిక తయారు చేయాలని సిఎం ఆదేశించారు. ప్రభుత్వ స్కూళ్లలో పిల్లలు ఉండే వాతావరణం కల్పించడానికే నాడు-నేడు మౌలిక వసతులను కల్పిస్తున్నామని, ఈ విషయంలో రాజీపడరాదని చెప్పారు. పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు వర్క్‌బుక్ యాక్టివిటీస్ నిర్వహించాలి. వర్క్‌బుక్స్ ద్వారా పిల్లలకు బోధిస్తారు. వర్క్‌బుక్స్‌ను కరెక్టు చేసి పిల్లలకు తగిన సూచనలను అందించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాలన్నింటిని పూర్వ ప్రాథమిక విద్యాలయాలుగా మనం మారుస్తున్నామని అక్కడ ఆటపాటలతో పాటు విద్యాబుద్ధులు నేర్చుకునే పిల్లలకు ఆంగ్లమాధ్యమం కీలకంగా బోధన చేస్తామన్నారు, తెలుగుభాషా పట్ల వారిలో మక్కువను పెంచుతామన్నారు. ఈ ఏడాది విద్యాకానుక కింద నూటికి నూరుశాతం పంపిణీ పూర్తయినట్లు అధికారులు సిఎం జగన్ దృష్టికి తీసుకుని వచ్చారు. కోవిడ్ పరిస్థితులు తగ్గుముఖం పడుతున్నందున వచ్చే విద్యాసంవత్సరంలో పిల్లలు పాఠశాలలకు వెళ్లేనాటికి విద్యాకానుక అందించాలన్నారు. వచ్చే ఏడాది విద్యాకానుకను పాఠశాల తెరిచే నాటికే అందించాలన్నారు. వచ్చే ఏడాదినుంచి విద్యాకానుకలో భాగంగా స్పోర్ట్స్ షూస్, స్పోర్ట్స్ డ్రెస్, మంచి నాణ్యతతో కూడి ఉండే విధంగా చూడాలన్నారు. స్కూల్లో చేరిన ప్రతి విద్యార్థికి డిక్షనరీ తప్పని సరిగా అందివ్వాలన్నారు. పాఠ్య ప్రణాళికలో ఒక భాగంగా డిక్షనరీలో ఒక పదాన్ని తెలుగు,ఇంగ్లీషుల్లో విద్యార్థి అధ్యయనం చేసేదిశలో శిక్షణ ఇవ్వాలన్నారు. 8,9,10 తరగతివిద్యార్థులు డిజిటల్ లెర్నింగ్ వీలైనదిగా ఉండాలన్నారు. రాష్ట్రంలో ప్రతిపార్లమెంటు నియోజకవర్గానికి ఒక నైపుణ్యాభివృద్ధి కళాశాల ఏర్పాటు వేగవంతంగా జరగాలన్నారు.

పాఠశాలల నిర్వాహణ కీలక బాధ్యత కావాలన్నారు. పాఠశాలల్లో ఎటువంటి మరమ్మత్తులు వచ్చినా, ఏదైనా సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కరించుకోవడానికి కంటిజెన్సీ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలల్లోను విధిగా ఈ ఫండ్ ఉండాలన్నారు. దీనిపై ఎస్‌ఓపీలను తయారు చేసుకోవాలన్నారు. నూతన విద్యావిధానం అమలుపై అన్ని రకాలుగా సిద్ధం కావాలని, ఈ దిశగా అడుగులు ముందుకేయాలన్నారు. పాఠ్యపుస్తకాలు ముద్రణ నాణ్యతను పెంచడంతో పాటు, కనీసం మూడో తరగతి నుంచి పాఠ్యాంశాల వారీగా ఉపాధ్యాయులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ తరగతి నుంచే టోఫెల్ శిక్షణ ఉంటుందని పనుర్ధాటించారు. సీబీఎస్ఈ అఫిలియేషన్‌పై ముఖ్యమంత్రి జగన్‌కు అధికారులు వివరించారు, ముందుగా 1000 స్కూల్స్‌ను అఫిలియేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఐసీఎస్ ఈ అఫిలియేషన్ మీద కుడా దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి సూచించారు. ప్రభుత్వం పూర్వప్రాథమిక విద్య, ప్రాథమిక విద్యాస్థాయి నుంచే విద్యతో పాటు సామాజిక అవగాహన కలిగించే దిశలో పాఠ్యప్రణాళికను రూపొందించి విద్యను అందించేందుకు కార్యచరణను చేపట్టిందన్నారు.



ఎంపి రామ్ మోహన్‌నాయుడు నాయకత్వంలో ఎపి సర్పంచ్‌లు గురువారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలుసుకొన్న దృశ్యం

# ఆర్థిక పరిస్థితి ఎటువంటి సంక్షోభంలో లేదు

## ఎపి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఆర్థిక పరిస్థితి ఎటువంటి సంక్షోభంలో లేదని రాష్ట్ర ఫైనాన్స్ శాఖామంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్పష్టం చేసారు. గత ప్రభుత్వం సంక్షేమం పేరిట హద్దులు మీరి అప్పులు చేసి, వ్యక్తిగత ప్రయోజనాలకు వాడుకున్నారన్నారు. తమ ప్రభుత్వం గత ప్రభుత్వంతో పోల్చుకుంటే చాలా తక్కువ అప్పులను చేసిందని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటు సాక్షిగా వెల్లడించారన్నారు. గురువారం సచివాలయంలో రాజేంద్రనాథ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఎపి అప్పుల గురించి అత్యున్నత చట్టసభలో గణాంకాలతో సహా ఆర్థిక మంత్రి వెల్లడించినా తెలుగుదేశంకు చెందిన కొంత మంది నాయకులు, మేధావులుగా తమను తాము ప్రకటించుకున్న వారు. ఆర్థిక నిపుణులు రాష్ట్ర ఎకానమీపై నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. గతంలో ఎప్పుడు అప్పులపై రాష్ట్రానికి కేంద్రం సహకరించకూడదని వీళ్ళంతా అబద్దాలను ప్రచారంలోకి తీసుకుని రావడం ద్వారా పలు కుట్రలు చేసారన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి దేశాన్ని ఉద్దేశించి మాట్లాడితే దాన్ని నమ్మరన్నారు. కొత్తగా వచ్చిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురంద్రేశ్వరి మాట్లాడితే అవి అబద్దాలైన కొందరు పనిగట్టుకుని కొండంతలు చేసి ప్రచారం చేస్తున్నారన్నారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మాటలను జనంలోకి వెళ్ళనివ్వడం లేదన్నారు. ఆమె మాటలు అబద్ధమన్నట్లు మాట్లాడుతున్నారన్నారు. ఆర్బీఐ చెప్పినా నమ్మం అంటారన్నారు. స్వయం ప్రకటిత మేధావులుచెబితే అదేకరెక్ట్ అంటాడన్నారు. దేశంలో నిబంధనలు ఉండవా ? మన రాష్ట్రానికి ప్రత్యేకంగా రూల్స్ ఉంటాయా? అని ఆయన ప్రశ్నించారు. 2019లో చంద్రబాబు అధికారం నుంచి దిగేనాటికి ఉన్న రాష్ట్ర అప్పు 2,64లక్షల కోట్లు అన్నారు. 2023లో అప్పు రూ.4.22లక్షల కోట్లు అన్నారు. అంటే తమ ప్రభుత్వం నాలుగేళ్ళలో చేసిన అప్పు 1.77లక్షల కోట్లు అన్నారు. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారా గత ప్రభుత్వం రూ.20వేల కోట్లు గత ప్రభుత్వం చేసిందన్నారు. 2019 ఏప్రిల్ నెలలో 5వేల కోట్లు అప్పు చేసి, పసుపు, కుంకుమ పేరిట వాడిన విషయం, దారిమళ్ళించిన విషయం వాస్తవమా? కాదా? అన్నారు. కార్పోరేషన్ ద్వారా తమ ప్రభుత్వం చేసిన అప్పు కేవలం రూ.10.200వేలకోట్లు అన్నారు. గత ప్రభుత్వ హయంలో రెవెన్యూలోటు 2.4శాతం, అప్పుడు జాతీయసగటు 2.5శాతం అన్నారు. మా ప్రభుత్వంలో రెవెన్యూ లోటు 2.7శాతమన్నారు. ఇప్పుడు జాతీయ సగటు 4.8శాతం రెవెన్యూలోటు ఉందన్నారు. జాతీయ సగటులో సగం మాత్రమే రాష్ట్రంలో రెవెన్యూలోటు ఉందన్నారు.

# ఇళ్ల నిర్మాణంపై స్టే

≫ జోన్‌లో ఇళ్ల నిర్మాణ ప్రక్రియను సవాల్ చేస్తూ రాజధాని ప్రాంత గ్రామాల రైతు సంక్షేమ సంఘాలు, రాయపూడి దళిత బహుజన సంక్షేమ ఐక్య కార్యచరణ సమితి ఎపి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన జరపడానికి ముందు హైకోర్టు తీర్పును రిజర్వుచేసింది. ఆ సందర్భంలో ఇళ్ల నిర్మాణానికి సంబంధించి చేసే వ్యయం ఎవ్వరు భరిస్తారని ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో ఇళ్లనిర్మాణంపై హైకోర్టు స్టే విధించింది. హైకోర్టు తీర్పుపై ఎపి ప్రభుత్వ సుప్రీం కోర్టు ఆశ్రయించనున్నట్లు సమాచారం!

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:03/08/23

DAY - SINGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 314925
2nd Prize Rs.7000/- 06569
3rd Prize Rs.3500/-
19576 34527 39001 52701 61271
67480 76050 77346 78215 79198
4th Prize Rs.200/-
0564 1435 4234 4713 6089 7750 8017
8212 9350 9529
5th Prize Rs.100/-
0082 0141 1420 1820 2493 3507 3693
5839 7081 9555
6th Prize Rs.50/-
0031 1769 3059 4977 6256 7590 9219
0329 1903 3195 5141 6487 7744 9232
0699 1906 3197 5147 6629 7884 9294
0703 1974 3402 5199 6717 7980 9398
0831 2015 3671 5274 6731 8137 9503
0981 2028 3679 5289 6744 8435 9606
0999 2115 3850 5373 6830 8482 9629
1088 2137 4188 5496 6962 8493 9798
1092 2269 4300 5521 7092 8506 9976
1154 2416 4324 5588 7106 8812 9995
1181 2517 4350 5931 7252 8937
1195 2797 4402 6044 7301 8953
1301 2834 4694 6055 7478 9015
1577 2840 4935 6100 7486 9159
1593 2937 4952 6142 7575 9165

DAY - KUIL SERIES Dr No:198
1st Prize Rs.100000/- 771253
2nd Prize Rs.7000/- 06972
3rd Prize Rs.3500/-
07312 16196 34698 37532 44768
54921 72558 75668 82841 92407
4th Prize Rs.200/-
0570 1243 1642 2621 2655 4053 5827
9292 9774 9994
5th Prize Rs.100/-
0901 1408 1716 2266 2605 4153 4631
7355 7706 8232
6th Prize Rs.50/-
0154 0843 1998 3674 5512 7033 8943
0204 0862 2243 3713 5519 7158 9062
0299 0881 2353 3736 5575 7164 9302
0314 0905 2512 3793 6087 7225 9448
0363 1095 2555 4008 6309 7401 9510
0437 1107 2580 4088 6323 7732 9585
0451 1119 2694 4095 6377 7735 9727
0586 1161 2843 4115 6381 7876 9743
0623 1373 2894 4425 6387 7952 9770
0701 1388 2955 4567 6397 8163 9972
0708 1426 3098 4722 6413 8193
0757 1506 3338 4940 6416 8200
0805 1549 3429 5216 6429 8282
0827 1757 3489 5385 6457 8463
0832 1975 3627 5419 6900 8656

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:03/08/23

DAY - ROSA SERIES Dr No:198
1st Prize Rs.100000/- 676894
2nd Prize Rs.7000/- 33730
3rd Prize Rs.3500/-
04897 09707 24882 48592 50588
63595 64155 83787 89052 96213
4th Prize Rs.200/-
1803 3160 3634 3667 5620 5644 6305
6410 6652 7639
5th Prize Rs.100/-
2090 2183 3503 3878 5386 6019 6493
7632 8095 9427
6th Prize Rs.50/-
0150 2021 3695 5165 6277 8179 9512
0364 2055 3732 5281 6435 8246 9558
0477 2417 3979 5286 6770 8252 9596
0666 2473 4007 5300 6780 8339 9653
0930 2640 4091 5447 6808 8486 9722
1007 2678 4185 5591 6813 8554 9751
1079 2733 4231 5763 6885 8587 9785
1226 2929 4246 5766 6989 8793 9825
1285 3011 4498 5914 7107 8830 9847
1342 3079 4585 5918 7427 8839 9919
1498 3194 4658 5938 7672 8876
1660 3271 4734 6001 7746 8983
1851 3338 4737 6012 7756 9089
1960 3437 4780 6121 8007 9253
1964 3443 5091 6219 8009 9298

DAY - DEAR SERIES Dr No:198
1st Prize Rs.100000/- 937481
2nd Prize Rs.7000/- 97984
3rd Prize Rs.3500/-
06793 09873 25710 33075 62893
67159 67518 79663 95361 98441
4th Prize Rs.200/-
0384 1071 1116 1811 3251 4941 5537
8597 9261 9694
5th Prize Rs.100/-
0074 0340 0836 1162 2302 4859 6588
9071 9604 9693
6th Prize Rs.50/-
0234 2049 3134 4466 5843 6935 8517
0400 2072 3221 4500 6047 7030 8950
0797 2083 3360 4562 6048 7119 9038
0804 2195 3374 4797 6165 7384 9174
1056 2577 3498 4842 6179 7621 9267
1144 2600 3533 4884 6218 7776 9464
1191 2610 3565 4890 6329 7887 9634
1224 2633 3770 4910 6387 7923 9864
1369 2665 3821 4932 6688 7925 9943
1460 2668 3984 5081 6705 8038 9992
1466 2717 4213 5092 6726 8087
1672 2796 4230 5178 6728 8108
1675 2827 4248 5249 6732 8128
1805 2913 4445 5720 6827 8160
1955 3028 4457 5787 6891 8323

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:03/08/23

DAY - THANGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 479139
2nd Prize Rs.7000/- 06220
3rd Prize Rs.3500/-
01831 18718 26111 33367 41229
42596 51868 65046 75777 77533
4th Prize Rs.200/-
1070 3030 3220 3612 3834 4925 5549
6112 6193 8383
5th Prize Rs.100/-
2268 2447 3908 4353 6882 7537 7558
8192 8671 9691
6th Prize Rs.50/-
0019 1817 3519 5399 6688 7613 9295
0507 2026 3886 5580 6756 7993 9338
0528 2212 3930 5667 6895 7996 9377
0569 2331 3992 5698 7019 8238 9451
0772 2381 3993 5780 7039 8318 9674
0917 2551 4024 5940 7080 8546 9752
0979 2649 4362 6125 7180 8572 9802
1228 2857 4399 6214 7199 8641 9934
1297 2936 4765 6267 7217 8655 9957
1667 3098 4817 6389 7220 8728 9974
1687 3116 4848 6470 7265 8813
1738 3228 4955 6575 7303 8898
1770 3252 5032 6603 7335 8941
1801 3283 5118 6619 7356 8982
1808 3407 5178 6671 7516 9260

DAY - VAIRAM SERIES Dr No:57
1st Prize Rs.50000/- 685328
2nd Prize Rs.7000/- 93308
3rd Prize Rs.3500/-
15027 15126 21376 28475 58725
71807 73878 83273 83930 91583
4th Prize Rs.200/-
0411 1247 1284 2432 2956 5925 7239
8233 9418 9633
5th Prize Rs.100/-
2038 2057 3037 4378 5258 6349 7494
8179 8278 9928
6th Prize Rs.50/-
0029 1885 3188 4297 5641 7178 9003
0078 1972 3291 4597 5700 7259 9008
0088 2022 3394 4611 5855 7286 9061
0097 2075 3571 4665 5857 7298 9297
0287 2299 3598 4793 6008 7377 9302
0378 2335 3599 4810 6035 7474 9448
0392 2408 3670 4879 6048 7514 9475
0461 2493 3790 5051 6209 7710 9656
0581 2673 3847 5136 6373 7744 9688
0603 2677 3931 5183 6620 7778 9693
0614 2751 3997 5204 6705 7999
0637 2871 4246 5229 6711 8374
0736 2879 4250 5305 6852 8511
1064 2925 4268 5374 6991 8694
1857 3083 4274 5408 7168 8996

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:03/08/23

DAY - NALLANERAM SERIES Dr No:198
1st Prize Rs.50000/- 327516
2nd Prize Rs.7000/- 46569
3rd Prize Rs.3500/-
04075 07840 19970 21158 42950
63250 76868 82589 91427 99968
4th Prize Rs.200/-
0395 1003 1338 1882 1915 3997 5539
7620 8014 8277
5th Prize Rs.100/-
1103 2215 2423 2636 3847 3859 4544
5884 6899 9186
6th Prize Rs.50/-
0186 1651 2695 3885 5151 6528 8399
0213 1714 2733 4265 5160 6583 9202
0299 1805 2791 4292 5208 6683 9393
0369 2056 2974 4420 5229 7010 9444
0394 2071 3011 4462 5376 7039 9506
0591 2190 3077 4512 5504 7102 9654
0683 2212 3179 4650 5530 7169 9671
0688 2235 3190 4694 5532 7246 9692
0740 2276 3334 4703 5671 7578 9794
0845 2365 3449 4798 5807 7740 9848
0985 2385 3566 4814 5838 7838
1231 2419 3607 4892 6067 8045
1284 2477 3694 4917 6363 8177
1430 2609 3762 4954 6404 8293
1592 2677 3769 5141 6417 8314

DAY - MANI SERIES Dr No:57
1st Prize Rs.50000/- 574637
2nd Prize Rs.7000/- 66823
3rd Prize Rs.3500/-
05570 38477 58943 61680 66645
76568 87472 88011 88965 92595
4th Prize Rs.200/-
0221 1822 2276 3684 4484 5122 6196
7283 8113 9705
5th Prize Rs.100/-
1104 5113 5128 5869 7401 7965 8084
9330 9449 9574
6th Prize Rs.50/-
0050 1467 3036 4395 6058 7779 9275
0162 1603 3139 4717 6240 7859 9283
0304 1844 3202 5233 6257 8013 9341
0322 1963 3275 5270 6275 8085 9373
0546 2211 3345 5320 6523 8361 9389
0578 2214 3361 5351 6663 8459 9484
0597 2292 3645 5433 6837 8681 9680
0626 2355 3695 5687 7061 8769 9789
0709 2446 3706 5712 7260 8792 9861
0763 2556 3776 5892 7286 8849 9960
0966 2727 3976 5926 7345 8922
1080 2767 4011 5958 7601 8967
1164 2828 4110 5968 7630 9009
1312 2957 4130 5998 7640 9107
1319 3004 4190 6053 7680 9171

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:03/08/23

DAY - KUMARAN SERIES Dr No:198
1st Prize Rs.50000/- 724774
2nd Prize Rs.7000/- 66198
3rd Prize Rs.3500/-
01061 30322 32009 44201 45733
64844 65334 79334 80741 83146
4th Prize Rs.200/-
0752 3279 4826 5163 5537 5792 6108
6951 9619 9706
5th Prize Rs.100/-
0329 1487 2021 2067 3757 4981 7583
8111 9806 9840
6th Prize Rs.50/-
0134 1368 2525 4080 5569 7189 8793
0169 1387 2592 4094 5703 7301 8929
0198 1398 2851 4097 5932 7403 8930
0201 1430 2857 4161 6349 7521 8955
0213 1441 2908 4235 6358 7543 9473
0359 1467 2928 4279 6437 7550 9501
0418 1661 3126 4525 6469 7754 9503
0484 1670 3199 4712 6602 7817 9522
0568 1700 3297 4765 6731 8076 9625
0623 1900 3316 4806 6739 8081 9726
0652 2129 3346 4906 6812 8474
0672 2175 3447 4952 6862 8566
0832 2406 3587 4968 6947 8665
0900 2408 3736 5376 7076 8695
1181 2455 3942 5496 7118 8778

DAY - VISHNU SERIES Dr No:198
1st Prize Rs.50000/- 982140
2nd Prize Rs.7000/- 54940
3rd Prize Rs.3500/-
00846 19145 24229 41075 42415
44045 71232 79371 82121 97220
4th Prize Rs.200/-
0799 0934 1365 2045 4063 6926 7383
9002 9317 9395
5th Prize Rs.100/-
1202 1385 1607 1847 1922 3692 4736
6580 8065 9908
6th Prize Rs.50/-
0343 1317 2792 4113 5859 7728 9210
0436 1356 2890 4124 5867 7851 9276
0472 1436 2917 4243 5902 7999 9378
0509 1448 2925 4401 6084 8106 9469
0579 1471 3081 4581 6185 8119 9739
0612 1482 3102 4726 6404 8482 9770
0709 1542 3206 4803 6744 8552 9833
0746 1797 3226 4904 6749 8664 9869
0824 2310 3317 5037 6871 8711 9876
0862 2424 3421 5187 7017 8716 9948
0911 2498 3694 5366 7087 8836
0918 2511 3732 5375 7146 8885
0947 2579 3742 5494 7318 8947
1189 2685 3769 5538 7468 9028
1311 2772 4006 5618 7721 9108

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:03/08/23

SWARNALAXMI SERIES Dr No:198
1st Prize Rs.50000/- 831933
2nd Prize Rs.7000/- 64213
3rd Prize Rs.3500/-
18832 29136 31316 42436 53461
64624 75243 86121 86870 97717
4th Prize Rs.200/-
2316 3149 4797 4876 5742 6063 6104
6943 7723 8781
5th Prize Rs.100/-
1073 1169 1897 2218 2864 5376 6812
8021 8530 9783
6th Prize Rs.50/-
0082 1100 2520 4024 5873 7437 9235
0188 1101 2761 4041 5963 7492 9267
0318 1141 2943 4074 6060 7513 9277
0374 1431 3070 4103 6264 7550 9430
0403 1554 3188 4154 6334 7593 9748
0531 1625 3370 4473 6521 7763 9845
0609 1746 3403 4701 6646 7941 9852
0611 1776 3413 4708 6677 7962 9857
0668 1781 3481 5085 6718 8177 9884
0672 1838 3598 5394 6997 8221 9957
0716 1867 3729 5412 7043 8317
0727 2140 3747 5575 7111 8635
0728 2298 3759 5612 7241 8663
0884 2496 3811 5642 7373 9108
1044 2511 3940 5662 7415 9172

DAY - LION SERIES Dr No:57
1st Prize Rs.50000/- 417912
2nd Prize Rs.7000/- 52964
3rd Prize Rs.3500/-
17431 28463 39765 41756 52637
62622 74543 85526 85673 96924
4th Prize Rs.200/-
0551 1417 1568 4634 4894 5640 5795
6735 8703 9425
5th Prize Rs.100/-
0478 1225 1248 2254 3281 3523 4379
7972 8934 9132
6th Prize Rs.50/-
0033 2332 3374 5842 6605 7587 8958
0150 2485 3437 5850 6607 7768 9207
0193 2752 3575 5931 6609 7821 9270
0674 2767 3687 5948 6754 7967 9301
0758 2768 3806 6142 6755 7994 9323
0762 2875 3972 6223 6765 8112 9489
0943 2932 4138 6237 6855 8350 9603
1013 3021 4871 6277 6991 8357 9648
1151 3033 4896 6297 7121 8632 9943
1459 3038 4960 6315 7126 8681 9955
1909 3216 5094 6324 7299 8725
2081 3260 5374 6349 7444 8795
2120 3309 5639 6439 7463 8841
2131 3341 5704 6445 7487 8865
2308 3365 5723 6464 7575 8872

# నియామకాలకు గ్రీన్‌సిగ్నల్

≫ వాటిని కుడా ఈ రి క్రూట్‌మెంట్‌లోనే భర్తీ చేయాలన్నారు. నిర్దేశించిన ప్రమాణాలతో అభ్యర్థులు కచ్చితంగా క్వాలిఫై కావాలన్నారు. నూటికి నూరు వాతం మెరిట్ ఉండాలన్నారు. అదే విధంగా ఇప్పటికే కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న వారికి సంవత్సరానికి 1 మార్కు చొప్పున గరిష్టంగా 10 మార్కులు వెయిటేజీ ఇవ్వాలని అధికారులు చేసిన ప్రతిపాదనను సిఎం జగన్ అంగీకరించారు. ఇంటర్వ్యూ(మౌఖిక పరీక్ష) సందర్భంలో ఈ వెయిటేజీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి జె.శ్యామలరావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, కళాశాల విద్యాశాఖా మ ంత్రి కమీషనర్ పోలా భాస్కర్, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె.హేమచంద్రారెడ్డి, ఎపీపీఎస్‌సీ కార్యదర్శి ప్రదీప్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# వారాహి యాత్ర 10 నుంచి

≫ మించిన స్థాయిలో విశాఖ నగరంలో చేసే యాత్ర ఉండాలన్నారు. నాయకులు, వీర మహిళలు, జనసైనికులు అంతా సమిష్టిగా పనిచేసి వారాహి యాత్ర ఉద్దేశాన్ని ప్రజల ముందుకు తీసుకు వెళ్లాని సూచించారు. యాత్రలో భాగంగా విశాఖలో జనవాణి కార్యక్రమం ఉంటుందన్నారు. విశాఖలో భూకబ్జాలు, పర్యావరణం ధ్వంసమైన ప్రాంతాలను క్షేత్ర స్థాయి పరిశీలన ద్వారా వివిధ వర్గాల ప్రజలతో పవన్ కల్యాణ్ సమావేశమై సమస్యలను తెలుసుకుంటారని వివరించారు. ఈ నెల19వ వరకు వారాహి యాత్ర కొనసాగుతుందని నాదెండ్ల మనోహర్ తెలిపారు.

# ఇసుక తవ్వకాలు ఆపండి

≫ ధర్మాసనం చేపట్టింది. రాష్ట్రంలోని 110 ఇసుక రీచ్‌లలో వెంటనే తవ్వకాలు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇసుక తవ్వకాలపై సుప్రీం కోర్టు ఆదేశాలను తీర్పులో పేర్కొన్న ఎన్జీటీ. గత ఉత్తర్వులు అరణియార్ నదిలోని 18 రీచ్‌లకే పరిమితం కాదని స్పష్టం చేసింది. తమ ఆదేశాలను ఏపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎన్జీటీ వ్యాఖ్యా నించింది. ట్రిబునల్ తీర్పునకు ఏపీ ప్రభుత్వ వక్రభాష్యం చెప్పిందని మండిపడింది. రాష్ట్ర పర్యావరణం అంచనా (సీయా) ఆదేశాల తరువాత ఇసుక తవ్వకాలపై నివేదించాలని ఎపి ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇసుక తవ్వకాలపై జెపి వెంచర్స్ కుడా నివేదిక ఇవ్వాలని ఎన్జీటీ ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర పర్యావరణ అంచనా కమిటీ ఉత్తర్వులను ఎన్జీటీ అమలు చేయాలని ఆదేశించింది. పర్యావరణ అనుమతులు తీసుకునే వరకు తవ్వకాలు చేపట్టరాదని స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసింది.

# ఇవ్వడమే నా లక్ష్యం

≫ ఎవరికో పుట్టిన బిడ్డని కూడా తనకు పుట్టిన బిడ్డగా చెప్పుకున్నట్లు చెబుతుంటాడని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రానికి సిఎం జగన్ ఎంత విధ్వంసం చేస్తున్నాడు.. ఈ ప్రాంతానికి ఎవరుఎంత న్యాయం చేశారో తెలియజేయడం కోసం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చంద్రబాబు వెల్లడించారు. దేశంలోనే అనంతపురం పేద జిల్లా, తాము సాగు నీళ్లు ఇచ్చిన తర్వాత జిల్లా బాగుపడింది. అనంతపురంకు నీళ్లు పట్టిసీమ పుణ్యమే, వర్షాధార పంటలు బాగాదెబ్బతిన్నాయి అని ఆయన వెల్లడించారు. రాయలసీమకు గుండెకాయలాంటిది బెనకచెర్ల, గోదావరి నీరు కృష్ణా మీదుగా బనకచర్ల ద్వారా రాయలసీమకు నీరు అందించవచ్చు అన్నారు. గోదావరి నీళ్లు రాయలసీమకు ఇవ్వడం నా జీవిత ఆశయం. టిడిపి హయాంలో అనంతపురం జిల్లా రైతాంగానికి ఇన్సురెన్స్, ఇన్‌పుట్ సబ్సిడి ఇచ్చామని ఆయన వివరించారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎవరికో పెట్టిన బిడ్డను నా బిడ్డ అని చెప్పుకుంటాడు.. దానిపైనే ఆర్గుమెంట్ పెడతాడు అని చంద్రబాబు వివరించారు. కియా కార్ల పరిశ్రమ విషయంలో ఎంతో మంది పోటీపడి ఏ ఇబ్బంది రాదని హామీ ఇచ్చా.. ఆరు నెలల్లో గొల్లపల్లి పూర్తి చేసి కియా ప్రాజెక్టు తీసుకుని వచ్చాను అని ఆయన వివరించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు దేవినేని ఉమా మహేశ్వరరావు, కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బికె.పార్థసారధి, వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, జెసి ప్రభాకర్‌రెడ్డి, జితేంద్రగౌడ్, కందికుంట వెంకటప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, పెరుమాళ్ల జీవానందరెడ్డి, టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ముంటి మడుగు కేశవరెడ్డి, టిడిపి నాయకులు శ్రీధర్‌చౌదరి, కృష్ణకుమార్, మాజీ మేయర్ స్వరూప, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆదినారాయణ తదితరులుపాల్గొన్నారు. కాగా అనంతపురం జిల్లాలో ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా గురువారం రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలంలో పేరూరు రిజర్వాయర్ పనులను టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పరిశీలించారు. అనంతరం ఆత్మకూరులో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. అలాగే పెనుకొండ ప్రాంతంలోని గొల్లపల్లి రిజర్వాయర్‌ను సందర్శించడంతోపాటు కియా కార్ల ప్యాక్టరీ వద్ద సెల్ఫీ తీసుకుని కియా కార్ల ఫ్యాక్టరీ అనంతపురం జిల్లాకు రావడానికి టిడిపి ప్రభుత్వం చేసిన కృషిని చంద్రబాబు వివరించారు.

## వారం - వర్జ్యం

4-8-2023 శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె ఆశ్లేష
తదియ సా.05-12; శతభిషం ఉ.11-58
వర్జ్యం సా.05-56 ల 07-25
రా.కా. ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులకు విజయం. కుటుంబ గౌరవం పెరుగుతుంది.

**వృషభం:** ఖర్చులు అధికం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

**మిథునం:** వృథా ఖర్చులుంటాయి. చెడు స్నేహం మంచిదికాదని తెలుసుకుంటారు.

**కర్కాటకం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థికాభివృద్ధి బాగుంటుంది.

**సింహం:** ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కన్య:** ఉద్యోగం లభిస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**తుల:** సమస్యలను అధిగమిస్తారు. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**వృశ్చికం:** రుణాలు లభిస్తాయి. సంతానాభివృద్ధి సంతోషం కలిగిస్తుంది.

**ధనుస్సు:** సాహస యాత్రలు చేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది. కార్య సిద్ధి.

**మకరం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కుంభం:** అన్ని వ్యవహారాల్లో విజయం. ఆర్థికంగా బాగుంటుంది.

**మీనం:** నూతన వస్త్రాభరణాలు కొనుగోలు. సమస్యలు తీరి ప్రశాంతత లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# మన్యం బంద్ విజయవంతం




## మణిపూర్ ఘటనపై మోడీ క్షమాపణ చెప్పాలి

### బోయవాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్పించి మరో మణిపూర్‌గా మార్చవద్దు

**పాడేరు, ఆగస్టు 3, ప్రభాతవార్త :** మణిపూర్‌లో ఆదివాసీలపై జరుగుతున్న దాడులు, మహిళలను నగ్న ప్రదర్శనకు నిరసనగా రాష్ట్ర మన్యం బంద్‌కు ఆదివాసీ గిరిజన ప్రజా సంఘాలు బంద్‌కు పిలుపు నివ్వడంతో అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో రాష్ట్ర బంద్ విజయవంతం అయ్యింది. ఉదయం నుంచి వర్షం పడుతున్నా బంద్ విజయవంతానికి నిర్వాహకులు వర్షంతోనే తడుస్తూ ర్యాలీగా తిరిగారు. పాడేరు ఆర్టీసీ బస్సులు డిపోకే పరిమితం అయ్యాయి. పట్టణంలో హోటళ్లు, కిరాణా షాపులు, పెట్రోల్ బంకులు, బట్టల షాపులు, వైన్ షాపులు ఇతరదుకాణాలు మూసివేసి బంద్‌కు వ్యాపారులు సహకరించారు. మన్యం బంద్‌లో భాగంగా పాతబస్‌స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడా రాధాకృష్ణ అధ్యక్షత వహించిన ర్యాలీ ముగింపులో ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స మాట్లాడుతూ అటవీ సంపదను దోచుకోవడానికి అడ్డుగా ఉన్న ఆదివాసీలను అడవుల నుంచి గెంటి వేసి కార్పొరేట్ కోసమే మతోన్మాద శక్తులు మణిపూర్‌లో మారణహోమం సృష్టించారని ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పల నర్స ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సహంతోనే మణిపూర్ ఆదివాసీలపై పైశాచిక దాడులు జరిగాయని, అర్హత లేని ఎస్టీ జాబితాలో చేర్పించే ప్రక్రియకు కుక్కి నాగ తెగలు అడ్డుగా ఉన్నారని మైతిలను రెచ్చగొట్టే ఆదివాసీలపై దాడులు నిర్వహించారని ఆయన అన్నారు. భరత మాతను పూజించే మతోన్మాదులు భారత దేశ మహిళలకు కనీస విలువ ఇవ్వకుండా మణిపూర్ ఆదివాసీలపై అఘాయిత్యాలు, అత్యాచారాలకు పాల్పడ్డారనీ, ఆదివాసీ మహిళలను నగ్నంగా రోడ్డుపై ఊరేగిం పులకు గురిచేసి భారత దేశ పరువును ప్రపంచంలో మంటగలిపిన మోడీ ప్రభుత్వం పార్లమెంట్‌సాక్షిగా దేశానికి క్షమాపణ చెప్పాలని అప్పలనర్స డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటనపై ప్రతిపక్ష పార్టీలు పార్లమెంట్లో అవిశ్వాస తీర్మా నంకు మద్దతు ఇవ్వకుండా ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న అధికార ప్రతిపక్ష పార్టీలు బిజెపి సపోర్ట్ చేయడం ఆదివాసి వ్యతిరేక విధానాలకు మద్దతు ఇవ్వడమేనని అప్పలనర్స ఆరోపించారు. మణిపూర్ ఆదివాసులపై జరుగుతున్న హింసలో 160 మంది ఆదివాసులు మరణించారని, 500 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారని, 10 వేల ఇళ్లు ధ్వంసం చేశారని 60వేల మంది ఆదివాసీలు పునరావాస కేంద్రాల్లో ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని బిక్కుబిక్కు మంటూ గడుపుతున్నారని, 1200 చర్చిలు ఇళ్లను తగలబెట్టి వందల కోట్లు ఆస్తులు నష్టం కలగజేశారని అన్నారు. వారికి రక్షణ కల్పించాలని శాంతి భద్రత నెలకొల్పాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్‌చేశారు. ఆదివాసీ మహిళ రాష్ట్రపతి, గవ ర్నర్‌ను నియమించి దాడులు నిర్వహించే కుట్రను మోడీ ప్రభుత్వం చేసిందని ఆయన విమర్శించారు.

ఆదివాసీలకు రక్షణగా ఉన్న అటవీ సంరక్షణ చట్టాన్ని పార్లమెంట్‌లో సవరించి ఆమోదించిన అటవీ సవరణ చట్టం రద్దు చేయడానికి పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్రరాష్ట్రాన్ని మరో మణిపూర్‌గా మార్చడానికి అధికార ప్రతిపక్ష పార్టీలు పోటీ పడి అర్హత లేని బోయ వాల్మీకీలను ఎస్టీ జాబితాలో చేర్పించడానికి అసెంబ్లీ చేసిన తీర్మానం రద్దు చేయాలని అప్పల నర్స డిమాండ్ చేశారు.

గిరిజన జిల్లా ఏర్పాటు చేసి గిరిజన నేతలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ గిరిజన హక్కుల రక్షణ కోసం కృషి చేస్తున్నట్లు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదం అన్నారు. జీవో నెం.3 రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించకుండా ఆదివాసీలకు మోసం చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక ఆదివాసీలతో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.



తిరుపతిలోని బాలమందిర్‌లో అదనపు హాస్టల్ భవనాన్ని గురువారం ప్రారంభించిన టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి

## బాలమందిరం విద్యార్థులు భవిష్యత్ మార్గనిర్దేశకులు కావాలి

**తిరుమల, ఆగస్టు 3 పభాతవార్త ప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తల్లిదండ్రులు లేని, ఎలాంటి ఆదరణ లేకుండా ఉన్న పిల్లలను ప్రయోజకులు చేసేందుకు తిరుపతిలో నిర్వహిస్తున్న బాలమందిరం విద్యార్థులు భవిష్యత్ ప్రయోజకులు కావాలని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి సూచించారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ఇక్కడ చదువు కుంటున్న విద్యార్థులందరూ మంచి స్థాయికి చేరుకుని సమాజానికి ఉపయోగపడాలని పిలుపునిచ్చారు. వివిధ ప్రాంతాల నుండి ఇక్కడకు వచ్చి చదువుకున్న పిల్లలు నేడు మంచి స్థానాల్లో ఉన్నారని, 1వతరగతి నుండి డిగ్రీ వరకు 500మంది విద్యార్థులు బాలమందిరంలో వసతి పొందుతున్నారని చెప్పారు. వీరికి చదువుతోబాటు చక్కటి వసతి, భోజన సదుపాయాలు టిటిడి కల్పిస్తోందన్నారు. బాలమందిర్‌లో చదువుకుని పిజి, ఇంజనీరింగ్, ఎంబిఎ,ఎంసిఎ లాంటి కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఫీజులు చెల్లించడం జరుగుతోందని ఛైర్మన్ వివరించారు. తిరుపతిలోని బాలమందిర్‌లో 10.75కోట్ల రూపాయలతో నిర్మించిన అదనపు హాస్టల్ భవనాన్ని గురువారం సాయంత్రం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని పిల్లలను చేరదీసి వారిని బాగా చదివించి ప్రయోజకులు చేయడానికి 1943లో ఎస్వీ అనాథ శరణాలయాన్ని టిటిడి ప్రారంభించిందన్నారు. 1961లో అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, ముఖ్యమంత్రి నీలంసంజీవరెడ్డి ఎస్వీ అనాథ శరణాలయాన్ని సందర్శించి ఎస్వీ బాల మందిర్‌గా పేరు మార్చారని చెప్పారు. బాల మందిరం నిర్వహణకు టిటిడి ప్రత్యేకంగా ట్రస్ట్‌నుప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ సదాభార్గవి, సిఇ నాగేశ్వర రావు, ఎస్ఇ ఎలక్ట్రికల్ వెంకటేశ్వర్లు, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, విజిఒ మనోహర్, బాలమందిర్ ఎఇఒఅమ్ములు పాల్గొన్నారు.



## శ్రీమఠంలో ఘనంగా అధిక శ్రావణమాస ఉత్సవాలు

### ఆహ్వాన పత్రికను విడుదల చేసిన పీఠాధిపతి

**మంత్రాలయం, ఆగస్టు 3,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో అధిక శ్రావణమాస ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి.శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ ఉత్స వాలు నిర్వహించారు.ఈ ఉత్సవాల సందర్భంగా పీఠాధిపతి శ్రీ రాఘవేంద్రస్వామి బృందావనానికి విశేష పూజలు నిర్వహించారు. వేకువ జామునుండే సుప్రభాతసేవ,ని ర్మల విసర్జన సేవ,రాయ పాద పూజ,అష్టోదకం,కనాకాభిషేకం,పంచామృతాభిషేకం ,మంగళ హారతి తదితర పూజలు చేశారు. అనంతరం శ్రీమఠంలో వందలాది భక్తులమధ్య అష్టోత్తర పారాయణం చేశారు.శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనానికి మహా అభిషేకం చేశారు. వేలాదిమంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.అనంతరం పీఠాధిపతి ఈ నెల 29వ తారీఖు నుండి ప్రారంభం కానున్న రాఘవేంద్రస్వామి 352వ ఆరాధనోత్సవాల ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. అనంతరం భక్తులకు అనుగ్రహా సందేశం ఇచ్చారు.

# గురుదక్షిణామూర్తికి విశేషపూజలు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న గురుదక్షిణామూర్తి అలంకారం

## ఆకట్టుకున్న అలంకరణ

## కిటకిట లాడిన ఆలయం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 3 ప్రభాతవార్త:** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు.గురువుకు దండాలు పెడుతూ వరాలకై భక్తులు, విద్యార్థులు మొకరిల్లారు. చదువుల రేడు గురుదక్షిణామూర్తి అంటారు. అంతేకాక పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయంలో క్షేత్రపాలకుడుగా గురుదక్షిణామూర్తి వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. గురువారం ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు,అభిషేకాలకు అలరారుతున్నారు. గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ అభిషేక గురుకుల్ నిరంజన్ గురుకుల్ సారథ్యంలో పూజలు,అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో పాఠశాలల పునఃప్రారంభం కారణంగా భక్తులసంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు.

**ఆకట్టుకున్న అలంకారాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ అభిషేక గురుకుల్ నిరంజన్ గురకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది.

ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురు దక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు,పెరుగు,పంచామృతం,చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, టెంపుల్ ఇన్సెపెక్టర్ సుదర్శనం నాయుడు, హరియాదవ్, ఎపిఆర్ఓ వెంకటస్వామి, నాగభూషణం నాయక్, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.



గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

## వయసు మీరడంతో మతి భ్రమించిన బాబు

### రాయలసీమ ప్రాజెక్టులన్నీ వైఎస్సార్ మానసపుత్రికలే: అవినాష్

**పులివెందుల, ఆగస్టు 3, ప్రభాతవార్త :** అనుభవం.. పెద్దరికం నేర్పుతుంది కానీ, చంద్రబాబుకు మతి భ్రమించేలా చేస్తోందని, ఏదైనా చేసిన పనులు సరిగా లేకపోతే విమర్శలుచేస్తే స్వాగతిస్తామని కానీ మాట్లాడిన ప్రతి మాట పచ్చి అబద్ధం మాట్లాడితే పులివెందుల ప్రజలు సహించరని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సాగునీటి ప్రాజెక్టుల సందర్శన కోసం వచ్చి పులివెందులలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన ప్రతి మాట పచ్చి అపద్దం అన్నారు. సాగునీటి ప్రాజెక్టలన్నీ తానేప్రారంభించినట్లు చెప్పుకోవడం దారుణం అన్నారు. తొమ్మిదేళ్లపాటు అధికారంలో ఉండి ఒక్క ప్రాజెక్టు కట్టలేదు అని, వ్యవసాయమే దండగ అని చెప్పిన మనిషి నేడు తాను చేసినట్లు చెప్పుకోవడం కుటిల నీతి తెలుస్తోందన్నారు. 11వేల క్యూసెక్కుల సామర్థ్యం ఉన్న పోతిరెడ్డిపాడును 44వేల క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచి తద్వారా రాయలసీమలో కలిపి ఆరు జిల్లాలకు సాగునీరు అందించిన ఘనత దివంగత నేత వైఎస్ఆర్‌దే అన్నారు.

2019కి ముందు గండికోటలో 3టీఎంసీలు నిల్వ చాలు అని అప్పుడు సీఎంగా ఉన్న చంద్రబాబు జీవో జారీచేశారని, 2019లో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి గండికోట ప్రాజెక్టుకు సంబంధించి రూ.950కోట్లు భూ పరిహారాన్ని చెల్లించి 27టీఎంసీలు నీరు నిల్వ ఉండేలా చేశార న్నారు. కానీ నేడు తానే గండికోటకు నీళ్లు ఇచ్చాను అని చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. చిత్రావతి రిజర్వాయరునందు చంద్ర బాబు 14ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో 3టీఎంసీల నీరు కూడా నిల్వ చేయలేదన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిఎం అయిన వెంటనే చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయరు సమీపంలో ఉన్న నాలుగు ముంపు గ్రామాలకు రూ.270కోట్లు పరిహారం చెల్లించి వారిని అక్కడ నుండి ఖాళీ చేయించి పది టీఎంసీలు నీరు నిల్వ చేశారన్నారు. అలాగే డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి మాట్లాడే ప్రతి మాట ఒక అబద్ధ బూటకమని, తాను ముఖ్యమంత్రిగా ఉన్నసమయంలో 2016నుండి 2019వరకు రెండున్నర సంవత్సరాలకు సంబంధించి రూ.1000 కోట్లు డ్రిప్ కంపెనీలకు నిధులు మంజూరు చేయకపోవడం వలన స్కీం నిర్వీర్యం అయిందన్నారు. పంటల బీమా విషయా నికి వస్తే చంద్ర బాబు హయాంలో కంటే రెట్టింపు సొమ్మును ఈ నాలుగేళ్లలోనే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చెల్లించారని తెలిపారు. కడపఎయిర్‌పోర్టుకు సంబంధించి రూ.5కోట్లు ఖర్చుచేసి రన్‌వే నిర్మించి అలాగే డిల్లీలో ఫారెస్టు అధికారు లతో చర్చించి వారిని ఒప్పించి నైట్ ల్యాండింగ్ పనులను పూర్తి చేసి పెద్ద పెద్ద విమానాలు వచ్చేలా జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటే కానీ నేడు తన వల్లే విమానాలు కడప జిల్లాకు వచ్చాయని తెలపడం హాస్యాస్పదం అన్నారు. పులివెందులలో మెడికల్ కళాశాల, హార్టికల్చర్, అగ్రికల్చర్ కళాశాలలు ప్రారంభం కానున్నాయని, అందులో సిబ్బంది రావాలన్నా, కనీస మౌలిక వసతులు పట్టణంలో ఉంటే వస్తారని, అందుకే పులివెందులలో సుందరీకరణ పనులు చేస్తున్నట్లు వివరించారు.



చంద్రబాబుకు జ్ఞాపికను అందజేస్తున్న కాలవ కుటుంబ సభ్యులు

## కాలువ ఇంటికి చంద్రబాబు

**అనంతపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం నగరంలో గురువారం మధ్యాహ్నం మాజీ మంత్రి, టిడిపి అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు ఇంటిని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు కొడుకు, కోడలిని, కూతురు, అల్లుడిని చంద్రబాబు నాయుడు ఆశీర్వదించారు. ఈ సంద ర్భంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు దంపతులు శాలువాతో సత్కరించిచిరు జ్ఞాపికను అందజేశారు.

# అనుబంధ ఆలయాల నిర్వహణ కష్టం

### ఆస్తులను కాపాడుకోవాల్సిన సంయుక్త బాధ్యత ఇఒ, ధర్మకర్తల మండళ్లపై ఉంది

### ఉమ్మడి చిత్తూరు జిల్లా ధర్మకర్తల మండళ్లకు శిక్షణ: సితా డైరెక్టర్ డి.రామచంద్రరావు



సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రరావు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 3 ప్రభాతవార్త:** ఆంధ్ర రాష్ట్రంలోని చిన్న దేవాలయాల నిర్వహణ రోజు రోజుకు కష్టంగా మారుతుందని రాష్ట్ర దేవాలయ పాలన సంస్థ డైరెక్టర్ డి.రామచంద్రరావు అభిప్రాయపడ్డారు.ఉమ్మడి చిత్తూరుజిల్లాలోని దేవాలయాల ధర్మకర్తల మండళ్ల ఛైర్మెన్లు సభ్యులు ఒక్క రోజు సమావేశం గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా శిక్షణ ఇవ్వటానికి వచ్చిన డి.రామచంద్రరావుతో ప్రభాతవార్త కలసి నపుడు ఆయన శిక్షణ ఆవశ్యకతను, అవసరాన్ని వివరించారు.నేడు రాష్ట్రంలోని చిన్న ఆలయాల ఆదాయాల పరిస్థితి ఆందోళనకరంగా మారిందన్నారు. కోవిడ్ తరువాత ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా మారిందన్నారు. రాష్ట్రంలోని పది పెద్ద దేవాలయాల ఆదాయాలతో చిన్న ఆలయాలను కాపాడుకోవాల్సి వస్తుందన్నారు. చిన్న ఆలయాల నిర్వహణకు వస్తున్న ఆదాయాలకు పొంతన కుదరటం లేదన్నారు. దేవాలయాలను నిర్వహించుటకు ఆలయానికి సంబంధించిన భూములను కాపాడుకొని ఆలయ ఆదాయాలను పరిరక్షించుకొనుటకు ప్రభుత్వం ఒక్క రోజు శిక్షణను ఏర్పాటు చేసిందన్నారు. ఒక్క రాయలసీమలోని ఆలయాలకు సంబంధించి మినహా అన్ని జిల్లాలోని పాలకమండళ్ళకు శిక్షణ పూర్తి చేసామన్నారు.

**ఇఒలు పాలకమండళ్ళ మధ్య సమన్వయం ఎంతో అవసరం:**

రాష్ట్రంలోని చిన్న దేవాలయాల మనుగడకు అక్కడ పని చేసే ఇఒలు ధర్మకర్తల,పాలకమండళ్ల సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తించిన ప్రభుత్వం ఆలయాల స్వయం ఆర్థిక ప్రతిపత్తి కోసం పాలక మండళ్ళకు శిక్షణ ఇచ్చి అధికారులతో సమన్వయంగా పనిచేయించేందుకు శిక్షణకు ఆదేశించిందని రామచంద్రారావు వివరించారు.అనుబంధ ఆలయాలకు ఆదాయాలు రావటం లేదని దాంతో అక్కడ పని చేసే సిబ్బందికి జీతాలు చెల్లించలేని స్థితి ఉందన్నారు. ఒకప్పుడు దేవాలయాల నిర్వహణకు కొందరు దాతలు తమ ఆస్తుల్ని ధారాదత్తం చేసారన్నారు. వాటిని కాపాడాల్సిన బాధ్యత సంబంధిత ఆలయాల ధర్మకర్తల మండళ్లపై ఉందని ధర్మకర్తల మండళ్లు ఆయా ప్రాంతాల్లోని ఇఒలు సమన్వయంతో పని చేయాల్సి ఉందన్నారు.ముఖ్యంగా దేవాలయ ఆస్తులు పరాధీనం కాకుండా కాపాడాలని దానిపై వచ్చే ఆదాయాలను అభివృద్ధి పరచాల్సి ఉందన్నారు.సమన్వయంతోపని చేయటానికి రాష్ట్ర దేవాదాయ పాలన సంస్థ తమ వంతు కృషి చేస్తుందన్నారు.




## శ్రీవారిని దర్శించుకున్న సినీప్రముఖులు

**తిరుమల, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం సినీప్రముఖులు దర్శించుకున్నారు. సినీ సంగీత దర్శకుడు కోటి, దర్శకుడు బి.గోపాల్ ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

# పెన్షన్ కోసం భర్త లేడని నకిలీ పత్రాలు

### తనది కాని భూమిపై నకిలీ పత్రాలు సృష్టించి ఆ భూమిలో పాగా వేయాలని చూసిన మహిళ

**విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త :** అనకాపల్లి జిల్లా కె.కోటపాడు లంకవానిపాలెం గ్రామానికి చెందిన పెనగంటి కనకమహాలక్ష్మి అనే మహిళ భర్తతో కలిసి నివసిస్తూ భర్త లేడని తప్పుడు పత్రాలు సృష్టించి గత కొన్నేళ్లుగా ఒంటరి మహిళా పెన్షన్ అందుకుంటుంది. ఈ ఘటన కొద్ది నెలల ముందే వెలుగులోకి వచ్చింది. ఆమె అంగన్వాడి కేంద్రంలో తన కుమారుని పేరు నమోదు చేయడం జరిగింది. ఈ విషయమై ప్రస్తుత మండల రెవెన్యూ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గ్రామంలో సమగ్ర విచారణ జరిపి ఆమె ఒంటరి మహిళ కాదని ధృవీకరిస్తూ రిపోర్టు ఇచ్చారు. అంతే కాకుండా తనది కాని పంట భూమిపై నకిలీ పత్రాలు సృష్టించి ఫిర్యాదులు చేసి వాటిలో సాగుచేస్తున్న వారి దగ్గర నుంచి డబ్బులు వసూళ్లకు పాల్పడుతోంది. ఈ రోజు అదే గ్రామానికి చెందిన విఆర్‌పి శ్రీను తన పంట భూమిలో వేసిన టేకు మొక్కలు అన్ని నరికి వారిపై తప్పుడు కేసులు వేయడం ప్రారంభించింది. ఇలా తనకు కావలసిన వాటి కోసం తమ్ముడి వరుస అయ్యే వారిపై రేప్ కేసులు బనాయించి వారిని బెదిరింపులకు గురిచేస్తుంది. సదరు మహిళపై ఈ అరాచకాలకు వ్యతిరేకంగా ఏ కోడూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం, జిల్లా కలెక్టర్ ఆఫీసులో స్పందన ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది. కానీ ఫిర్యాదు చేసిన ఆమెపై చర్యలు తీసుకోకపోవడం వల్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ఆమెపై చర్యలు తీసుకోకపోవడంపై ఆమె వెనుక ఎవరు వున్నారు. అనే విషయంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయమై గ్రామ సర్పంచ్ దొరబాబు గ్రామంలో ప్రజలతో, బాధితులతో చర్చించి మన పంచాయితీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు దృష్టికి తీసుకొని వెళ్లారు. సదరు మహిళ తన స్వలాభం కోసం మన మినిస్టర్ పేరు కూడా వాడుకోవడం గమనార్హం. ఈ విషయంలో ఆమెపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామంలోని ప్రజలు కోరుకుంటున్నారు.



## పారాయణాలతో సనాతన ధార్మిక విలువలు పెంపు

### కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి

**తిరుమల, ఆగస్టు 3ప్రభాతవార్త ప్రతినిధి:** రామాయణం, మహాభారతం, భాగవతం వంటి ఇతిహాసాల పారాయణం వల్ల సమాజంలో ధార్మిక విలువలు పెంపొందుతాయని, ఇలాంటి బృహత్తర కార్యక్రమాలు చేపడుతున్న టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డిలను అభినందిస్తున్నానని కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి మహాస్వామి తెలిపారు. టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, ఎస్వీ ఉన్నత వేదాధ్యయన సంస్థ సంయుక్తఆధ్వర్యంలో జులై 28నుండి ఆగస్టు 3వతేదీ వరకు వారణాసిలో జరిగిన శ్రీనివాస చతుర్వేదహవనం గురువారం పూర్ణాహుతితో ముగిసింది. కంచికామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి ఆశీస్సులతో లోకకల్యాణం కోసం 8రోజులు ఈ చతుర్వేద హవనం నిర్వహించారు. ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు వేదహవనం, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఎస్వీఉన్నత వేదాధ్యయనసంస్థ ప్రాజెక్టు అధికారి డాక్టర్ ఆకెళ్ళ విభీషణశర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ హవనంలో కేంద్రమంత్రులు, వారణాసి ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# అద్దె చెల్లించక బిఎస్ఎన్ఎల్ సేవలు కట్

## ఇది చాట్రాయిలో బిఎస్ఎన్ఎల్ దుస్థితి




చాట్రాయి,ఆగస్టు 3 , ప్రభాతవార్త : మండల కేంద్రమైన చాట్రాయిలో బిఎస్ఎన్ఎల్ కార్యాలయం దిక్కు మొక్కు లేకుండా పోయింది. గత 20 నెలలుగా ఇంటి యజమానికి అద్దె చెల్లించకపోవడంతో కార్యాలయానికి తాళం వేయటంతో బిఎస్ఎన్ఎల్ సేవలు నిలిపివేయబడ్డాయి. దీంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. వివరాల ప్రకారం చాట్రాయి లో బిఎస్ఎన్ఎల్ టవర్ కు మరియు కార్యాలయానికి అద్దె కట్టకపోవడంతో ఇంటి యజమాని తాళం వేయటంతో బిఎస్ఎన్ఎల్ సేవలు వినియోగదారులకు నిలిచిపోయాయి. అద్దె అగ్రిమెంటు ముగిసి రెండు సంవత్సరాలు పూర్తికాగా ఇప్పటివరకు బిఎస్ఎన్ఎల్ అధికారులు అద్దె ఇవ్వటం కానీ తిరిగి అగ్రిమెంట్ చేసుకోవడం కానీ చేయకపోవడంతో ఇంటి యజమాని కార్యాలయానికి తాళం వేశారు. గత పది రోజుల నుండి బిఎస్ఎన్ఎల్ సేవలు వినియోగదారులకు అందకపోవటంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు అద్దె పెండింగ్ సుమారు మూడు లక్షల వరకు ఉండగా అగ్రిమెంట్ ప్రకారం అద్దె పెంచాల్సి ఉందని ఇంటి యజమాని తెలియజేస్తున్నారు. అయితే దీనిపై ఇంటి యజమాని బిఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారులకు తెలియజేసినప్పటికీ నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడంతో తాళం వేయటం తప్ప వేరే దారి లేకుండా పోయిందని యజమాని పాములపాటి కృష్ణారెడ్డి ప్రభాతవార్తకు తెలియజేశారు. అసలే కార్యాలయంలో సిబ్బంది లేకపోవడంతో కరెంటు పోతే జనరేటర్ ఆన్ అవ్వకపోవడంతో బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ లేకుండా పోతోంది. గతంలో ఉన్న లైన్ మెన్ స్వచ్ఛంద పదవి విరమణ చేసి వెళ్లిపోగా సుమారు నాలుగు సంవత్సరాల నుండి ఆ కార్యాలయము వైపు కన్నెత్తి చూసే వారే లేకుండా పోయారు. ప్రభుత్వ రంగ సంస్థ అయినా బిఎస్ఎన్ఎల్ మీద అభిమానంతో చాలామంది వినియోగదారులు ఉండగా వారి ఇబ్బందులు ఎన్ని కాకుండా ఉన్నాయి. చాట్రాయి మండలంలో బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు అధిక సంఖ్యలో ఉండగా చాలామంది వేరే నెట్ వర్క్ కు మారిపోతున్నారు. ప్రభుత్వ కార్యాలయంలో బిఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్ సిగ్నల్ సరిగ్గా ఉ ండకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. బిఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్ తీసుకున్న బ్యాంకులు సరిగ్గా రాకపోవడంతో వినియోగదారులకు సరైన సేవలు అందించలేకపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని చాట్రాయిలో బిఎస్ఎన్ఎల్ సేవలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# వరద తగ్గింది – పంట కదిలింది

## లంకల్లో జనజీవనం కదలిక

ప్రభాతవార్త... నరసాపురం : వశిష్ట గోదావరి ఉధృతి తగ్గింది. మురుగు కాలవలు పొలాల్లో ఉన్నటువంటి ముంపు నీరు కిందకు దిగు తోంది. వరదల కారణంగా గత పది రోజుల నుండి లంక గ్రామాల్లో జనజీవనం నిలిచిపోయింది. పాడిపంట ముంపు బారిన పడింది. పరిస్థితి దయనీయం దాదాపు వారం రోజులుగా నరసాపురం సఖినేటిపల్లి మధ్య తిరిగే పంటి ఆగిపోవడంతో అనేక వందల మంది ఇబ్బంది పడ్డారు రెండు రేవుల్లో గల ఆటోలకు వ్యాపారస్తులకు పని లేకుండా పోయింది .గోదారి మెతుకు గా ఉ ండే మత్స్యకారులకు ఈ పది రోజులు ఎలాంటి ఆదాయం లేక ఆర్థికంగా ఇబ్బందులు పాలయ్యారు ఇల్లు మునిగితేనే సాయం చేసే విధానం ఉండడంతో రెక్కాడక డొక్క ఆడక అనేకమంది ఇబ్బందులు పాలయ్యారు. పనులు లేకపోవడంతో ముఖ్యంగా మత్స్యకారులు చిరు వ్యాపారస్తులు బాగా నష్టపోయారు. అయినా



వారిని ఆదుకున్న వారు లేరు .గోదావరి ప్రాంతంలో ఎక్కువగా ఆగస్టు సెప్టెంబర్ నెలలోనే వరద వస్తుంది. గత రెండు మూడేళ్లుగా వరదలు జూన్ నెల నుంచి ప్రారంభమవు తున్నాయి .దీంతో నష్టాలు మరింతగా పెరిగాయి. ఆగస్టు అంటేనే వరదల నెల అది రానే వచ్చింది. తగ్గిన గోదారి మళ్లీ ఎప్పుడు ఉధృతంగా మారుతుందని గోదారి మీద ఆధారపడ్డ బ్రతుకులు ఆందోళన చెందు తున్నాయి.

# సంక్షేమ కార్యక్రమాలు అర్హులకు అందించేందుకు అధికారులు కృషి చేయాలి : మంత్రి విశ్వరూప్

## -పేదల జీవన ప్రమాణాలు మెరుగుదలకు నవరత్నాలు అమలు



**ప్రభాతవార్త-ఏలూరు :** పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను అర్హులైన ప్రతీ ఒక్కరికి అందించేందుకు అధికారులు కృషి చేయాలనీ రాష్ట్ర రవాణా శాఖ మరియు జిల్లా ఇంచార్జి మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో గురువారం నూజివీడు నియోజకవర్గంలో అమలు జరుగుతున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్ష్ రాజేంద్రన్, జిల్లా అధికారులు, నూజివీడు నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జి మంత్రి పినిపే విశ్వరూప్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదప్రజల జీవన ప్రమాణాల స్థాయిని మెరుగు పరిచేందుకు నవరత్నాల కార్యక్రమం ద్వారా విన్నూత్న రీతిలో ఎన్నో సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. వాటిని అర్హులైన పేదలందరికీ అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పేదలందరికీ ఇళ్ళు పథకంలో క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి లబ్దిదారులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను కూడా తెలుసుకుని వాటిని పరిష్కరించడం ద్వారా ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. ఇసుక, సిమెంట్, ఐరన్, డ్వాక్రా మహిళలకు అదనపు ఋణం ముందుగానే అందించినట్లైతే లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణానికి మరింత ముందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. జగనన్న కాలనీలలో త్రాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలన్నారు. ఇళ్లస్థలాలు సంబంధించి కోర్ట్ లలో కేసుల ఉన్న భూములకు బదులుగా ప్రత్యామ్నాయ స్థలాలు పరిశీలించి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. నూజివీడు నియోజకవర్గంలో కొన్ని గ్రామాలలో నివాసానికి యోగ్యం కానీ ప్రాంతాలలో ఇళ్ల స్థల పట్టాలు అందించారని, ఆ భూములలో లబ్ధిదారులు ఇళ్ళు నిర్మించుకునేందుకు విముఖత చూపిస్తున్నారని శాసనసభ్యులు మంత్రి దృష్టికి తీసుకురాగా, వాటి స్థానంలో ప్రత్యామ్నాయ భూములను గుర్తించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. జల్ జీవన్ మిషన్ మొదటి విడత పనులు నూరుశాతం పూర్తి అయ్యాయయని, రెండవ విడతలో చేపట్టవలసిన పనులకు సంబంధించి టెండర్లు ప్రక్రియను ఆగష్టు, 15వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని రహదారులు భవనాల శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. టిడ్కో గృహాలను త్వరితగతిన పూర్తి చేసి లబ్దిదారులకు అందించాలన్నారు. వైఎస్ఆర్ జలకళ పథకం ద్వారా గతంలో 633 బోర్లు వేయడం జరిగిందని, వాటికి విద్యుత్ సౌకర్యం కోసం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. సాగుకు ఉచిత విద్యుత్ పథకం కింద నూజివీడు నియోజకవర్గం లో దరఖాస్తు చేసుకున్న రైతులకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని వాటికి వెంటనే విద్యుత్ సౌకర్యం కల్పించాలని ట్రాన్స్కో అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గంలో రీ సర్వే మొదటి విడత సర్వే పనులు పూర్తి చేశామని,రెండవ విడత చేపట్టి నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేస్తామన్నారు. పేదలందరికీ ఇళ్ళు పథకం కింద 12 వేల 400 మంది లబ్దిదారులకు ఇళ్ల స్థల పట్టాలు పంపిణీ చేశామన్నారు. శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ నూజివీడు పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు 25 కోట్ల రూపాయలతో రింగ్ రోడ్డును మంజూరు చేసారని, వాటిని పనులు సత్వరమే చేపట్టి పూర్తి చేయాలనీ కోరారు. నూజివీడు శివారులోని కుక్కలతండాలో నివసిస్తున్న షెడ్యూల్డ్ తెగల కుటుంబాలకు ఇళ్ల స్థల పట్టాలు ఇవ్వాలని, నియోజకవర్గంలోని పేదలకు అసైన్మెంట్ భూములు పంపిణీకి చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గంలోని 12 గ్రామాలలో పేదలందరికీ ఇళ్ళు పథకంలో ప్రస్తుతం నిర్దేశించిన ఇళ్ల స్థలాలకు బదులుగా వేరే ప్రదేశంలో ప్రత్యామ్నాయ స్థలాలను అందించాలని కోరారు. జగనన్న కాలనీలలో మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించాలని కోరారు. సమావేశంలో డిఆర్డిఏ పీడీ విజయరాజు, డ్వామా పీడీ రాము, జిల్లా వ్యవసాయశాఖాధికారి వై.రామకృష్ణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో–ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, వివిధ శాఖల అధికారులు, నూజివీడు నియోజకవర్గంలోని మండలాల జెడ్పిటిసిలు, ఎంపిపి లు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, ఎంపిటిసి, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రభృతులు పాల్గొన్నారు.

# వేల్పూరు అభివృద్ధికి ఆంటంకం

## టీడీపీ పెత్తందారులు కల్పిస్తున్నారు : మంత్రి కారుమూరి



.తణుకు , అత్తిలి –ఆగష్టు 3( ప్రభాత వార్త ):వేల్పూరు గ్రామం లోని బిసి లకు కమ్యూనిటీ హాల్ భవనాలకు నిధులు మంజూరు చేయిస్తే కోర్ట్ లో పంచాయతీ ద్వారా పిటిషన్ వేయించి బిసి సంఘాలవారిని ఇబ్బందుల పాలుచేయటం ఎంతవరకు సమంజసం అని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ప్రశ్నించారు .వేల్పూరు లో జరిగిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడారు .బిసిలు అప్పులుచేసి భవనాలు కడితే కోర్టు కేసు ద్వారా వారిని నష్ట పర్చటం తగదన్నారు . వేల్పూరు పంచాయతీని సొంత జాగీరుగా మాజీ ఎమ్మెల్యే వాడుకుంటున్నారని విమర్శించారు. బిసి లకు అన్యాయంచేసిన మాజీ ఎమ్మెల్యే కు బిసిలు తగిన బుద్ధి చెబుతారన్నారు .7 కమ్యూనిటీ హాల్ భవనాలకు మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆర్థిక సంఘం నిధులు ఇస్తే కోర్టులో వేసి వివిధ సంఘాల వారు ఇబ్బందుల పాలుచేశారని సంఘాల వారు తెలిపారు . బిసి నాయకులు జక్కంశెట్టి దుర్గాప్రసాద్ తణుకు ఎఎంసి చైర్మన్ నత్తా కృష్ణవేణి , ఎంపిపిలు రుద్రు ధనరాజు , కొప్పిశెట్టి అలివేలు మంగతాయారు, మండల వైసీపీ అధ్యక్షులు బోడపాటి వీర్రాజు, కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్, పైబోయిన సత్యనారాయణ, మాజీ ఎఎంసి చైర్మన్ ఉండవల్లి జానకి ,దాట్ల సుందరరామరాజు, మెహర్ అన్సారీ, జెడ్పిటిసి అడ్డాల జానకి, జెడ్పి కోఆప్టెడ్ మెంబర్ హబిబుద్దీన్, పొట్ల సురేష్,గుబ్బల తమ్మయ్య ,పేంద్ర వీరన్న ,పెన్మెత్స రామరాజు,చిట్టూరి సుబ్బారావు , కోట నాగేశ్వరరావు, నూకల కనక దుర్గ, చీకటిమిల్లి మంగరాజు, తదితరులు పాల్గొన్నారు మున్నా దుర్గాప్రసాద్ అధ్యక్షత వహించారు .

# వరద ప్రాంతాల్లో పర్యటిస్తాను సీఎం

- ఈ నెల 7,8 తేదీల్లో వరద బాధిత ప్రాంతాల్లో పర్యటిస్తాను...
- సహాయ పునరావాస కార్యక్రమాల తీరును పరిశీలిస్తా...
- ఎక్కడా కూడా విమర్శలకు తావులేకుండా సహాయ పునరావాస కార్యక్రమాలు ఉండాలి...
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి.

**భీమవరం/ఏలూరు, ప్రభాతవార్త :** వరద సహాయ పునరావాస కార్యక్రమాల ద్వారా తమను కలెక్టర్లు బాగా చూసుకున్నారనే మాట వరద బాధితులనుంచి వినిపించాలని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. వరద ప్రభావిత జిల్లాలైన అల్లూరిసీతారామరాజు , ఏలూరు , ప.గో , తూ.గో , అంబేద్కర్ కోనసీమ జిల్లాల కలెక్టర్లతో గురువారం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల కమీషన్ సమీక్షా సమావేశానికి వెళ్లిన జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ విశాఖపట్నం నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొనగా ఏలూరు కలెక్టరేట్ నుంచి జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, జిల్లా ఎస్పీ మేరి ప్రశాంతి,నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్ష్ రాజేంద్రన్, ఇంఛార్జి డిఆర్ఓ కె. పెంచల కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడా కూడా విమర్శలకు తావులేకుండా సహాయ పునరావాస కార్యక్రమాలు సమర్థవంతంగా జరగాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విపత్తుల సమయంలో కలెక్టర్లతో సహా అధికారులకు ముందుగానే నిధులు విడుదల చేస్తున్నామన్నారు. ఇంట్లోకి వరదనీరు వచ్చినా , అలాగే వరద కారణంగా సంబంధాలు తెగిపోయిన వారికి కచ్చితంగా నిర్ణయించిన రేషన్ అందించాలని, దీనితోపాటు తాగునీరు కూడా అందించాలన్నారు. వరద సహాయక కార్యక్రమాల్లో ఉ దారంగా వ్యవహరించాలన్నారు. మనం ఆ పరిస్థితుల్లో ఉంటే ఎలాంటి సహాయం కోరుతామో అలాంటి సహాయమే అందించాలన్నారు. ప్రభుత్వం తరపున అందించే సహాయం అందని వరద బాధిత కుటుంబం ఉండకూడదన్నారు. సహాయ శిబిరాల్లో ఉండి , వారు తిరిగి ఇళ్లకు వెళ్లేటప్పుడు ప్రతి కుటుంబానికి రెండు వేల రూపాయలు, వ్యక్తులైతే వెయ్యి



రూపాయలు ఇచ్చి పంపించాలన్నారు . వరద కారణంగా కచ్చా ఇల్లు పాక్షికంగానైనా , పూర్తిగా నైనా ధ్వంసం అయితే ఎట్టిపరిస్థితుల్లోనూ వర్గీకరణ చేయకుండా వారందరికీ కూడా రూ .10 వేలు సహాయం అందించాలన్నారు. ఏ ప్రాంతానికి వచ్చేది ముందురోజు మాత్రమే తెలియజేసి ఆయా ప్రాంతాల్లో తానే స్వయంగా ఈ నెల 7,8 తేదీల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి మీరు సహాయ పునరావాస కార్యక్రమాలు ఏరకంగా చేపట్టారో స్వయంగా పరిశీలిస్తానన్నారు. బాధితులను వివరాలు అడిగి తెలుసుకుంటానన్నారు. వరదనీరు తగ్గగానే పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. ఇందుకు మిగిలిన ప్రాంతాలనుంచి వరద బాధిత ప్రాంతాలకు పారిశు ద్ధ్య కార్మికుల సేవలను వినియోగించుకోవాలన్నారు . వైద్య శిబిరాలను కొనసాగించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వై.ఎస్.ఆర్. విలేజ్ క్లినిక్స్ లో సరిపడా మందులు ఉండేలా చూసుకోవాలన్నారు. పాముకాట్లకు సంబంధించిన మందులను అందుబాటులో ఉ ంచుకోవాలన్నారు. పంట ఆస్తి నష్టంపై వెంటనే ఎన్యుమరేషన్ చేసి గ్రామ, వార్డు సచివాలయాలో సోషల్ ఆడిట్ కోసం జాబితాను ఉంచాలన్నారు. అత్యంత పారదర్శకంగా పంటనష్టానికి, ఆస్తి నష్టానికి సంబంధించిన పరిహారం అందించాలన్నారు అవసరమైన చోట వెంటనే కొత్త ఇళ్లను మంజూరు చేయాలన్నారు. ఏటిగట్లమీద ఉన్నవారికి పక్కా ఇళ్లను మంజూరు చేయాలన్నారు. వరద వచ్చిన ప్రతిసారి వారు ఇబ్బందిపడకుండా వారికోసం ఇళ్లను మంజూరుచేయాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉందన్నారు. అలాంటి ప్రమాదకర ప్రాంతాల్లో ఉండేవారికి శాశ్వత పరిష్కారం చూపించే విధంగా రక్షిత ప్రాంతంలో ఇళ్లు ఇవ్వాలన్నారు. పోలవరం ఎగువన తరచుగా ముంపునకు గురయ్యే ప్రాంతాలకు ఆర్ అండ్ ఆర్ కార్యక్రమాల్లో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పశువులకు గ్రాసం కొరతలేకుండా చూడాలన్నారు. దెబ్బతిన్న రోడ్లు , కల్వర్టులు తదితర నిర్మాణాల విషయంలో వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు.



# అభివృద్ధి కార్యక్రమాలలో అవినీతికి అవకాశం లేదు

## రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు

ప్రభాతవార్త నరసాపురం : ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ఎటువంటి అవినీకి తావు లేదని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. గురువారం ఉదయం నరసాపురం పురపాలక సంఘం పరిధిలో 17వ వార్డు లో అధికారులు ప్రజా ప్రతినిధులు సచివాలయం సిబ్బంది వాలంటరీలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలు కుళాయిల ద్వారా త్రాగునీరు కలుషితమై వస్తుందని ఇబ్బందులు పడుతున్నామని దృష్టికి తీసుకురాగ మున్సిపల్ అధికారులతో మాట్లాడుతూ కుళాయిల ద్వారా వచ్చే త్రాగునీరు కలుషితమవటానికి కారణం గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వార్డులో లోవోల్టేజ్ సమస్య ఎక్కువగా ఉందని రాత్రి సమయంలో ఫ్యానులు సరిగా తిరగటం లేదని ఆయన దృష్టికి తీసుకురాగ దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఎలక్ట్రికల్ ఏఈ జే. ప్రభాకర్ రావును పిలిచి సాయంత్రం సమయంలో వచ్చి ఎందువల్ల లో వోల్టేజ్ సమస్య వస్తుందో పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ పర్యటనలో భాగంగా 17వ వార్డులోని చర్చి రోడ్డు నుండి బాల మౌలేశ్వర స్వామి గుడి వరకు రూ: 10 లక్షలతో నిర్మించిన. సీ సీ రోడ్డు కం డ్రైన్ ఆయన ప్రారంభించారు. అర్హులైన వారికి రేషన్ కార్డులను అందించారు. అనంతరం ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారి యొక్క అవసరాలను ముందుగానే గుర్తించి తన దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వపరంగా జరిగే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలుపై అవగాహన కలిగి ఉండాలని వార్డు సచివాలయం సిబ్బంది మరియు వాలంటరీల వ్యవస్థకు ఆయన పలు సూచనలు దిశ నిర్దేశము చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ ముదునూరి ప్రసాద్ రాజు మాట్లాడుతూ నరసాపురం నియోజకవర్గం అంతా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించి ప్రజలకు సంబంధించిన అనేక మౌలిక సదుపాయాలు గురించి తెలుసుకుని పరిష్కరం చేయడం జరిగిందో, అలాగే రెండో విడత ద్వారా మిగిలిన సమస్యలను కూడా పరిష్కరించడం జరుగుతుందని ఆయన అన్నారు. దీనిలో భాగంగా ఈరోజు ఉదయం పట్టణంలోని 17వ వార్డులో ప్రారంభించి పర్యటిస్తున్నామన్నారు. 17వ వార్డులోని ప్రజలు వారి సమస్యలను నా దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. కరెంటు డ్రైనేజీ త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేయాలన్నది ప్రభుత్వం యొక్క ఆలోచనని దానిలో భాగంగా తాగునీరు ప్రాజెక్టు కానీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కానీ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని ఆయన అన్నారు. తాత్కాలికంగా ఉ న్న ఇబ్బందులను కూడా అధిగమించడానికి ఎమర్జెన్సీ పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టిన అది ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గంలో 72 వేల కుటుంబాలు ఉంటే 70 వేల పైచిలుకు కుటుంబాలకు రేషన్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు, మ్యారేజ్ సర్టిఫికెట్లు, తదితర 11 రకముల ధ్రువపత్రములను ముందుగానే గుర్తించి అర్హులకు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా రెండో స్థానం నిలవగా ప్రభుత్వం అందిస్తున్న పలు కార్యక్రమాలను సద్వినియోగం



చేసుకోవటంలో నరసాపురం నియోజకవర్గం రాష్ట్రంలో రెండో స్థానం వచ్చిందని ఆయన చెప్పారు. ఇలా ప్రభుత్వం పరంగా ఏ కార్యక్రమం చేసిన అది అందరి కృషి వలన జరుగుతుందన్నారు. ఈ ప్రభుత్వంలో ఏ సంక్షేమ కార్యక్రమం ఇచ్చిన అర్హత ఉన్న పేదవాడికి నేరుగా అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఏ పని చేపట్టిన గత ప్రభుత్వాలలా కాకుండా నాణ్యతతో అవినీతి లేకుండా చేయాలని ఈ ప్రభుత్వ ఆలోచన అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ ముదునూరి ముదునూరి ప్రసాదు రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసాపురం మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి బర్రె వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, డి ఇ ఆర్ రమేష్ బాబు, ఏ ఇ లు వై సునీల్ కుమార్, ఎలక్ట్రికల్ ఏఈ జే ప్రభాకర్ రావు, ప్రజా ప్రతినిధులు షేక్ బుల్ మస్తాన్, భూషారపు జయప్రకాష్ ,కావలి నాని,గోరి సత్తిబాబు, ఏడిది కోట సత్యనారాయణ, అడిదెల శరత్ ,కేసరి గంగరాజు ,కామన బాలసత్యనారాయణ, మాఊరి సత్యనారాయణ, మార్కండేయులు శ్రీమతి సిర కాంతమ్మ ,మున్సిపల్ శాఖ సిబ్బంది ,వార్డు సచివాలయం సిబ్బంది ,వాలంటీర్లు గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

# పాలూరు లో పొలంబడి కార్యక్రమం



అత్తిలి – ఆగస్టు3( ప్రభాత వార్త ):అత్తిలి మండలం పాలూరు గ్రామంలో పొలం బడి కార్యక్రమం వ్యవసాయాధికారి టి.కె .రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు బ్యాలెట్ పేపర్ పరీక్ష నిర్వహించారు .రైతులు మేలైన యజమాన పద్ధతి ద్వారా సాగు వ్యయ%శీ% తగ్గించుకోవచ్చని, పొలంబడి కార్యక్రమం ప్రతి వారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు మేలైన యాజమాన్య పద్ధతుల పై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో వ్యవసాయాధికారి .రాజేష్, వి ఏ. ఏ.సాహిత్య, రాము, గ్రామ సర్పంచ్ తానుకొండ దయామణి , ఉపసర్పంచ్ రాపేటి సింహాచలం, ఎంపీటీసీ రామలింగేశ్వరరావు ,పొలంబడి రైతులు పాల్గొన్నారు.

# గ్యాస్ కనెక్షన్స్ రేషనలైజేషన్ చేయించండి

తణుకు , అత్తిలి –ఆగష్టు 3( ప్రభాత వార్త ):రాష్ట్ర వ్యాప్తంగా గల గ్యాస్ ఏజెన్సీల గ్యాస్ కనెక్షన్లు రషలైజేషన్ చేయించి ఇబ్బందులు తొలగించాలని కొత్తగా పంపిణి ఏజెన్సీల వారు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు కు వినతి పత్రం అందచేశారు .రాష్ట్రం లో 350 మంది కొత్తగా పంపిణి ఏజెన్సీలను పొందారన్నారు .కేంద్ర ప్రభుత్వ ఏరియా అఫ్ ఆపరేషన్ నిబంధనలు విధించటంవల్ల గ్యాస్ సరఫరా చేయటానికి గ్యాస్ కనెక్షన్స్ లేక పోవటం వలన ఆర్థిక ఇబ్బందులు పొందుతున్నట్లు తెలిపారు. అధికముగా కనెక్షన్లు ఉన్న వారినుండి కనెక్షన్లు బదిలీ చేయించి రేషన్లజేషన్ చేయాలనీ కోరారు. పల్లా విజయలక్ష్మి శిరీష్ కుమార్ కుమార్ తదితరులు వినతిపత్రం అందచేశారు.

# రోడ్డు డ్రైను పనులకు రూ 10 లక్షలు



ప్రభాతవార్త నరసాపురం : వేకువజామున 6 గంటల నుండి నరసాపురం పట్టణం 17 వ వార్డులో పర్యటన 10 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్ మరియు సిసి డ్రైన్ ను ప్రారంభోత్సవం చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు నూతనంగా దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరైన రేషన్ కార్డులను స్వయంగా వారి ఇంటి వద్దకు వెళ్లి అందించిన ముదునూరి . వార్డులో ప్రజలు చెప్పిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు. మంచినీటి నాణ్యత మరియు సరఫరా లో ఉన్న లోపాలను వెంటనే సరి చేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు.

# కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పీ



కైకలూరు ఆగస్ట్ 3 (ప్రభాతవార్త)కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్ ను ఏలూరు డిఎస్పీ శ్రీనివాసులు గురువారం తనిఖీ చేసారు. వార్షిక తనిఖీలో బాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు. కేస్ ల వివరాలను ఎస్ ఐ జ్యోతిబాస్ ను, సి ఐ రఘులను అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ నియత్రణకు చర్యలు చేపట్టాలని, ముంపు ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.

# అద్దాల మండపానికి 25 వేల ఆర్థిక సహాయం



ముదినేపల్లి. ఆగస్టు ( ప్రభాతవార్త) ఎంతో ప్రసిద్ధిగాంచిన ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం శ్రీహరిపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో నూతనముగా నిర్మిస్తున్న అద్దాల మండపానికి వడలి గ్రామానికి చెందిన భక్తులు వీరమల్లు సత్యనారాయణ , రత్నకుమారి యొక్క కుమారుడు కేదార్ 25 వేల రూపాయలు గురువారం వీరమల్లు నరసింహారావు చేతుల మీదుగా ఆలయ చైర్మన్ పరస ఏడుకొండలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మహిమ కలిగినటువంటి శ్రీ శిరిడి సాయిబాబా ఆలయం ఆ గ్రామంలో ఉండటం ఎంతో ఆనందదాయకమని అదేవిధంగా ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహాయాన్ని అందించి అభివృద్ధికి దోహదపడవలసిందిగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మరిపు ఈశ్వరరావు, నీలం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# 7న చంద్రబాబు రోడ్ షో కి తరలిరండి మద్దిపాటి పిలుపు

ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండలంలోని తెలుగు తమ్ముళ్లకు ఆగస్టు 7 సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు దేవరపల్లి లో బహిరంగ రోడ్ షో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారని గోపాలపురం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ మద్దిపాటి వెంకటరాజు తెలియజేశారు. అలాగే మండలంలోని ముఖ్య నాయకులు,కార్యకర్తలు, తెలుగు యువత ఈ భారీ బహిరంగ రోడ్ షో కి తరలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా మండల అధ్యక్షులు లంకా సత్యనారాయణ, పిలుపునిచ్చారు.

# పి వి సునీల్ కుమార్ ఐపిస్, సిఐడి ని కలిసిన జై భీమ్ యూత్

ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండలంలోని దొరసానిపాడు గ్రామానికి చెందిన జై భీమ్ యూత్ గురువారం పీవీ సునీల్ కుమార్ ఐపీఎస్,సిఐడి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమం లో సునీల్ కుమార్ ఐపీఎస్ మాట్లాడుతూ యువతే దేశానికి వెన్నుముక్కని మీరంతా అంబేద్కర్ కలలను సాకారం చేయాలని అలాగే ఉన్నత ప్రమాణాలతో మీరు అభ్యసించిన విద్యకు న్యాయం చేయాలని భవిష్యత్ తరాల్లో మంచి మంచి ఉద్యోగాల్లో మీరందరూ స్థిరపడాలని మనసారా కోరుకుంటున్న అని జై భీమ్ యూత్ కి మంచి సలహాలు సూచనలు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ దొరసానిపాడు గ్రామ అధ్యక్షులు లక్కాబత్తుల జాన్ పాల్ జై భీమ్ యూత్ సభ్యులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ముప్పిడి



ద్వారకా తిరుమల,ప్రభాతవార్త: మండలంలోని మహదేవపురం గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దావులూరి రత్నాజీ ఇటీవల గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ స్వర్గస్తులయ్యారు. రత్నాజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన గోపాలపురం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, సంక్రాంతి శీను,తూంపాటి నాగ ప్రసాద్, ఆసంత రాజు, కంకిపాటి గాంధీ తదితరులు వున్నారు.

# రాష్ట్ర మహిళా హక్కుల మిషన్ అధ్యక్షురాలిగా గంగిరెడ్ల మేఘలాదేవి నియామకం



కొయ్యలగూడెం, ఆగస్టు-03, ప్రభాతవార్త: రాష్ట్ర మహిళా హక్కుల మిషన్ అధ్యక్షురాలిగా గంగిరెడ్ల మేఘలాదేవిని నియమించినట్లు రాష్ట్ర ఆర్గనైజరీ సెక్రటరీ ఎల్ ఆర్ కృష్ణ బాబు తెలిపారు. గురువారం కొయ్యలగూడెం లో మేఘాలాదేవి నివాసం వద్ద ఏర్పాటు చేయబడిన విలేకరుల సమావేశంలో కృష్ణబాబు మాట్లాడుతూ చైర్మన్ మహేంద్ర శర్మ, లీగల్ అడ్వైజర్ కేజీ బాలకృష్ణన్, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ జార్జ్ కుమార్, ఆంధ్ర రాష్ట్ర ప్రెసిడెంట్ షేక్ బాజీ ల ఆదేశాల మేరకు గంగిరెడ్ల మేఘలాదేవిని రాష్ట్ర మహిళా హక్కుల మిషన్ అధ్యక్షురాలుగా నియమించడం జరిగిందని అన్నారు. ఈమెతో పాటు ఉపాధ్యక్షురాలుగా దండి ఆశాజ్యోతి శ్రీకాకుళం, ప్రధాన కార్యదర్శి టి దుర్గా మల్లేశ్వరి విజయవాడ, కోశాధికారి తాడేపల్లి ఉమా జంగారెడ్డిగూడెం, లీగల్ సెల్ బలగా జయ కాత్యాయని విశాఖపట్నం, మీడియా గుత్తికొండ గౌరీ జంగారెడ్డిగూడెం, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు మల్లెల లక్ష్మీప్రసన్న హిందూపురం వారిని నియమించడం జరిగిందని తెలిపారు. మేఘలాదేవి చేసే సేవా కార్యక్రమాలను గుర్తించి ఆమెకు ఈ పదవి బాధ్యతలు దక్కయ్య అని అన్నారు. అనంతరం మేఘాల దేవి కి నియామక పత్రాన్ని ఎల్ఆర్ కృష్ణ బాబు అందజేశారు.

# పట్టణ వార్డుల్లో మహాశక్తి ప్రచారం డాక్టర్ రాజ్యలక్ష్మి పర్యటన



ప్రభాతవార్త నరసాపురం : నర్సాపురం పట్టణం 27వ వార్డు లో , మహా శక్తి కార్యక్రమంలో మహిళా కార్యకర్తలతో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ రాజమండ్రి మహానాడులో చంద్రబాబు నాయుడు ప్రకటించిన దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్ల నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15 వేల రూపాయలు చొప్పున ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ రాజ్యలక్ష్మి తెలిపారు ప్రతి ఇంటికి వెళ్లి వార్డులో ప్రచారం చేశారు .ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను మహిళలకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సాపురం పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ సిరిగినీడి రాజ్యలక్ష్మి బర్రె రామలక్ష్మి నేదురుమల్లి సావిత్రి బుర్ర చిన్నయమ్మ కొల్లు పెద్దిరాజు వాతాడ ఉమామహేశ్వరరావు గల్లా బాబ్జి నాగిడి రాంబాబు శంకరపు వెంకటేశ్వర్లు కొమ్మాని శ్రీను తాడివాడ రమేష్ ఎర్రంశెట్టి నాగేశ్వరరావు దొంగ పద్మారావు మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# మళ్లీ గెలుపు నాదే ఎమ్మెల్యే శ్రీ రంగనాథరాజు



పెనుమంట్ర, ఆగస్టు-03, ప్రభాతవార్త: ఆచంట నియోజక వర్గం నుండి మరల పోటీ చేసి ఎమ్ ల్ ఏ గా భారీ మెజారిటీతో గెలుపొందుతానని చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు ధీమా వ్యక్తం చేశారు. గురువారం తూర్పు పాలెం తన క్యాంపు కార్యాలయంలో రంగనాథ రాజు మాట్లాడుతూ ప్రజలు ఎవరు ఎటువంటి అపోహలు, పుకారులు నమ్మవద్దు అని అన్నారు.నేను ఉండి వెళ్లను, నరసాపురం వెళ్ళను, మరల ఇక్కడ పోటీ చేసి గెలు పొందుతానని ఆయన అన్నారు. దీనికి కారణం నియోజక వర్గం లో నేను చేసిన అభివృద్ధి కారణం అని అన్నారు. ప్రతి పక్ష పార్టీలు ఈ అభివృద్ధి ని తట్టుకోలేక అచంటలో సీటు లేదని ప్రచారం చేస్తున్నారని అన్నారు. దీనికి రేపు ప్రజలే సమాధానం చెపుతార ని అన్నారు. కరోనా టైములో అన్ని విధాల ప్రజల్ని అదుకొన్నామని ఆయన తెలిపారు. కొంతమంది నాయకులు ఆ టైములో బయటికి కూడా రాలేదని విమర్శించారు. చాలా చోట్ల సొంత డబ్బు కూడ ఖర్చు పెట్టమని, ప్రజలు అందరికి తెలుసు అని ఆయన అన్నారు. ఆచంట నియోజకవర్గ పరిధిలో ఎమ్ ల్ ఏ గా గెలు పొందిన తరువాత ప్రతి గ్రామంలో గడపగడపకు ఇప్పటి వరకు నాలుగు సారులు పైనే వెళ్లానని వారి సమస్యలు తెలుసుకొన్నానని ఆయన అన్నారు. ప్రతిపక్ష నాయకులు నెగ్గాక ఎప్పుడైనా మీ గుమ్మం తొక్కారా? అని ప్రశ్నించారు. మిగిలిన గృహాలు కూడ ప్రతి ఒక్కరు కట్టుకునే విధంగా స్కీం తీసుకొని వస్తున్నాము అని అన్నారు. నేను పని చేసేది పదవులు కోసం కాదు అని, నేను ఎక్కడ ఉంటే అక్కడ గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు. విలేకరులు ఎటువంటి పక్షపాతి లేకుండా వార్తలు రాయాలని ఆయన అన్నారు. నా మీద ఎటువంటి తప్పు ఉన్న దైర్యంగా రాయవచ్చు అని, ఊహాగానాలు వార్తలు ఎప్పుడు రాయవద్దు అన్నారు. అలాగే నియోజక వర్గంలో అర్హత ఉన్న ప్రతి రిపోర్టర్ కు ఇళ్ల స్థలాలు ఈ వారంలోనే మంజూరు చేస్తామని తెలిపారు. ఆలాగే వరద ప్రభావిత ప్రాంతాలు గురించి రాసిన వార్తలు కు విలేకరులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# స్థానిక సమస్యలు పరిష్కరించడమే నియోజకవర్గ సమీక్షల ముఖ్య ఉద్దేశం : మంత్రి విశ్వరూప్



**ప్రభాతవార్త-ఏలూరు :** నియోజకవర్గాల స్థాయిలో సమస్యలను గుర్తించి, పరిష్కరించడం నియోజకవర్గ సమీక్షల ముఖ్య ఉద్దేశ్యమని రాష్ట్ర రవాణా శాఖ మరియు జిల్లా ఇంచార్జి మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో గురువారం నూజివీడు నియోజకవర్గ సమీక్ష అనంతరం పాత్రికేయులతో మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతీ నియోజకవర్గంలోని సమస్యలను తెలుసుకునేందుకు వారం వారం నియోజకవర్గాల వారీగా జిల్లా ఇంచార్జి మంత్రులు సమీక్షలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారని, ఆ మేరకు ఏలూరు జిల్లాలో మొదటగా దెందులూరు నియోజకవర్గంనకు సంబంధించి పథకాల అమలుపై సమీక్షించడం జరిగిందన్నారు. అనంతరం నూజివీడు నియోజకవర్గంలో పథకాల అమలుపై సమీక్షించామన్నారు. సమీక్షలో ప్రజాప్రతినిధులు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారని, వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. నూజివీడు పట్టణానికి 25 కోట్ల రూపాయలతో రింగ్ రోడ్డు ను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారని, వాటికి సంబంధించి భూసేకరణ, రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. టిడ్కో గృహాల నిర్మాణ పనులు 75 శాతం పూర్తి అయ్యాయని అధికారులు తెలియజేసారని, మిగిలిన నిర్మాణానికి సంబంధించి ఎల్అండ్టి సంస్థకు కేటాయించిన పనులను పూర్తి చేయవలసి ఉందన్నారు. ఆయా కాంట్రాక్టర్లతో మాట్లాడి వెంటనే మిగిలిన పనులు పూర్తి చేయించి, లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. సమీక్షలో ప్రజాప్రతినిధులు తెలిపిన సమస్యలను 3 నెలలలోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మిగిలిన నియోజకవర్గాలకు సంబందించిన సమీక్షలు కూడా నిర్వహిస్తామన్నారు. అన్ని నియోజకవర్గాల సమీక్షల అనంతరం జిల్లాలోని ప్రధాన సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి చెప్పారు.

# కులమతాలకు పార్టీలకు అతీతంగా అభివృద్ధి: ఉండి నియోజకవర్గ వైసిపి కన్వీనర్ పీవీఎల్ నరసింహారాజు



కాళ్ల ఆగస్ట్3, (ప్రభాతవార్త): కుల మతాలకు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా అర్హులైన అందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని ఉండి నియోజకవర్గం వైసిపి కన్వీనర్ పివిఎల్ నరసింహారాజు అన్నారు. మండలంలోని ఏలూరుపాడులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును, కుటుంబాల వారిగా అందుతున్న సంక్షేమ పదకాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లుగా ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు పరచడం జరుగుతుందన్నారు. కాపులకు ఏ పార్టీ న్యాయం చేయలేదని గుర్తించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన రెడ్డి సంక్షేమ పథకాలు కాపు కులస్తులకు అందించాలని కాపు నేస్తం ఏర్పాటుచేసి ప్రతి మహిళకు లబ్ది చేకూర్చడం జరుగుతుందన్నారు. 25 లక్షల నిధులతో నిర్మించిన డ్రైన్ ను , పలుసిమెంట్ రోడ్లను ఆయన ప్రారంభించారు. జగన్మోహన్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారన్నారు. మంతెన రవి వర్మ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రజలకు లబ్ది చేకూర్చడానికి వినూత్న కార్యక్రమాలు చేపట్టి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన దక్షతకు నిదర్శనం అన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాసరాజు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు చేయడంలో, గ్రామాభివృద్ధికి పివిఎల్ నరసింహారాజు చేస్తున్న కృషి అమోఘం అన్నారు. పలుచోట్ల రోడ్లు నిర్మించాలని, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, విద్యుత్ స్తంభాలు మార్చాలని, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఇండ్లు నిర్మించాలని పివిఎల్ నరసింహారాజుకు ప్రజలు మొరపెట్టుకున్నారు. దానికి ఆయన స్పందించి ఆయా సమస్యలు పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూపతి రాజు వెంకట జగ్గరాజు (జగ్గబాబు),జడ్పిటిసి సభ్యుడు పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, ఎంపీపీ పెన్మెత్స శిరీష విశ్వనాథరాజు, ఎంపీటీసీ చిన్నాపురపు రాంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు దాట్ల శ్రీనివాసరాజు, మంతెన రవి వర్మ, మంతెన రామకృష్ణ%శీ%రాజు, దాట్ల బాపిరాజు, బంద్రెడ్డి ఆది, పడమటి సుబ్బయ్య, దాట్ల భద్రిరాజు, కొండా రమణ , కోన రంజిత్ , సిహెచ్ అశోక్, జేమ్స్, పడమటి సతీష్, సూదా బత్తుల నాగరాజు, శ్రీను, పెన్మెతస రంగరాజు, వేగేసిన సుమన్, రుద్రరాజు వెంకట కృష్ణంరాజు, కటారి లక్ష్మీపతి రాజు గొల్ల వెంకట సత్యనారాయణ, వి .విజయరామరాజు, బాలు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అభిమానులు పాల్గొన్నారు.

# నిర్వాసితులను ఆదుకోవడంలో వైకాపా పూర్తిగా విఫలమైంది టిడిపి బృందం



వేలేరుపాడు/కుక్కునూరు, ఆగస్టు-03 ప్రభాతవార్త: గోదావరి వరదల బారిన పడ్డ నిర్వాసితులను ఆదుకోవడంలోవైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని తెలుగుదేశం ఆరోపించింది. గురువారం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గోదావరి వరదల బారిన పడ్డ వేలేరుపాడు, కుక్కునూరు మండలంలోని దాచారం నిర్వాసిత కాలనీలను సందర్శించి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి బృందం మాట్లాడుతూ నిర్వాసితులకు పూర్తిగా పరిహారం చెల్లించకుండా, పునరావాసం కల్పించకుండా వైకాపా ప్రభుత్వ నిలువునా ముంచేస్తుందని అన్నారు. ఎలాంటి దుర్మార్గమైన ప్రభుత్వాన్ని ఇంతవరకు చూడలేదని టిడిపి బృందం విమర్శించింది. వేలేరుపాడు మండలంలోని ఇటీవల వచ్చిన గోదావరి వరదలకు 3,700 ఇల్లు ముంపు వారిని పడ్డాయని అన్నారు. వరద బారిన పడ్డ నిర్వాసితులకు తాత్కాలిక సాయం కూడా బాధితులకు సక్రమంగా అందలేదని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే నిర్వాసితుల సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నిర్వాసితులకు టిడిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ మాగంటి బాబు, ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, పాలకొల్లు ఎం ఎల్ ఏ, శాసనసభ పక్షం ఉప నాయకులు నిమ్మల రామానాయుడు, మాజీ ఎంఎల్ ఏ చింతమనేని ప్రభాకర్, చింతలపూడి ఎమ్మెల్యే ఘంటా మురళి, పోలవరం నియోజవర్గ ఇంచార్జి బొరగం శ్రీనివాస్, పారేపల్లి రామారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు బడేటి చంటి, నల్లూరి చలపతి రావు, శీలం వెంకటేశ్వరరావు, అమరవరపు అశోక్, నాగు, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెదేపా విజయం ఖాయం - పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు



కామవరపుకోట, ఆగస్టు 3, ప్రభాతవార్త :రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించిన ఖాయమని పాలకొల్లు ఎమ్మెల్యే మరియు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి నిమ్మల రామానాయుడు అన్నారు. విలీన మండలాల్లో ముంపు బారిన బడిన వరద బాధితులను పరామర్శించేందుకు వెళుతున్న నిమ్మల రామానాయుడుకు గురువారం ఉదయం కామవరపుకోట చెక్ పోస్ట్ సెంటర్ వద్ద స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. మహాశక్తి కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ వైసీపీ పాలన పై ప్రజలు విసుకు చెందారని చంద్రన్న రాజ్యం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు అన్నారు. మహానాడులో చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకు వెళ్ళవలసిన బాధ్యత ప్రతి కార్యకర్త నాయకలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, కి దెందులూరు, చింతలపూడి మాజీ ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, ఘంటా మురళి రామకృష్ణ, మండల టిడిపి అధ్యక్షులు కిలారు సత్యనారాయణ, ప్రజా ప్రతినిధులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తమ్మిలేరు ఆయకట్టుకు విడుదల



చాట్రాయి, ఆగస్టు 3, ప్రభాతవార్త : ఇటీవల తెలంగాణలో కురిసిన వర్షాలకు తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టుకు నీరు పుష్కలంగా రావడంతో గోనెల వాగు తూము నుండి ఆయకట్టుకు పోలవరం సహకార సంఘం అధ్యక్షులు చెలికాని సత్య ధర్మారావు ధర్మారావు(బాబ్జి) నీరు విడుదల చేశారు. తమ్మిలేరుకు అనుసంధానమైన గోనెల వాగు ద్వారా చాట్రాయి మండలంలోని మంకొల్లు, పోలవరం,మర్లపాలెం గ్రామాల్లోని ఆయకట్టుకు నీరు అందుతుంది. నీరు పుష్కలంగా రావడంతో రైతులు ఆనందంగా ఉండగా నీరు విడుదలతో రైతులు ఉత్సాహంతో ఉన్నారు. ఈ సందర్భంగా చెలికాని మాట్లాడుతూ తెలంగాణలో పుష్కలంగా వర్షాలు పడటం తమ్మిలేరుకు వరమని అన్నారు. మంకొల్లు, పోలవరం మర్లపాలెం గ్రామంలోని చెరువులకు నీరు విడుదల చేయటం వల్ల ఈ ఏడాది పంటలకు డోకా లేదని ఆయన అన్నారు. నీటిని విడుదల చేయడం జరుగుతుందని తమ్మిలేరు ఆయకట్టు రైతులకు శుభ పరిణామం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

# టీం- జగనన్న యాప్ లో చురుగ్గా పనిచేస్తున్న వారికి సన్మానం



పెనుమంట్ర, ఆగస్టు-03, ప్రభాతవార్త: టీం-జగనన్న యాప్ లో యాక్టివ్ గా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ మంచి పరిపాలనను ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్ళేందుకు కృషి చేస్తున్న ఆచంట నియోజకవర్గానికి చెందిన మొదటి 5 గురు సభ్యులకు తూర్పుపాలెం క్యాంపు కార్యాలయంలో ఆచంట నియోజకవర్గ శాసనసభ్యుడు చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు సన్మానించి వారికి ప్రశంసా పత్రాలను అందించినారు. వీరిలో ఆలమూరు గ్రామానికి చెందిన కొవ్వూరి సుబ్బిరెడ్డి, మార్టేరు గ్రామానికి చెందిన పెదపాటి స్టీఫెన్, పెనుమంచిలి నక్క మహేష్, వెలగలేరు గ్రామానికి చెందిన సత్తి శ్రీ నాగు ప్రసాద్ రెడ్డి నెగ్గిపుడి గ్రామానికి చెందిన గంగుల కుర్తి సత్య గణేష్ ఉన్నారు. వీరికి పలువురు అభినందనలు తెలిపారు.

# సత్యవరం సర్పంచ్ చుక్క అప్పారావు ఇకలేరు



పెనుమంట్ర, ఆగస్టు-02, ప్రభాతవార్త: మండలంలోని సత్యవర సర్పంచ్ చుక్కా అప్పారావు (58) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతితో గ్రామస్తులంతా విషాదంలో మునిగిపోయారు. తమ సర్పంచ్ నని, ఎన్నడూ కూడా గర్వం చూపించకుండా ఇంటింటికి, గ్రామపంచాయతీకి వచ్చి ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పలకరించే తమ ప్రధమ పౌరుడు చుక్క అప్పారావు ఇక లేరని తెలిసి గ్రామం ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. మృతుడు అప్పారావుకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

**అప్పారావు మృతి టిడిపికి తీరని లోటు:**

పితాని సత్యనారాయణకు కుడి భుజంగా ఉన్న అప్పారావు మృతి చెందడం టీడీపీకు తీరని లోటని టిడిపి నాయకులు తమనంపూడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆయన భౌతిక దేహానికి ప్రజలు, టిడిపి నాయకులు నివాళులర్పించారు. సత్యవరం గ్రామ ప్రజలకు సర్పంచ్ గా ఎంతో సేవ చేశారని కొనియాడారు. అప్పారావు మృతికి తెలుగుదేశం పార్టీ తరఫున సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

# జగనన్న పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి

## జడ్పిటిసి సూరిబాబు



టి.నర్సాపురం, ఆగస్టు-03, ప్రభాతవార్త: మండలంలోని అల్లం చర్ల గ్రామంలో వివాదాస్పదలో ఉన్నవందలాది ఎకరాల భూమి రెవెన్యూ దని తేలితే గ్రామసభ ఏర్పాటు చేసి పార్టీలకతీతంగా అర్హులైన పేదలకు పంచుతామని జెడ్పిటిసి సభ్యులు సామంతపూడి సూర్యనారాయణ రాజు (సూరిబాబు )అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైయస్సార్ నాయకులు అల్లంచర్ల భూములను ఆక్రమించుకున్నారని టిడిపి నాయకులు బురద చల్లడం నిజం కాదన్నారు. అల్లంచర్ల భూములను జాయింట్ సర్వే చేయాలని స్థానిక ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ద్వారా సీఎం దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిపారు. మండలంలో జలకళ ద్వారా ఇప్పటి వరకు 450 బోర్లు వేసి రైతులకు అండగా ఉన్నామన్నారు. మరో 150 బో ర్లు వేయుటకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అర్హులైనపేద ప్రజలకు పంచడానికి అల్లం చర్ల భూములతో పాటు మండలంలోని పలు గ్రామాలలో వందలాది ఎకరాలు ఉన్నాయని వాటిని త్వరలో పంచుతామన్నారు. ఏపుకుంట, మర్రిగూడెం, బండి వారి గూడెం ,అలంచర్ల, వెలగపాడు వంటి గ్రామాలలో భూములను పేద ప్రజలకు పంచేందుకు సిద్ధంగా ఉంచామన్నారు. మండలంలో టి.నర్సాపురం నుంచి పుట్రేపు మీదగా బండి వారి గూడెం రోడ్డు, అదేవిధంగా టీ నర్సాపురం నుంచి మక్కినవారిగూడెం రోడ్డు, టీ నర్సాపురం నుంచి జగ్గవరం మీదుగా అల్లంచర్ల రోడ్డు, ఈ రోడ్లన్నీ కూడా కొత్తగా నిర్మించడానికి నిధులు మంజూరు. అయ్యాయన్నారు. ఈ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు .మండలంలో రైతులకు ఉపయోగపడే విధంగా కొత్తగా ఒక పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు .అదే విధంగా మండలంలో ఒక స్పోర్ట్స్ కాలేజీ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే మండలంలో రెండు హైస్కూల్ లను కాలేజీలుగా మార్చమని తెలిపారు . మండలంలో అన్ని గ్రామాల్లోనూ 100% డ్రైనేజీలు ఏర్పాటు కు తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే చాలా చోట్ల డ్రైనేజీలు పూర్తి చేసినట్లు తెలిపారు. అన్ని రంగాలలోనూ ప్రభుత్వం అభివృద్ధి పదంలో ఉందన్నారు. బడుగు బలహీన వర్గాలకు వృద్ధులకు వితంతువులకు అందరికీ పింఛన్లు ఇస్తూ ప్రభుత్వం అండగా నిలిచింద న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దార బోయిన లక్ష్మి వైఎస్ఆర్ కార్యకర్తలు పాల్గొన్నారు .

# పౌష్టికాహార కిట్టు పంపిణీ



లింగపాలెం ప్రభాతవార్త ఆగస్టు 3 : గర్భిణీ స్త్రీలు జగనన్న పోష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యప్రదమైన బిడ్డను ప్రసవించవచ్చునని కే గోకవరం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఆర్ కృష్ణ కిషోర్ పేర్కొన్నారు.గురువారం ముడిచెర్లలో ఐసిడిఎస్ శాఖ ద్వారా సరఫరా చేస్తున్న జగనన్న పోష్టికాహార కిట్టును ఆయన గర్భిణీలకు పంపిణీ చేశారు.బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా బిడ్డ ఎదుగుదల బాగుంటుందని రక్తహీనత సమస్య రాదు అన్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రావి రమాదేవి కొండయ్య సూపర్వైజర్ ఉమామహేశ్వరరావు ఎం ఎల్ హెచ్ పిలు శేఖర్ రోజాఆరోగ్య కార్యకర్తలు,ఆశ కార్యకర్తలు108 సిబ్బంది రవి వెంకట్ తదితరులు అంగన్వాడి సిబ్బంది కల్పన పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమం వినూత్నమైనది

## ఎమ్మెల్యే చెరుకువాడ



పెనుమంట్ర ఆగస్టు-03, ప్రభాతవార్త: జగనన్న సురక్ష కార్యక్రమం వినూత్నమైనదని, ఇంతటి మంచి ఆలోచన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రావడం హర్షనీయం అని స్థానిక శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు ఆన్నారు. గురువారం పొ దూరు మండలం తూర్పు పాలెం తన క్యాంప్ కార్యాలయంలో మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆచంట నియోజక వర్గంలో 64 సచివాలయల్లో 73 వేల మందిని సర్వే చేసి అందులో 51500 మందికి సర్టిఫికెట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. జగనన్న సురక్ష ఒక వినూతనమైన కార్యక్రమం 11 రకాల సర్టిఫికెట్లు ఇంటికి వెళ్లి వెరిఫై చేసి మంజూరు చేయడం జరిగిందని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేసిన వాలంటీర్లకు, అధికారులకు, నాయకులకు మీడియాకు ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు.

# బయ్యనగూడెంలో వైయస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమం



కొయ్యలగూడెం ఆగస్టు-03, ప్రభాతవార్త: మండలం లోని బయ్యనగూడెం గ్రామంలో బయ్యనగూడెం ఐసిడిఎస్ సెక్టర్ పరిధిలో ""వై ఎస్ ఆర్ సంపూర్ణ పోషణ "" కార్యక్రమం గ్రామంలో గల 4మెయిన్ అంగన్వాడీ లు ఒక మిని అంగన్వాడీ కలిపి ఒకే చోట సర్పంచ్ శ్రీమతి లింగిశెట్టి అనంత లక్ష్మి శ్రీనివాస్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన పిల్లలు పుట్టాలని, భావితరానికి మంచి ఆరోగ్యవంతమైన పిల్లలని అందిచాలని మన ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ జగన్ మోహన్ రెడ్డి గారు టేక్ హెూమ్ రేషన్ పద్ధతి ద్వారా మంచి ఆహారాన్ని నిన్నటి నుండి 11రకాలు తో ఒకొక్క గర్భిణీ స్త్రీ కి సుమారుగా (1000)రూపాయలు విలువ చేసే ఈ కిట్టులను ఇవ్వటం జరుగుతుందన్నారు. దీని వల్ల తల్లులకు బిడ్డకు సరి పడా పాలు ఇవ్వ గలరని, పాలు ఇవ్వని తల్లులకు బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా వున్నాదని చేప్పటం జరిగింది. అలాగే .ఐసిడిఎస్ పివో మాట్లాడుతూ ఈ కిట్టులు ఇవ్వాలంటే ప్రతి గర్భిణీ స్త్రీ వారి యొక్క ఆధార్ కార్డు తో ఆన్లైన్ చేసినవారికి మాత్రమే ఇవ్వటం జరుగుతుందిఅని చెప్పటం జరిగింది. అలాగే పీహెచ్ఎన్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఆకుకూరలు ఎక్కువగా తినాలి అని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ సూపర్ వైజర్ బేటిబచావో బేటి పడావో అనే నినాదాలు చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ వైస్ ప్రెసిడెంట్, పాలక వర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, అంగన్వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది, సచివాలయం 2 సెక్రెటరీ,సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పిల్లలు,తల్లులు పాల్గొన్నారు.

# క్రియాశీల వలంటీర్ల కృషి అభినందనీయం



నిడమర్రు, ఆగస్టు 3, ప్రభాతవార్త : క్రియాశీల సభ్యత్వ నమోదులో జిల్లాలో ఉంగుటూరు నియోజకవర్గం ప్రథమ స్థానం సాధించడానికి క్రియాశీల వలంటీర్ల కృషి అభినందనీయమని జనసేన పార్టీ ఉంగుటూరు నియోజకవర్గ ఇన్ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఉంగుటూరు జనసేన పార్టీ కార్యాలయంలో క్రియాశీల వలంటీర్లను సన్మానించారు. ఈసందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ తన కష్టార్జితాన్ని జనసైనికులకు ప్రమాద బీమా కల్పించి వారి కుటుంబాలను ఆదుకుంటున్నారన్నారు. రాజకీయ నాయకులందరూ తమ స్వార్థానికి కార్యకర్తలను వాడుకుంటున్నారని, అదే పవన్ కళ్యాణ్ కార్యకర్తల కష్టం తెలిసిన వ్యక్తి అని కొనియాడారు. ప్రమాద బీమా కల్పించి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారన్నారు. పవన్ కళ్యాణ్ వంటి వ్యక్తి రాష్ట్రానికి సీఎం కావాలన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలని కోరారు. నియోజకవర్గంలోని 55మంది క్రియాశీల వలంటీర్లు 8125 సభ్యత్వాలు నమోదు చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి గంగుమోలు రత్తయ్య, నిడమర్రు మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మల దొరబాబు, భీమడోలు మండల పార్టీ అధ్యక్షుడు ప్రత్తి మదన్, మైలవరపు సురేంద్ర, జనసేన నాయకులు ఇల్లందుల సురేష్, తోట శ్రీను, తానేటి జోగేశ్వరరావు, తాడిశెట్టి ప్రసాద్, బాలాజీ, విజ్జు రాంబాబు, ఎస్.అయ్యప్ప, వీరమహిళలు, నిమ్మల మౌనిక, మద్దాల విజయలక్ష్మి, జనసైనికులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి మున్సిపల్ చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు. గురువారం జంగారెడ్డిగూడెం డీఎస్పీ ధనుంజయుడును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ నాగలక్ష్మి మాట్లాడుతూ రోజు రోజుకు పట్టణం అభివృద్ధి చెందడం వల్ల ట్రాఫిక్ సమస్య ఎక్కువ అవుతుందన్నారు. దీనిపై డీఎస్పీ స్పందిస్తూ ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాధవ్, పట్టణ నాయకులు బత్తిన చిన్న తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ల సమస్యల పరిష్కారంపై మంత్రి హామీ



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : పంచాయతీ నిధులు దారి మళ్ళింపుపై సమగ్ర దర్యాప్తు చేసి, న్యాయం చేస్తామని కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి కపిలేశ్వరి పటేల్ హామీనిచ్చారని చక్రదేవరపల్లి సర్పంచ్ సాయిల సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచ్లు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రికి వివరించి, ఒక వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ఆయన వెంట రాజేంద్రప్రసాద్, పిల్లి సత్తిరాజు, కదలి గోపీ, పాలడుగు లక్ష్మణరావు, శనగన రాంబాబు, తాడేపల్లి శ్రీనివాస్, పీతల చిట్టబ్బాయి, పీతల సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన నాని



బుట్టాయగూడెం, ఆగస్టు 3, ప్రభాతవార్త : బుట్టాయగూడెం సొసైటీ అధ్యక్షుడిగా కలగర నాని నియమితులయ్యారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజును గురువారం నాని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట వైసీపీ సీనియర్ నాయకులు కరాటం జానకీరామ్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కరాటం కృష్ణ స్వరూప్, మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీ, వైస్ ఎంపీపీ గగులోతు మోహనరావు, అనుపోజు మురళీ తదితరులు ఉన్నారు.

# శ్రీనివాపురం రహదారిపై గుంతలు పూడ్చివేత



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం నుంచి శ్రీనివాసపురం వెళ్ళే రహదారి పలు చోట్ల గోతులమయంగా మారింది. దీంతో ఆయిల్ పామ్ కర్మాగారం వారి సహకారంతో గుంతలను గ్రావెల్తో పూడ్పించే పనులు గురువారం చేపట్టారు. ఈ పనులను శ్రీనివాసపురం సర్పంచ్ పోల్నాటి శ్రీనివాసరావు, ఎమ్పీటీసీ జుజ్జవరపు తాతారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు, ప్రజలకు ఎంతో ఉపయోగపడే ఈ రహదారి మరమ్మతులకు సహకరించిన ఆయిల్పామ్ యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ నాయకులు పోల్నాటి రాజా, సిర్రా రాజేష్, కృష్ణ, జుజ్జవరపు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిలో ఒకట్రెండు మొక్కలు పెంచాలి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ప్రతీ ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో ఒకట్రెండు మొక్కలు పెంచాలని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా పిలుపునిచ్చారు. గురువారం జంగారెడ్డిగూడెంలో వనహెూత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలీజా మాట్లాడుతూ మానవాళికి ప్రాణాధారమైన ఆక్సిజన్ను అందించడంలో మొక్కలు ఎంతగానో ఉ పకరిస్తాయన్నారు. పర్యావరణ సమతుల్యతలోనూ మొక్కల పాత్ర కీలకమన్నారు. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ పి.భవానీప్రసాద్, వైస్చైర్మన్ ముప్పిడి అంజి, పిపిఎన్.చంద్రరావు, అచ్చిరాజు, మానవత మూఇర్త, కాసర తులసీరెడ్డి, బత్తిన చిన్న, పార్థసారథి, గిరిబాబు, కిషోర్, ఉగ్గం ప్రసాద్, శ్రీనివాసపురం సర్పంచ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించిన జగనన్న సురక్ష - ఉంగుటూరు ఎమ్మెల్యే వాసుబాబు



**నిడమర్రు, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ప్రజాసమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలనే వినూత్న ఆలోచనతో సీఎం జగన్మోహన్రెడ్డి మానసపుత్రికగా ప్రారంభించినదే జగనన్న సురక్ష కార్యక్రమమని, ఇది రాష్ట్రంలో సరికొత్త చరిత్ర సృష్టించిందని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. గురువారం నిడమర్రు మండలం బువ్వనపల్లి క్యాంపు కార్యాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతీ పౌరుడిని ఆప్యాయంగా పలకరించి, ప్రతీ గడపకు స్వయంగా వెళ్ళి వారిని పలకరించి ప్రభుత్వ సేవలను అందుకోవడంలో వారికేమైనా సమస్యలున్నాయా ? అని అడిగి తెలుసుకుని వరిష్కరించడం జగనన్న సురక్ష ముఖ్యోద్దేశ్యమన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందకుండా ఉండకూడదన్న సదుద్దేశ్యంతో సీఎం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సంకల్పించి పూర్తి చేశారన్నారు. దీనికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సాగు చేస్తున్న ప్రతి రైతుకు ఎకరాకు పదివేల సాగు సహాయం రాష్ట్ర ప్రభుత్వం అందించాలి.



లింగపాలెం (చింతలపూడి ప్రభాకర్ ఆగస్టు 3....గు చేస్తున్న ప్రతి రైతుకు ఎకరాకు పదివేల సాగు సహాయం రాష్ట్ర ప్రభుత్వం అందించాలని కోరుతూ ఈనెల ఏడో తేదీన జరిగే విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జమలయ్య పిలుపునిచ్చారు ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రైతు సంఘం ఏలూరు జిల్లా సమావేశం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఎస్.కె కాలేశా అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల కారణంగా మన రాష్ట్రంలో ప్రతి రైతు 2.45 లక్షల రూపాయల రుణభారంతో ఉన్నారని దేశంలో ఆత్మహత్యలలో మన రాష్ట్రం మూడవ స్థానంలో ఉన్నదని వీరిలో అత్యధికులు పేద రైతులు కౌలు రైతులే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు ఆశాస్త్రీయంగా ఉన్నాయని కనీస మద్దతు ధరలకు కూడా రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోలేకపోతున్నారని డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను ప్రభుత్వాలు అటకెక్కించాయని రైతు సంఘాలు కోరుతున్నట్లు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేసేందుకు ప్రభుత్వాలు ఏమాత్రం సిద్ధంగా లేవని 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న వాగ్దానం అమలకు నోచుకోలేదని మరో ప్రక్క ప్రతి సంవత్సరం సాగు ఖర్చులు పెరుగుతూనే ఉన్నాయని ప్రజలందరికీ ఆహారాన్ని అందిస్తున్న రైతులను ఆదుకోవలసిన బాధ్యతను ప్రభుత్వాలు విమరిస్తున్నాయని పంట ఇత్పత్తుల నష్టపరిహారం మరియు బీమా పరిహారం సక్రమంగా రైతుకు అందడం లేదని ఫలితంగా రైతు రుణ భారంతో కృంగిపోతూ వ్యవసాయానికి దూరమవుతున్నాడని కౌలు రైతులు కూడా వ్యవసాయం చేయలేని దుస్థితి ఏర్పడిందని ఈ దశలో రైతులు కౌలు రైతులు అందరిని ఆదుకునేందుకు రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల ఏడో తేదీన విజయవాడలో మహాధర్నా చేపట్టామని దీనిని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి వి ప్రసాద్ మాట్లాడుతూ రైతు కౌలు రైతులు అన్ని రకాల పంట రుణాలను రెండు లక్షల రూపాయల వరకు మాఫీ చేయాలని కేరళ తరహా రుణ ఉపశమన చట్టం తేవాలని 50 సంవత్సరాలు పైబడిన రైతు కౌలు రైతులకు ప్రతినెల పదివేల రూపాయల పెన్షన్ అందించాలని ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన ఆహార పంటలకు 25 వేల రూపాయలు వాణిజ్య పంటలకు 50 వేల రూపాయలు ఉద్యానవన పంటలకు లక్ష చొప్పున ప్రతి ఎకరాకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దంతా కృష్ణ అధ్యక్షులు గన్ను వెంకటరావు ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు రాయ్ అంకుల్ లక్ష్మణరావు మామిళ్ళపల్లి వసంతరావు తాడిగడప మాణిక్యాలరావు జంగా రామచంద్రారెడ్డి ఎస్ కే జానీ తదితరులు పాల్గొన్నారు

# బైక్ ప్రమాద బాధితునికి రూ. 5000 ఆర్థిక సహాయం అందా చేసిన సొంగ రోషన్ కుమార్



లింగపాలెం ప్రభాత వార్త ఆగస్టు 3 : లింగపాలెం మండలం పాచ్చానగరం గ్రామంలోని శ్రీకాకొల్లు సంజీవరావు బైక్ అదుపు తప్పి కాలు ఫ్రాక్చర్ అయిన కారణంగా ఇంటికి పరిమితమైన ఆయనను చింతలపూడి నియోజకవర్గ టీడీపీ యువ నాయకులు సొంగా రోషన్ కుమార్ గారు ఆయనను పరామర్శించి 5000/ రూపాయలు నగదు ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో నాయకులు శాఖమూడి వెంకటేశ్వరరావు, తమ్ముడు మల్లయ్య సొంగా ఏసు,విస్సంపల్లి వర ప్రసాద్, మరిడి. ఉజూరు, సొంగా పండు, ఉప్పులూరి కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు

# బాల్య వివాహాలకు దూరంగా ఉండాలి



నిడమర్రు, ఆగస్టు 3, ప్రభాతవార్త : చిన్నతనంలోనే వివాహాలు చేసుకోవడం వల్ల ఆరోగ్యం పాడవుతుందని, బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని సచివాలయ శాఖ సామాజిక ప్రవర్తన మార్పు సమాచార విభాగం జిల్లా కోఆర్డినేటర్ టిఎన్.స్నేహన్ అన్నారు. గురువారం మండల ంలోని చిననిండ్రకొలను గ్రామసచివాలయాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులకు రక్తహీనత - బాలల వివాహాలు నిర్మూలన' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యుక్తవయస్సు వచ్చిన బాలికలకు తరచూ హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలతో బాలలకు ఆహారం వండి పెట్టాలని సూచించారు. హెచ్ఎం రామకృష్ణారనావు, సచివాలయ వెల్ఫేర్ కార్యదర్శి గణేష్, మహిళా సంరక్షణ కార్యదర్శి నందిని, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అనూష, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లయన్స్ సామాజిక సేవలు అభినందనీయం



నిడమర్రు, ఆగస్టు 3, ప్రభాతవార్త : లయన్స్ క్లబ్ అందిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఆర్డీవో దాసిరాజు అన్నారు. మంగళవారం గణపవరం లయన్స్ క్లబ్ భవనంలో 2023-24 సంవత్సరానికి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్వసం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్డీవో దాసిరాజు మాట్లాడారు. అనంతరం నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ ఈపూరి సత్యనారాయణ, సీహెచ్.కృష్ణంరాజు, కాకర్ల వేణుబాబు, దాట్ల రామరాజు, కాళ్లకూరి సత్యనారాయణమూర్తి, వెల్లంకి నరేష్, కాకర్ల వినాయక్, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి కావాలి..

## ఎంఎల్ఏ గ్రంధి శ్రీనివాస్



భీమవరం ఆగస్టు 3 ప్రభాతవార్త :పట్టణంలో నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని నూతనంగా మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఎం శ్యామలను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆదేశించారు. విజయవాడ నుండి బదిలీపై భీమవరం మున్సిపాలిటీకి వచ్చిన కమిషనర్ ఎం శ్యామల గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తశుద్ధితో బాధ్యతలు నిర్వర్తించి పట్టణాన్ని మరింత సుంద్రీకరణగా తయారు చేయాలని ఆయన ఆదేశించారు.

# మహిళా సాధికారితచంద్రబాబు కే సాధ్యమవుతుంది



ఉండి ఆగస్టు 3.ప్రభాతవార్త : రాష్ట్రంలో మహిళా సాధికారిత చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కన్నెగంటి రూత్కళ ,మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు వాత్సవాయి సుజాత అన్నారు .మండల పరిధిలోని కోలమూరు గ్రామంలో మహిళా శక్తి కార్యక్రమం గురువారం నిర్వహించారు .తెలుగు మహిళలు ఇంటింటికి తిరిగి చంద్రబాబు రాజమండ్రిలో ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో పత్రాలను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా రూత్ కళ సుజాత మాట్లాడుతూ మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చే పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. మహిళా సాధికారత ఒక చంద్రబాబు తోనే సాధ్యమవుతుందని తెలిపారు.గ్రామంలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ,అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు బాలకృష్ణం రాజు,మాజీ మండల అధ్యక్షుడు జుత్తిగ శ్రీనివాస్ ,ఆరేడు గ్రామపంచాయతీ అధ్యక్షుడు గొట్టం బావి ,ఉప్పులూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు లోకం సుబ్బారావు ,కాగిత బుజ్జి ,గంధం బుజ్జి ,నాగరాజు, పేచర్ల దేవన్ రాజు ,హరి నాయుడు ,తదితరులు పాల్గొన్నారు .

### బిఆర్ఎస్ అంటే భారత రైతు సమితి

# మళ్లీ రుజువైంది

### కెసిఆర్ సంకల్ప బలానికి ఇది నిలువెత్తు నిదర్శనం

### ట్విట్టర్‌లో మంత్రి కె.తారకరామారావు

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అంటే భారత రైతు సమితి అని మరోసారి రుజువైందని పురపాలక, ఐటి శాఖల మంత్రి కె.తారకరామారావు అన్నారు. రాష్ట్రంలో రైతు రుణమాఫీ ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలని సిఎం కెసిఆర్ ఇచ్చిన నేపథ్యంలో హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. జై కిసాన్ అనేది మాకు కేవలం నినాదం కాదని, మా ప్రభుత్వ విధానమని మరోసారి తేలిపోయిందన్నారు. కేంద్ర అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం తగ్గినా, కేంద్రంలోని బిజెపి సర్కారు అడుగడుగునా ఆర్థిక ఇబ్బందులు సృష్టించినా, రైతు రుణమాఫీని సంపూర్ణయంగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్ప బలానికి ఇది నిలువెత్తు నిదర్శనం అన్నారు. రైతు సంక్షేమంలో తొమ్మిదేళ్ల తెలంగాణ ప్రస్తానం దేశ చరిత్రంలో ఒక సువర్ణ అధ్యాయం అన్నారు. రైతుకు రక్షణ కవచంగా అమలు చేసిన ప్రతి పథకం, వ్యవసాయ రంగం చరిత్రపై చెరగని సంతకం అన్నారు. దేశవ్యాప్తంగా వ్యవసాయం అంటే సంక్షోభం కాదని, ఒక్క తెలంగాణలోనే వ్యవసాయం అంటే సంతోషం అంటూ మంత్రి ట్వీట్ చేశారు.



## అసెంబ్లీ ముట్టడించిన యూత్ కాంగ్రెస్

### నిరుద్యోగభృతి ఇవ్వని సిఎంకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్తాం

### యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించడగో పాటు ఉద్యోగాల భర్తీ చేయకపోతే వచ్చే ఎన్నికలలో సిఎం కెసిఆర్ బుద్ధి చెప్తామని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి అన్నారు. బుధవారం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో యూత్ కాంగ్రెస్ నేతలు అసెంబ్లీ ముట్టడించేందుకు ప్రయత్నించారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి ఆధ్వర్యంలో నేతలు అసెంబ్లీ ముట్టడించేందుకు ప్రయత్నించారు. ఈక్రమంలో పోలీ సులకు, యూత్ కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో పోలీసులు యూత్‌కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకునే క్రమం లో చాలామంది నేతలు కిందపడిపోయారు. ఈన క్రమంలో శివ సేనారెడ్డితో నగర అధ్యక్షులు మోతె రోహిత్‌లను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి మాట్లాడుతూ నిరు ద్యోగ భృతి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి మరిచిపోయారని, మళ్లీ ఎన్నికలు వచ్చాయన్నారు. ఇప్పటికైనా బకాయి సొమ్ముతోపాటు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇస్తాం

### డెక్కన్ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి మంత్రి కెటిఆర్ హామీ

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** జర్నలిస్టులకు ఇంటిస్థలాలు ఇస్తామని ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మంత్రి కె.తారకరామారావు హామీ ఇచ్చారు. ఈ అంశం ముఖ్యమంత్రి పరిశీలనలో ఉందన్నారు. అసెంబ్లీలో గురువారం మంత్రి కెటిఆర్‌ను డెక్కన్ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ (డిజెహెచ్ ఎస్) అధ్యక్షుడు బొల్లోజు రవి, ఉపాధ్యక్షుడు మరిపాల శ్రీనివాస్, డైరెక్టర్లు దేగా కుమార్, ప్రతాప్‌రెడ్డి, దండా రామకృష్ణ, సలహాదారులు విక్రంరెడ్డి, సభ్యులు వేములపల్లి రాజు, పోలంపల్లి ఆంజనేయులు కలిశారు. ఈ సందర్భంగా వారు తమకు ఇంటి స్థలాలు కేటాయించాలని కెటిఆర్‌కు వినతిపత్రం అందజేశారు. మంత్రి కెటిఆర్ డిజెహెచ్ఎస్ గురించి అడిగి తెలు సుకున్నారు. రాష్ట్రంలో ఏర్పడిన తొలి జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ డిజె హెచ్ఎస్ అని ప్రతినిధులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కాగా జర్నలిస్టుల ఇంటి స్థలాల విషయంపై సిఎం కెసిఆర్‌తో మాట్లాడుతానని కెటిఆర్ పేర్కొన్నారు.

## దొరకు ఎన్నికల ముందే హామీలు యాదికొస్తాయి

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** దేశంలో ముఖ్యమంత్రులు ప్రమాణ స్వీకారం తరువాత హామీలు నెరవేరిస్తే దొరకు మాత్ర ఎన్నికల ముందే హామీలు యాదికొస్తాయని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈమేరకు ట్వీట్ చేశారు. నాలుగేండ్లు గడీల్లో కుంభకర్ణుడిలా మొద్దునిద్రపోయిన ముఖ్యమంత్రి, ఓట్ల కోసం అటక మీద దాచిన మేనిఫెస్టో తిరగేస్తున్నారన్నారు. ఇప్పుడు మళ్లీ రైతులను ఓట్లు అడిగే ముఖం లేక రుణమాఫీ చేస్తానని నక్క వినయం ప్రదర్శిస్తున్నారన్నారు. అమలు చేసేందుకు చిల్లిగవ్వలేని పరిస్థితి ఉందన్నారు. బిఆర్ఎస్ బందిపోట్లకు నాలుగున్నరేళ్లుగా తెలంగాణ సొమ్మంతా దోచుకోవడం, దాచుకోవడానికి సరిపోయిందన్నారు. ఇక మేనిఫెస్టోలో హామీలు నెరవేర్చడానికి డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయన్నారు. అందుకే రుణామాఫీకి డబ్బులు లేక నవంబరులో చేయాల్సిన మద్యం టెండర్లను మూన్నెళ్ల ముందే ముంగటేసుకున్నారన్నారు. జనాలకు మద్యం తాగిస్తాడటం, వచ్చిన సొమ్ముంతో రుణమాఫీ చేస్తాడట అంటూ ప్రశ్నించారు. మద్యం తాగించి, మహిళల మంగళసూత్రాలు తెంపి, జనాలకు మద్యానికి బానిస చేసి ఓట్లు దండుకుంటున్నాడన్నారు. నిధుల కొరత లేదని ఇన్నాళ్లు గప్పాలు కొట్టిన దొరకు రుణమాఫీ చేయడానికి కరోనా అడ్డుతగిలిందంట అన్నారు. అరచేతిలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు, నిరుద్యోగ భృతి, ముస్లింలకు రిజర్వేషన్లు, చట్ట సభల్లో బిసిలకు 33శాతం రిజర్వేషన్లు, మహిలలకు 33శాతం రిజర్వేషన్లు, దళిత బంధు, మైనారీస్ట బంధు, బిసి బందు, ఎన్నికల ముందే రెండు దఫాల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.

# అనాథలకు అండగా కెసిఆర్ సర్కార్

### పలు సిఫార్సులపై చర్చించిన మంత్రివర్గ ఉపసంఘం

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** తెలంగాణలోని అనాథలకు కేసీఆర్ సర్కార్ అండగా ఉండాలని నిర్ణయించింది. అనాథ పిల్లల సంరక్షణ బాధ్యను ప్రభుత్వం తీసుకోవాలని నిర్ణయించింది. వారికి 21 ఏళ్లు వచ్చేంత వరకూ ప్రభుత్వమే బాధ్యత తీసుకోనుంది. అనాథల సంరక్షణపై ప్రస్తుతం ఉన్న వేర్వేరు ఉత్తర్వులను ఒకే విధానం కిందకు తీసుకువచ్చేందుకు, వారి సంక్షేమానికి అవసరమైన నిర్ణయాలు తీసుకునేందుకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటైంది. ఈ మేరకు దీనికి సంబంధించి కల్వకుంట్ల తారకరామారావు, సత్యవతిరాథోడ్, ఇంద్రకరణ్‌రెడ్డి, టి శ్రీనివాసయాదవ్, జగదీశ్‌రెడ్డి, ఎ దయాకర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, సబితాఇంద్రారెడ్డి నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం గురువారం హైదరాబాద్‌లో భేటీ అయింది. సంఘం ప్రభుత్వానికి పలు సిఫార్సులు చేసింది. అనాథ పిల్లల చదువుకు పూర్తి సహకారం అందించడంతో పాటు, వారిని వివాహం చేసుకుని కుటుంబ పరంగా స్థిరపడేందుకు అవసమైన సహాయం అందించాలని సూచించింది. అలాగే అనాథ బాలలకు బిసి ఏ కేటగిరి కింద ధృవీకరణ పత్రాల జారీని మరింత సులభతరం చేయడం, గురుకులాల్లో మూడు శాతం రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేయడం, ఆనంద నిలయాలు, బాల సదనాలను ఒకే పరిపాలన కిందకు తీసుకువచ్చి వాటిని బలోపేతం చేయడం, విక్టోరియా మెమోరియల్ హోంలో 10వ తరగతి వరకూ చదువుకునే అవకాశాలు కల్పించడం, ఈ విద్యాలయాలను కేజీ టు పీజీ విద్యా కేంద్రంగా అప్‌గ్రేడ్ చేయడం, ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయలు కల్పించడం వంటి పలు సిఫార్సులు చేసింది. దీనిపై ఇటీవల సీఎం కేసీఆర్ అధ్యక్షతన మంత్రివర్గ సమావేశంలో చర్చించారు, ఈ నివేదికలో మరిన్ని అంశాలను చేర్చాలని సీఎం సూచించారు. అలగే ప్రతీ జిల్లాలో ప్రత్యేకంగా అనాథ నిలయాలు ఏర్పాటు చేయడం వంటి కొన్ని సూచనలు రావడం వీటిపై మంత్రివర్గ ఉప సంఘం చర్చించింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి దివ్య తదితరులు పాల్గొన్నారు.

# అవయవదానంతో మరొకరికి పునర్జన్మ ఇవ్వొచ్చు

- ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హారీశ్‌రావు
- అవయవదాతల కుటుంబీకులకు ఘనసత్కారం చేసిన మంత్రులు హారీశ్‌రావు, శ్రీనివాసయాదవ్, మహమూద్‌అలీ

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 3, ప్రభాతవార్త :** బ్రెయిన్‌డెత్ వ్యక్తి మరణించాక వ్యర్థంగా ప్రకృతిలో కలిసిపోయేదానికంటే అవయవదానంతో మరణించినా మరొకరికి పునర్జన్మ ప్రసాదించి కాపాడి మరోరూపంలో జీవించవచ్చునని ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు అన్నారు. సమాజంలో మారుతున్న ఆహార అలవాట్లు, జీవనశైలితో చాలా ఇబ్బందులు వస్తున్నాయని, ప్రజలు అనునిత్యం వ్యాయామం, యోగా, ప్రాణామాయం లాంటివి చేయడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, ముఖ్యంగా బిపి, షుగర్ వచ్చినవాళ్లు క్రమంతప్పకుండా ప్రతిరోజూ డాక్టర్లు సూచించిన మందులనువాడి ఆరోగ్యాన్ని కాపాడుకోగలిగితే అవయవాల వైఫల్యం నుండి అధిగమించవచ్చని, మద్య, ధూమపానం వల్ల కూడా లివర్ దెబ్బతిని ప్రమాదకర క్యాన్సర్ వ్యాధికికు దారితీస్తోందని, నిర్లక్ష్యం చేస్తే కిడ్నీలు, లివర్ వైఫల్యాలపై ప్రభావం కనబడుతుందని, ప్రజలంతా తమచేతిలోనే ఉన్న ఆరోగ్యరక్షణ చర్యలు పాటిస్తే తీవ్రమైన జబ్బుల నుండి దూరంగా ఉండే అవకాశముంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జీవన్‌దాన్ ఆధ్వర్యంలో 13వ జాతీయ అవయవదాన దినోత్సవం శుక్రవారం ఉదయం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖల మంత్రి తన్నీరు హారీష్‌రావు గౌరవ అతిథులు మహ్మద్ మహ్మూద్‌అలీ, తలసాని శ్రీనివాసయాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, ఎం.ఎస్. ప్రభాకర్‌రావు, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఆత్మీయ అతిథులు డా. ఎన్.బీరప్ప, డా. కె.రమేష్‌రెడ్డి, డా. బి.నాగేందర్, డా. ఎం.రాజారావు తదితరులతో కలిసి అవయవదానం చేసిన కుటుంబాలను ఘనంగా సత్కరించి జ్ఞాపిక, ప్రశంసాపత్రాలను అందజేసి ప్రసంగించారు.

మనిషి పుట్టుక, చావు మనచేతిలో ఉండదని, కాని మూఢనమ్మకాలతో అవయవదానం చేయకూడదన్న ఆలోచనలు చేస్తున్నారని, ఒక బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి నుండి సేకరించే గుండె, కాలేయం, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, పాంక్రియాస్, చర్మం, కార్నియా, ఎముక కణజాలం, గుండె కవాటాలు, రక్తనాళాలను అవసరమైన 8మంది రోగులకు ప్రాణదానంచేసి పునర్జన్మ ప్రసాదించే అవకాశముందని, ఆ మనిషి మరణించాక కూడా ఈలోకంలో జన్మించడానికి, చనిపోయినా మనం దానం చేసిన అవయవాలు మరొకరిలో పనిచేస్తూనే ఉంటూ మరొకరూపంలో జీవించే అవకాశముందంటే కూడా కేవలం అవయవదానం వల్లనేనని, అవయవదానమనేది ఎంతో దుఖ సమయంలో తీసుకునే చాలా గొప్ప నిర్ణయమని, తెలంగాణ రాష్ట్రంలో అవయవదానం చేసిన వందలాదిమందిని ఈరోజు సత్కారం పొందుతున్న వందలాదిమందిని చూసి ప్రతీఒక్కరూ స్ఫూర్తినిపొంది ప్రతిఒక్కరూ అవయవదానంతో ముందుకురావాలని, దేశంలో తెలంగాణ రాష్ట్రం అవయవదానం, అవయవమార్పిడి ప్రక్రియను ఆన్‌లైన్‌లో పోర్టల్‌ను ప్రారంభించి పారదర్శకంగా నిర్వహిస్తూ మొదటిస్థానంలో ఉండి మార్గదర్శకంగా ఉన్నా ఇంకా ముందుకుపోదామని మనవిచేస్తూ అవయవదానంలో భాగస్వాములు కావాలని మంత్రి తన్నీరు హరీష్‌రావు పిలుపు నిచ్చారు. అనంతరం వైద్యశాఖాధికారులు ఆయా గణాంకాలను విశదీకరించారు.




అవయవదాన కుటుంబీకులను సన్మానిస్తున్న మంత్రులు హారీశ్‌రావు, మహమూద్‌అలీ, శ్రీనివాసయాదవ్, వైద్యశాఖాధికారులు

# విద్యుత్ బకాయిల స్టే పొడింపుపై కోర్టులో పిటిషన్‌కు తెలంగాణ నిర్ణయం

### ఆంధ్రప్రదేశ్ తమకే చెల్లించాలంటున్న డిస్కంలు

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌కు విద్యుత్ బకాయిల చెల్లింపు విషయమై స్టే ముగియడంతో దాని పొడిగింపు కోసం తెలంగాణ ప్రభుత్వం అన్వేషణ చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యుత్ బకాయిల రికవరీపై స్టే విధింపునకు సంబంధించి మధ్యంతర ఉత్తర్వులను పొడిగించే విషయమై న్యాయ శాఖతో తెలంగాణ సర్కార్ సంప్రదింపులు జరుపుతోంది. విద్యుత్ బకాయిలకు సంబంధించి కోర్టులో కేసు అనేక సందర్భాల్లో జాబితా చేయబడింది. కానీ విచారణకు రాలేదు. ఈ నేపథ్యంలో స్టే పొగించాలని కోరుతూ పిటీషన్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌కు విద్యుత్ బకాయిల నిమిత్తం 6 వేల కోట్ల రూపాయల వరకూ తెలంగాణ చెల్లించాల్సి ఉందని, దీనిని కేంద్ర పన్నుల వాటా కింద రాష్ట్రానికి విడుదల చేసే నిధుల్లో కోత పెట్టి వాటిని జమ చేసే విషయమై రిజర్వ్ బ్యాంక్, న్యాయ, ఆర్థిక శాఖలతో చర్చిస్తున్నట్లు విద్యుత్ బకాయిల విషయమై మంగళవారం రాజ్యసభలో కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్కే సింగ్ స్పష్టం చేశారు. అంతేకాకుండా విద్యుత్ బాకాయిలు చెల్లింపు విషయమై తెలంగాణ ప్రభుత్వం కోర్టు నుండి స్టే తెచ్చుకోగా, దాని గడువు కూడా ముగిసిందని కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యల నేపథ్యంతో తెలంగాణ ప్రభుత్వం స్టే పొడింపు విషయమై జరుగుతున్న పరిణామాలకు ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 ప్రకారం తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు ఆంధ్రప్రదేశ్‌కు చెల్లించాల్సి ఉందనేదానిపై వివాదం నడుస్తోంది. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పంపిణీ సంస్థలు 2014 జూన్ 2 నుండి 2017 జూన్ 10వ తేదీ రకూ విద్యుత్ సరఫరా చేయగా, దీనికి సంబంధించి 3,441.78 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందని, అది 2022 జూలై 31 నాటికి ఆలస్య రుసుం కింద మరో 3,315 కోట్ల రూపాయలు మొత్తంగా 6 వేల కోట్ల రూపాయలకు పైగా చెల్లించాలని కేంద్రం ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు 12,900 కోట్ల రూపాయలు మేర బకాయిలు రావాల్సి ఉందని వాదిస్తోంది. విద్యుత్‌తో పాటు, బకాయిలు, పిపిఎలలోనూ తెలంగాణకు నష్టమే చేసిందని అంటోంది. విద్యుత్ బకాయిలు 6 వేల కోట్ల రూపాలు పోను ఇంకా తమకు 5 వేల కోట్ల రూపాయలకు పైగా ఆంధ్రప్రదేశ్ నుండి తమకు రావాల్సి ఉందని తెలంగాణ ప్రభుత్వం అంటోంది. విద్యుత్ బకాయిలపై లెక్కలు క్లియర్ చేసుకుందామని ఆంధ్రప్రదేశ్‌కు లేఖలు రాసినా స్పందించడం లేదని చెబుతోంది.

### నిరుద్యోగ బ్రాహ్మణ యువతీయువకులకు

## ఉపాధికల్పనా నైపుణ్య శిక్షణ

### తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 3, ప్రభాతవార్త :** జిహెచ్ఎంసి పరిధిలో నివాసముంటున్న పేద బ్రాహ్మణ కుటుంబ నేపథ్యం కలిగి కనీసం పదవ తరగతి పాసైన 18 నుండి 24 సంవత్సరాల వయస్సు కలిగిన నిరుద్యోగులైన బ్రాహ్మణ యువతి యువకులకు తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) సంస్థలో (ఉపాధి కల్పనా నైపుణ్య) శిక్షణిచ్చి, వారిని జిహెచ్ఎంసి పరిధిలోనున్న పేరొందిన రిటైల్ సంస్థలో ఉపాధి కల్పించుటకు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఒక కార్యక్రమ ప్రణాళిక రూపొందించినట్లు పరిషత్తు కార్యనిర్వహణాధికారి యు.రఘురాం మీడియాకు తెలిపారు. దీనిని సంబంధించి జిహెచ్ఎంసి పరిధిలో నివాసం ఉంటున్న బ్రాహ్మణ యువతియువకులు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు వెబ్‌సైట్ హెచ్‌టిటిపి://బ్రాహ్మిణ్‌పరిషత్.తెలంగాణ.జీఓవి.ఇన్ ను సందర్శించి అందులో పొందుపరిచిన దరఖాస్తును పూర్తిచేసి, పదవ తరగతి పాస్ సర్టిఫికెట్‌ను జతపరుస్తూ ఈ నెల 18వ తేదీ శుక్రవారం లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గడువు తేదీలోగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పై అర్హతలు కలిగివున్న వారిని మౌకిక ఇంటర్వ్యూకు పిలవడం జరుగుతుందని, మౌకిక ఇంటర్వ్యూలు ఆగస్టు 23వ తేదీ బుధవారం నుండి బొగ్గులకుంటలో ఉన్న రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ కార్యాలయం ధార్మికభవన్‌లో 3వ అంతస్తులో ఉన్న బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు కార్యాలయంలో జరుపబడతాయన్నారు. అర్హులుగా ఎంపికైన బ్రాహ్మణ యువతియువకులకు టాస్క్ నందు మూడురోజుల ఉచిత మౌకిక శిక్షణ ఇచ్చి ఈ నెల 28 సోమవారం నుండి రిటైల్ సంస్థలో ఉపాధి కల్పించబడుతుందని తెలిపారు. ఉద్యోగంలో అంతర్భాగంగా వారికి మూడువారాలపాటు ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వబడుతుందని చెప్పారు.

# రేషన్ డీలర్ల సంక్షేమానికి ప్రభుత్వ కృషి

### మానవతా దృక్పథంతో రూ.900లకు పెంచిన కమీషన్

### సిఎం దృష్టికి సమస్యలను తీసుకెళ్తా: మంత్రి గంగుల కమలాకర్



గురువారం సచివాలయంలో మంత్రి గంగుల కమలాకర్‌తో భేటీ అయిన రాష్ట్ర డీలర్ల సంఘాల జెఎసి ప్రతినిధులు

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ ప్రభుత్వ నిర్విరామంగా పనిచేస్తుందని, రేషన్ డీలర్ల సంక్షేమంలో సైతం తీవ్ర కృషి చేస్తున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం సచివాలయంలో చీఫ్ విప్ ధాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, రేషన్ డీలర్ల గౌరవ అధ్యక్షులు దేవేందర్‌రెడ్డితో కలిసి రాష్ట్ర డీలర్ల సంఘాల జెఎసి ప్రతినిధులు భేటి అయ్యారు. 2014కు ముందు కేవలం క్వింటాలుకు రూ.200 మాత్రమే ఉన్న కమిషన్‌ను ముఖ్యమంత్రి కెసిఆర్ మానవతాదృక్పథంతో రూ.900లకు పెంచడంతో పాటు అనేక సంక్షేమ చర్యలు తీసుకున్నారన్నారు. ఈ సందర్భంగా డీలర్ల సంఘం ప్రతినిధులు మంత్రి దృష్టికి పలు సమస్యలను తీసుకుని వచ్చారు. రేషన్ పోర్టబులిటీ ఇతరత్రా కారణాలతో గ్రామీణ ప్రాంతాల్లోని రేషన్ డీలర్లు గణనీయంగా ఆదాయం కోల్పోయారని, వారికి గౌరవ ప్రదమైన కమిషన్ వచ్చేలా చేయాలన్నారు. దీంతో గ్రామీణ, మున్సిపల్, కార్పోరేషన్ పరిధుల్లో రేషన్ డీలర్లకు సమన్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. రేషన్ డీలర్ల సమస్యలపై కులకషంగా చర్చించి వారి అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్తానని ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ వారికి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు కమిషనర్‌న అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

## రైతులకు అసలు, వడ్డీ రుణమాఫీ చేయాలి

### టిపిసిసి అధికార ప్రతినిధి భవానీరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులకు అసలు, వడ్డీతో కలిసి మొత్తం రుణమాఫీ చేయాలని టిపిసిసి అధికార ప్రతినిధి భవానిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం గురువారం నుంచి రైతులకు రుణమాఫీ చేస్తున్నామని ఆర్భాటంగా ప్రకటన చేశారన్నారు. కానీ టిఆర్ఎస్ ప్రభుత్వం 2018 మేనిఫెస్టోలో రైతులకు ఒక లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని ప్రకటించిందన్నారు. ప్రభుత్వం ఇప్పుడు ప్రతి లెక్క తీసి 2018లో లక్ష రూపాయలు ఉన్న రైతులందరికి ఎంత మొత్తం ఉన్నా వడ్డీతో కలిసి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.



కేంద్రమంత్రి రేణుకాసింగ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ తదితరులు

## వాల్మీకి, బోయలను ఎస్టీలో చేర్చండి

### కేంద్రమంత్రి రేణుకాసింగ్‌కు డికె అరుణ వినతి

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** వాల్మీకి, బోయలను ఎస్టీలలో చేర్చాలని కోరుతూ కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయమంత్రి రేణుకాసింగ్‌కు బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, పాలమూరు పార్లమెంటు కన్వీనర్ పవన్‌కుమార్‌తో కలిసి వినతి పత్రం అందించారు. గురువారం ఢిల్లీలోని కార్యాలయంలో రాష్ట్ర వాల్మీకి ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు సైత్ణం కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. వాల్మీకి నాయకులు తమ సమస్యలను కేంద్రమంత్రికి వివరించారు. సానుకూలంగా సమస్యలు విన్న కేంద్ర మంత్రి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. మంత్రి స్పందించిన తీరుపై వాల్మీకి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు రామాంజనేయులు, రాములు, బాల మనమ్మ, కృష్ణవేని, దేవదాసు, రాములు, నాగరాజు, నల్లారెడ్డిలు ఉన్నారు.

# జిల్లా పరిషత్‌లలో కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలి

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వివిధ జిల్లా పరిషత్‌లలో కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలని పలువురు అభ్యర్థులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశానికి వందకుపైగా అభ్యర్థులు హాజరై తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని ప్లకార్డుల ప్రదర్శించారు. ఈసందర్భంగా అభ్యర్థులు సబిత, రాహుల్‌రెడ్డి, సుశీల్,నాగమణి తదతరులు మాట్లాడుతూ జిల్లాపరిషత్‌లలో కారుణ్య నియామకాలు గత ఏనిమిదేళ్లుగా భర్తీ చేయడం చేయకపోవడం వల్ల కుటుంబ పెద్దలను కోల్పోయిన తమకు కుటుంబపోషణ, ఆర్థిక సమస్యలు, పిల్లల చదువులకు డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు

. సిపిఎస్ అభ్యర్థులకు కనీసం పెన్షన్ కూడా లేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. దీంతో నియామకాలు చేపట్టాలని పలుమార్లు జిల్లా పరిషత్ అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లామని అయినా ఎటువంటి ఫలితం లేదన్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం పెండింగ్‌లో ఉనన కారుణ్య నియామకాల కొరకు గతనెల 20న జీవో 79 ద్వారా సూపర్ న్యూమర్‌క్రింద 1266 పోస్టులను మంజూరు చేశారని దీంతో తాము కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లగా ఇవి మీకు వర్తించవని..జిల్లాపరిషత్ లోకల్ బాడీస్ పరిధిలోకి వస్తాయని తెలిపారన్నారు.అలాగే అయితే విఆర్‌వో,విఆర్‌ఏలను జిల్లా పరిషత్‌లోని ఖాళీల్లో సర్దుబాటు చేయడం వల్ల తమకు తీవ్ర అన్యాయం జరుగు తుందన్నారు. కావున సిఎం కెసిఆర్ స్పం దించి జిల్లా పరిషత్‌లో ఉన్న పోస్టులను తమకు ఇచ్చి న్యాయం విజ్ఞప్తి చేశారు.



# మెగాస్టార్ తో స్క్రీన్ పంచుకోవటమే ఒక అదృష్టం

**మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ అవైటెడ్ మెగామాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భోళాశంకర్.. స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రంలో తమన్నా, కీర్తిసురేష్, సుశాంత్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. రామబ్రహ్మం సుంకర ఈభారీ బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఆగస్టు 11న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో సుశాంత్ మీడియాతో మాట్లాడారు.**



**సెకండ్ ఇన్నింగ్స్ చాలా జోరుగా ఉన్నట్టుగా ఉంది?**

నేను ఇన్నింగ్స్ అలా ఏం అనుకోలేదు.. నేను మామూలుగా ఆడేది టెస్ట్ మ్యాచ్( నవ్వుతూ).. ఏదీ ప్లాన్ చేసింది కాదు.. హీరో, గెస్ట్‌రోల్, సపోర్టింగ్ రోల్ ఇలా అన్నీ నాకు నచ్చిన పాత్రలు చేస్తున్నాను.. అల వైకుంఠపురములో బన్నీత్రివిక్రమ్ గారితో పనిచేశాను.. చాలా కొత్తగా చూపించారు.. చాలా నేర్చుకున్నాను. అలాగే రావణాసురలో కూడ డిఫరెంట్‌గా చేస్తున్నాను. భోళాశంకర్ విషయానికొస్తే.. చిరంజీవిగారితో పనిచేయాలనే ఆలోచనే చాలా ఎక్సయిటింగ్ నాకు. చిన్నప్పటి నుంచి చిరంజీవి గారి సినిమాలు చూస్తు ఆయనకు అభిమాలుగా పెరిగాం.. చిన్నప్పటి నుంచి ఆయన డ్యాన్స్ అంటే పిచ్చి.. చిన్నపుడు ఆయన సాంగ్ షూటింగ్‌కు రెండుమూడు సార్లు వెళ్లాను. ఆయన డ్యాన్సులు చూస్తూ ప్రాక్టీసున చేసేవాడిని.. మెహర్ రమేష్‌గారు ఫోన్‌చేసి ఈ సినిమా గురించి చెప్పారు.చాలా నచ్చింది. అందులోనూ ఒక సాంగ్ కూడ ఉంటుందని చెప్పారు.. మెగాస్టార్ తో స్క్రీన్ పంచుకోవటమే ఒక అదృష్టం.. ఆయనతో డ్యాన్స్ చేసే అవకాశం ఎంతమందికి వస్తుంది.. అందుకే మెహర్ రమేష్‌గారు చెప్పినపుడే చిరంజీవిగారితో డ్యాన్స్ స్టెప్పులు ఉండాలనీ ఆయన దగ్గ మాట తీసుకున్నారు..సినిమా కోసం చాలా ఎక్సయిటెడ్‌గా ఉన్నాను.

**ఇందులో మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**

ఇది చిరంజీవిగారు, కీర్తిసురేష్.. బ్రదర్ సిస్టర్ సెంటిమెంట్ ప్రధానంగా ఉండే మూవీ.. ఇందులో నాది క్యామియో రోల్.. నా పాత్ర చాలా చార్మింగ్‌గా ఉంటుంది. చిరంజీవిగారు కీర్తి సురేష్, తమన్నాతో నాకు కీలకసన్నివేశాలు ఉంటాయి.. ఈసినిమా షూటింగ్ ను చాలా ఎంజాయ్ చేశాను.. నా మొదటి సినిమా హీరోయిన్ తమన్నా భోళాలో మాత్రం బ్రదర్ సిస్టర్‌గా చేశాం.. కీర్తి సురేష్ గారితో సీన్స్ చేస్తున్నపుడు కూడ చాలా ఇంట్రెస్టింగ్‌గా అన్పించింది.. చిరంజీవిగారితో సీన్స్ చేస్తున్నపుడు మాత్రం చాలా ఎక్సయిట్‌మెంట్ అన్పించింది.. ఆయనలోని ప్రత్యేకత ఏంటంటే.. అందరితో సరదాగా ఉంటూ జోక్స్ వేస్తూ అందరినీ కంఫర్ట్‌జోన్‌లో ఉంచుతారు.. ఇందులో ఆయ న టాక్సీ డ్రైవర్‌గా ఉండగా, ఒక సీన్ చేశాం . అందులో నేను ప్యాసింజర్‌ని ఆయన డోర్ తీస్తుంటే నాకు ఏదోలా అన్పించింది.. నేనే డోర్ తీసి బయటికి వస్తుంటే.. 'ఇందులో నీ గౌవరం కన్పించింది. నేనే తీయాలి.. అని చాలా వివరంగా చెప్పారు.. అంత ఫ్రీడమ్ ఇచ్చిన తర్వాత నేను ఒక కంఫర్ట్‌ఫుల్ జోన్‌లోకి వచ్చాను.. అలాగే చివరల్లో పాట షూటింగ్‌ని ఎంజాయ్ చేశాను.

**మెగాస్టార్‌తో సాంగ్‌షూటింగ్ అన్నపుడు మీ పరిస్థితి ఏంటి?**

శేఖర్ మాస్టర్‌కి ఫోన్ చేశాను (నవ్వుతూ).. నిజానికి నేను డ్యాన్స్ సాంగ్ చేసి చాలా రోజులైంది.. నా బాడీ యూజ్ కోసం శేఖర్ మాస్టర్ టీంతో రెండు గంటలు ప్రాక్టీస్ చేశాను. సెట్స్‌లోకి వెళ్లిన తర్వాత కూడ ప్రాక్టీస్ చేస్తున్నారు. చిరంజీవిగారు మాత్రం కూర్చొని మైండ్‌లో ప్రాక్టీస్ చేసేస్తు న్నారు. తమన్నా కీర్తి కూడ మంచి డ్యాన్సర్లు.. నలుగురం ఫ్రేమ్‌లో ఉన్నపుడు నా మూలంగా స్టెప్ మార్చకూడదు.. కదా. అందుకే ప్రతి స్టెప్‌ని చాలా జాగ్రత్తగా ప్రాక్టీస్ చేసుకుని చేశాను.. సాంగ్ చాలా బాగా వచ్చింది.. కలర్‌ఫుల్‌గా ఉంది.. సినిమాలో ఈ పాట ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది.

**ఇంట్లో వాళ్ల రియాక్షన్ ఏంటి? చిన్నమామయ్య ఏమన్నారు?**

చిరంజీవిగారి సినిమాలో చేస్తున్నానని చిన్నమామయ్యతో చెప్పాను. చాలా హ్యాపీగా ఫీలయ్యారు.. ముఖ్యంగా డ్యాన్స్ సాంగ్ గురించి చెప్పినపుడు చాలా ఆనందంగా ఫీలయ్యాను..

**కీర్తిసురేష్‌తో పెయిర్‌గా చేయటం ఎలా అన్పించింది?**

కీర్తి అద్భుతమైన నటి.. మహానటి సావిత్రి బయోపిక్‌తో అందరి మనసులో చెరగని ముద్ర వేశారు. భోళాశంకర్‌లో మా కెమిస్ట్రీ నాచురల్‌గా వచ్చింది.. మంచి ఫ్రెండ్స్ అయ్యాం.. అది మీకు తెరపై కన్పిస్తుంది.

**సోలో హీరోగా కెరీర్‌ని ఏవిధంగా ప్లాన్ చేస్తున్నారు?**

రెండు కథల మీద వర్క్ జరుగుతోంది.. ఈసినిమా విడుదల తర్వాత అనౌన్స్ చేస్తాం.

**డ్రీమ్ రోల్స్ ఉన్నాయా?**

ఒకదానికొకటి ప్రత్యేకంగా ఉండే పాత్రలు చేయాలని ఉంది.. ఇపుడు జరుగుతున్న రెండు కథలు కూడ ఇప్పటి వరకూ నేను చేయని పాత్రలే.. వాటిలో చాలా భిన్నంగా కన్పిస్తాను.

**చిరంజీవిగారితో సీన్స్ చేస్తున్నపుడు మాత్రం చాలా ఎక్సయిట్‌మెంట్ అన్పించింది.. ఆయనలోని ప్రత్యేకత ఏంటంటే.. అందరితో సరదాగా ఉంటూ జోక్స్ వేస్తూ అందరినీ కంఫర్ట్ జోన్‌లో ఉంచుతారు.. ఇందులో ఆయన టాక్సీ డ్రైవర్‌గా ఉండగా, ఒక సీన్ చేశాం... అందులో నేను ప్యాసింజర్‌ని ఆయ న డోర్ తీస్తుంటే నాకు ఏదోలా అన్పించింది.. నేనే డోర్ తీసి బయటికి వస్తుంటే.. 'ఇందులో నీ గౌవరం కన్పించింది? నేనే తీయాలి.. అని చాలా వివరంగా చెప్పారు.**



# తెలుగు మ్యూజికల్ వీడియో

తెలుగు సినిమాలాగే మ్యూజిక్ కల్చర్‌కూడ అద్భుతంగా ఎదుగుతోంది.. అనుపమ పరమేశ్వరన్ నటించిన న్యూ ఏజ్ మ్యూజిక్ వీడియో ఆసక్తికరంగా కన్పించటమే కాకుండా మ్యూజిక్ కల్చర్‌ని న్యూ లెవల్ తీసుకెళ్తుందని భరోసా ఇస్తోంది. ఈపాటకు డెన్నిస్ నార్టన్ సంగీతం అందించారు.. ఈ పాటకు రిచర్డ్ ప్రసాద్ దర్శకత్వం వహించారు. ప్రముఖ గాయని విన్మయి శ్రీపాద పాడగా,



ఎ.వసంత్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. పద పద అని సాగే ఈ పాట టోక్యోలో చిత్రీకరించబడిన మొదటి సౌత్ ఇండియన్ మ్యూజిక్ వీడియో ఇది. బాబీ ఫిల్మ్స్, అయేరాస్టూడియోస్, యురూబీ నాజ్ నిర్మిస్తున్నారు. సాహిత్యం కృష్ణకాంత్ అందించారు.. అనుపమ పరమేశ్వరన్ జపనీస్ అవతార్‌లో ముఖ్యమంగా కిమోనోలో చాలా అందంగా ఉంది.. ఆమె తన బబ్లీ స్మైల్‌తో అద్భుతంగా కన్పించింది. మ్యూజిక్ వీడియో ఎక్సయిటింగ్‌గా ఉంది..

# అదే ప్రేమను ప్రేక్షకులు అందిస్తారని భావిస్తున్నా: విక్రాంత్

విక్రాంత్, మెహరీన్, రుక్సర్ థ్రిల్లార్ హీరోహీరోయిన్లుగా భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ 'స్పార్క్ లైఫ్'.. యాక్షన్ థ్రిల్లర్‌గా ఈచిత్రం తెరకెక్కుతోంది.. విక్రాంత్ హీరోగా నటిస్తూ ఈసినిమాను డైరెక్టుచేశారు. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి అందరి దృష్టిని ఆకర్షిస్తున్న ఈ సినిమా టీజర్‌ను తాజాగా యూనిట్ విడుదల చేసింది.. ఈ కార్యక్రమంలో నటుడు గురు సోమసుందరం మాట్లాడారు. నాకు చాలా సంతోషంగా ఉంది.. ఈ సినిమాలో చేయటం,, విలన్‌గా నటించానని అన్నారు. అంతేకాదు నేనే ఈసినిమాలో డబ్బింగ్ చెప్పమని అన్నారు.. విక్రాంత్‌రెడ్డితో పనిచేయటం చాలా మంచి ఎక్స్‌పీరియన్స్ అన్నారు. హీరోయిన్ రుక్సార్ మాట్లాడుతూ, ఇండస్ట్రీలో బ్యాక్‌బోన్‌గా ఉన్న చాలా మంది ఇక్కడికి రావటం ఆనందంగా ఉందన్నారు. స్పార్క్ చాలా మంచి సినిమా అన్నారు. కథ చాలా డిఫరెంట్‌గా ఉంటుందన్నారు.. ఫ్రెష్‌మైండ్‌తో చేసిన సినిమా అన్నా



రు. ప్రతిభావంతులైన నటీనటులు ఈసినిమాకు పనిచేశారని అన్నారు. హీరోయిన్ మెహ్రీన్ మాట్లాడుతూ, చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక్కడకు వచ్చినందుకు చాలా రోజుల తర్వాత ఈ స్టేజ్ మీద ఉన్నందుకు హ్యాపీగా ఉందన్నారు. స్పార్క్ నాకు చాలా ముఖ్యమైన సినిమా అన్నారు. ఈసినిమాలో భాగమైనందుకు చాలా ఆనందగా ఉందన్నారు. కార్యక్రమంలో అన్వేష్‌రెడ్డి, అనంత శ్రీరామ్, నవీన్ ఎర్నేని, మంత్రి జగదీష్‌రెడ్డి, తుంగుతుర్తి ఎమ్మెల్యే కిశోర్, సీనియర్ నిర్మాత సి.అశ్వినీదత్, మ్యూజిక్ డైరెక్టర్ హేషం అబ్దుల్ వహాబ్,టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల తదితరులు మాట్లాడారు. హీరో, దర్శకుడు విక్రాంత్ మాట్లాడారు నేను సినిమా లవర్‌గా స్పార్క్ సినిమాను స్టార్ చేశానని అన్నారు. విచ్చేసిన అతిథులుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. నేను ఎంత ప్రేమతో అయితే సినిమా చేశానో అదే ప్రేమను ప్రేక్షకులు ఆదరిస్తారని భావిస్తున్నానని అన్నారు.

# 'దొంగోడే దొరగాడు' అంటోన్న 'బెదురులంక 2012'

కార్తికేయ గుమ్మకొండ, డీజే టిల్లు, ఫేమ్ నేహాశెట్టి జంటగా నటించిన ఎంటర్‌టైనరన 'బెదురులంక 2012'. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం3గా రవీంద్ర బెనర్జీ (బెన్నీ) ముప్పానేని నిర్మించారు.. సి.యువరాజ్ సమర్పకులు,క్లాక్స్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆగస్టు 25న ఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. వెన్నెల్లో ఆడపిల్ల.. సొల్లుడా శివ.. పాటలను ఇప్పటికే విడుదల చేశ్యారు..తాజాగా సినిమాలో మూడో పాట దొంగోడే దొరగాడే. పాటను విడుదల చేశారు. ఈ గీతాన్ని సాహితి ఆలపించారు. కిట్టూ విస్సాప్రగడ రచించారు. మణిశర్మ సంగీతం అందించారు.. పల్లెటూళ్లలో ఏం జరుగుతుందో చూపించినట్టు లిరికల్ వీడియో చూస్తుంటే అర్థం అవుతోంది.. చిత్ర దర్శకుడు క్లాక్స మాట్లాడుతూ, ఒక ఊరి ప్రజల్లో ఉన్న అమాయకత్వాన్ని దేవుని మీద ఉన్న భక్తిని గమనించిన కొందరు మోసగాళ్లు మూఢ నమ్మకాల పేరుతో ప్రజలను ఎలా దోచుకుంటున్నారనేది ఈపాటలో చూపించామని అన్నారు. కథలో భాగంగా వస్తుందని అన్నారు. ప్రేక్షకులకు వినోదం అందించటంతో పాటు వారితో ఓ ఆలోచన రేకెత్తించే పాట ఇది అని అన్నారు. చిత్ర నిర్మాత బెన్నీ ముప్పానేని మాట్లాడుతూ, మేం విడుదల చేసిన పాటలకు ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల్లో మంచి స్పందన వస్తోందన్నారు.. సినిమాపై క్రేజ్ నెలకొందన్నారు. విడుదలకు నెల ముందు బిజినెస్ అంతా క్లోజ్ అయ్యిందన్నారు. మణిశర్మగారికి ధన్యవాదాలు అన్నారు.



# మూవీ కోసం మత్స్యకార కుటుంబాలతో హీరో నాగచైతన్య, బన్నీవాసు భేటీ

యువసామ్రాట్ నాగచైతన్య తన చేయబోయే చిత్రం కోసం శ్రీకాకుళంజిల్లాలోని ఒక గ్రామాన్ని సందర్శించి మత్స్యకారులను కలిశారు.. వారి కుటుంబాలను కలిసి వారి సంస్కృతి, జీవనశైలిని అర్థంచేసుకున్నారు.. ఈ పాత్రకోసం చాలా జాగ్రత్తలను నాగచైతన్య తీసుకుంటున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు కార్తికేయ-2తో పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్‌ను అందించిన చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నారు.. ఎన్‌సి23 అనే వర్కింగ్ టైటిల్‌తో ఈక్రేజీ ప్రాజెక్టు త్వరలో సెట్స్‌పైకి వెళ్లనుంది.. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు. టాలీవుడ్





ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీవాసు నిర్మించనున్నారు. ఎన్‌సి23 ప్రీప్రొడక్షన్ పనులుశరవేగంగా జరుగుతున్నాయి.. మేకర్స్ ఈనెలలో షూట్‌ను ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నారు.. నాగచైతన్య, చందూ మొండేటి , బన్నీవాసు తాజాగా వైజాగ్ వెళ్లారు. కాగా శ్రీకాకుళం జిల్లా గార మండలం కె.మత్స్యలేశం గ్రామానికి గురువారం వెళ్లి అక్కడి మత్స్యకారుల కుటుంబాలను కలిశారు.. ఈసందర్భంగా నాగచైతన్య మీడియాతో మాట్లాడారు. 6 నెలల క్రితం చందూ ఈ కథనుచెప్పారని అన్నారు. చాలా ఎగ్జయిట్ అయ్యానని అన్నారు.. యదార్థ సంఘటనల ఆధారంగా కథను డెవలప్ చేశారని తెలిపారు. వాసు, చందూ ఈ కథపై రెండేళ్లుగా వర్క్‌చేస్తున్నారని తెలిపారు. కథ చాలా ఇన్‌స్పైరింగ్‌గా ఉందని, మత్స్యకారుల జీవనశైలి తెలుసుకోవటానికి ఇక్కడకు వచ్చామని అన్నారు. ప్రీప్రొడక్షన్ పనులు ఈ రోజు మొదలవుతున్నాయనితెలిపారు. కార్యక్రమంలో చందూ మొండేటి, నిర్మాత బన్నీవాసు మాట్లాడుతూ, ప్రాజెక్టుకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే తెలియజేస్తామని అన్నారు.




# రామ్ పోతినేని, శ్రీలీల 'స్కంద' గీతం



బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని కాంబినేషన్‌లో మోస్ట్ ఎవైటెడ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ స్కంద.. విడుదలకు సిద్ధమైంది.. ఈచిత్రం టైటిల్ గ్లింప్స్ రామ్‌ని మనుపెన్నడూ చూడని మాస్ అవతార్‌లో ప్రజెంట్ చేసింది. మేకర్స్ ఇపుడు సినిమా మ్యూజికల్ ఫెస్టి వల్‌ను ప్రారంభించారు.. ఫస్ట్‌సింగిల్ ..నీ చుట్టు చుట్టు పాట విడుదలైంది.. కంపోజర్ థమన్ మాస్ బీట్‌లతో రిథమిక్‌గా ఉండే క్రేజీ లిరిక్స్‌తో పెప్పీ, మాస్ ట్యూన్‌ను కంపోజ్ చేశారు. పాట మూడ్ టెంపోను ఎనర్జిటిక్‌గా చేశారు.. రామ్ ఎనర్జీ, శ్రీలీల గ్లామర్ పాటను మరోస్థాయికి తీసుకెళ్లాయి.. శ్రీలీల, రామ్ ఎనర్జీని మ్యాచ్ చేసింది.. ఇద్దరూ ఎలిగెంట్ డ్యాన్సులతో ఆకట్టుకున్నారు. కాస్ట్యూమ్స్ కలర్‌ఫుల్‌గా ఉన్నాయి.. శ్రీనివాస్ సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో శ్రీనివాస చిట్టూరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. జీస్టూడియోస్‌సౌత్, పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో సెప్టెంబర్ 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు.

# 'ఈ సిరీస్‌ను ఒక సినిమాలా ఆపకుండా చూస్తారు'

జేడీ చక్రవర్తి, ఈషారెబ్బా, రమ్య నంబీషన్,కమల్ కామరాజ్ తదితరులు ముఖ్యపాత్రలో నటించిన దయా వెబ్‌సిరీస్ ఈనెల 4న డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్‌కానుంది.. శ్రీకాంత్ మొహతా, మహేంద్ర సోని నిర్మిస్తున్నారు. ఈ వెబ్‌సిరీస్‌ను దర్శకుడు పవన్ సాదినేని తెరకెక్కిస్తున్నారు. ఈ వెబ్‌సిరీస్ ప్రీరిలీజ్ ఈవెంట్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. హీరో జేడీ చక్రవర్తి మాట్లాడుతూ, దయా వెబ్‌సిరీస్‌లోని ప్రతి ఎపిసోడ్ ప్రశ్నలతో ముగస్తుందన్నారు. ఈ ప్రశ్నలన్నీ కన్ఫ్యూజన్ క్రియేట్ చేయవు అని అన్నారు. ఇంట్రెస్ట్ కల్గిస్తాయని తెలిపారు. దయా కథ ఒక సీజన్‌తో ఆగదని, సెకండ్‌సీజన్ కోసం మీరు వెయిట్ చేస్తూనే ఉంటారని అన్నారు. అలాగే సెకండ్ సీజన్‌కు మీరే కథలు ఊహించుకుంటారని అన్నారు. ఈ సిరీస్‌లో చివరి సీన్‌తో నా ఫస్ట్ సీన్ షూటింగ్ పవన్ చేశారన్నారు. ఈ కథ మీద ఆయనకున్న గ్రిప్ అలాంటిది అని అన్నారు. నేను అన్ని భాషల్లో మంచి దర్శకులతో పనిచేశానని, మా గురువు వర్మ తర్వాత నేను వర్క్ చేసిన బెస్ట్ డైరెక్టర్ పవన్ అని అన్నారు. దయా అంటే పవన్.. పవన్ అంటే దయా అన్నారు. రేపు ఈ సిరీస్‌లో అతని టాలెంట్ చూస్తారన్నారు. కార్యక్రమంలో సినిమాటోగ్రాఫర్ వివేక్, నటుడు జోష్ రవి, కమల్ కామరాజ్, ఈషారెబ్బా, దర్శకుడు పవన్ సాదినేని,గాయత్రి గుప్తా తదితరులు పాల్గొన్నారు.





# గిరిజన మహిళల జీవనోపాధికి..

**కుంబయాని మధ్యప్రదేశ్‌లోని నీమ్‌ఖేడ్ గ్రామ ప్రజలు దేవాలయంలా భావిస్తారు. మహిళలకు ఆర్థిక కష్టాలు, లైంగిక వేధింపుల నుంచి రక్షించిన సామాజిక భవనమిది. దీన్ని ప్రారంభించింది నివేదితా బెనర్జీ. వేల మంది గిరిజన మహిళల జీవనోపాధికి కారణమయిన నివేదిత మనోగతమిది.**

మాది దేవాస్ జిల్లా. ఢిల్లీ జెఎన్‌టియూలో చదువుకున్నా. విద్యార్థినిగా ఉన్నప్పుడే మహిళలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించేదాన్ని. చదువు పూర్తై బయటికి వచ్చాకా. 20 మంది స్నేహితులం కలిసి సామాజ్ ప్రగతి సహయోగ్‌ను (ఎస్‌పిఎస్) స్థాపించాం. 'నర్మదా బచావో' ఉద్యమం జరుగుతున్న రోజులవి. నీటి నిల్వలు, నదుల సంరక్షణ వంటి వాటిపై ఊరూరా తిరిగి ప్రచారం చేసే వాళ్లం. ఆ క్రమంలోనే నీమ్‌ఖేడ్‌ను సందర్శించాం. అక్కడ మహిళల దుస్థితి చూసి నిద్ర పట్టలేదు. ఇంటికి వెళ్లినా అదే ఆలోచన. వాళ్లకు పనులు లేవు. కూలికి వెళ్తే యజమానులు అసభ్యంగా ప్రవర్తించేవారు. అన్నిటిని ఒర్చుకుని రోజంతా కష్టపడితే రూ.14 కూలీ. వ్యసనాలకు బానిసలై మద్యం కోసం ఆడవారిని అంగట్లో అమ్మడానికి సిద్ధమైన మగ వారిని చూశా.

**ఉపాధి చూపించాలని..**

మహిళలకు ఆ దుస్థితి నుంచి బయట పడేయాలనుకున్నా. ఏం చేయాలి. నేనేం చేయగలను? ఇలా ఆలోచిస్తున్నప్పుడే ఒక రోజు కొంతమంది మా ఇంటికి వచ్చారు. పాత, చినిగి పోయిన బట్టలను ఉపయోగించి ప్యాచ్‌వర్క్‌తో కుట్టిన కుషన్లు, బెడ్‌షీట్లు చూపించారు. వారికి ఒక కుట్టు మెషిన్ ఇప్పించమని కోరారు. అప్పుడే ఒక ఆలోచన తట్టింది. దీన్నే వ్యాపారంగా మలచి వారికి ఒక దారి చూపించాలని. అనుకున్నదే తడవుగా మూడు మెషిన్లను అద్దెకు తీసుకున్నాను. ఢిల్లీలో నా స్నేహితుల దగ్గర నుంచి వస్త్రాలు, దారాలు రప్పించాను. మూడు నెలలు శిక్షణ ఇచ్చాం. నలుగురు కాస్తా 20 మందిగా మారారు.

**రాళ్లతో కొట్టారు...** పేదరికం, ఆకలి బాధలు ఉన్నా ఆడవారు బయటికి వచ్చి పనిచేయడానికి చాలా మంది ఒప్పుకోలేదు. వాళ్లని మేం తప్పు దోవ పట్టిస్తున్నామటూ మాపై దాడులకు దిగారు. రాళ్లతో కొట్టారు. వారందరికీ అర్థమయ్యేట్లు చెప్పేవాళ్లం. వీరు చేస్తున్న పనిపట్ల అవగాహన కల్పించాం.



మూడు నెలల శ్రమ తర్వాత ప్యాచ్‌వర్క్‌తో అమెరికాకూ ఎగుమతులు ప్రారంభించాం. కుంబయాలో పనిచేసిన మహిళలకు రోజుకు రూ.100 వేతనం వచ్చేది. వీళ్లనే ఉదాహరణగా చూపిస్తూ అవగాహన కార్యక్రమాలు చేశాం. ఇప్పుడు 100 గ్రామాల ప్రజలు ఈ సంస్థలో పనిచేస్తున్నారు. సంవత్సరంలో 300 రోజులు ఇక్కడ పనిని కల్పిస్తున్నాం. ఎంత పని చేస్తే అంత ఆదాయం. ప్యాచ్‌వర్క్‌తో డ్రెస్‌లూ డిజైన్ చేస్తున్నాం. వస్త్రాల వ్యర్థాలు లేకుండా ప్రతిదీ ఇక్కడ వినియోగిస్తాం. వాటితోనూ దుస్తులు కుట్టడం మా సంస్థ ప్రత్యేకత. ❑

# పాలిచ్చే తల్లులకు తగు జాగ్రత్తలు అవసరం

పసి పిల్లలకు తల్లిపాలే ప్రాణాధారం అన్న విషయం తెలిసిందే. అందుకే అప్పుడే పుట్టిన పిల్లల దగ్గర్నుంచి వారికి సంవత్సరం లేదా సంవత్సరంన్నర వయసొచ్చేదాకా తల్లులు పాలిస్తూనే ఉంటారు. ఇది కేవలం బిడ్డకే కాదు.. తల్లి ఆరోగ్యానికీ ఎంతో మంచిది. అయితే ఈ సమయంలో తల్లి చేసే కొన్ని పనులు బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. ఉదాహరణకు.. చిన్న చిన్న అనారోగ్యాలకే మాత్రలు మింగడం, చక్కెరలు అధికంగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం.. వంటి వాటివల్ల చిన్నారులకూ పలు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. అందుకే పాలిచ్చే తల్లులు కొన్ని అంశాల్లో తగిన జాగ్రత్తలు పాటించడం ఇటు తల్లికీ, అటు పాపాయికీ.. ఇద్దరికీ మంచిది. మరి , బ్రెస్ట్ ఫీడింగ్ మదర్స్ ఏయే విషయాల్లో జాగ్రత్త వహించాలో తెలుసుకుందాం..



**ఆ మాత్రలు వద్దు...** బిడ్డకు పాలిస్తున్నంత కాలం మరోసారి గర్భం ధరించే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయనేది చాలామంది తల్లుల భావన. అయితే ఇది వంద శాతం నిజం కాదంటున్నారు నిపుణులు. దీంతో కొంతమంది మహిళలు ఈ సమయంలో గర్భనిరోధక మాత్రల్ని ఆశ్రయిస్తుంటారు. పిల్లలకు పాలిచ్చే సమయంలో గర్భనిరోధక మాత్రలు వేసుకోవడం వల్ల ఇవి పాల ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. తద్వారా పాల ఉత్పత్తి ఆగిపోయే అవకాశాలూ లేకపోలేదు. కాబట్టి ఈ సమయంలో గర్భం ధరించకుండా ఉండాలంటే ఇలాంటి మాత్రలు ఉపయోగించడానికి బదులుగా ఇతర పద్ధతుల్ని పాటించడం మంచిది.

**నిర్ణీత వ్యవధిలో....** పిల్లలకు ఆకలేసినప్పుడు పాలిద్దాంలే.. ఇపుడేగా వాడు పాలు తాగింది. ఇంకా రెండు మూడు గంటల దాకా పాలివ్వాల్సిన పనే లేదు. ఇలా ఒక్కొక్కరూ ఒక్కోలా అనుకుంటూ ఉంటారు. కానీ పిల్లలు పుట్టినప్పటి నుంచి వారికి ఆరు నెలల వయసొచ్చే వరకు రోజూ కనీసం పది నుంచి పన్నెండు సార్లు పాలివ్వడం మంచిదని చెబుతున్నారు నిపుణులు. తద్వారా తల్లుల్లో పాల ఉత్పత్తి బాగా జరుగుతుందని వారి అభిప్రాయం అలాగే ఇలా చేయడం వల్ల చిన్నారులకు అందాల్సిన అన్ని పోషకాలు తల్లిపాల ద్వారా వారికి అందుతాయి.



ఇక్కడ గుర్తుంచకోవాల్సిన మరో విషయం ఏంటంటే. రాత్రుళ్లు కూడా ప్రతి రెండు గంటలకోసారి బిడ్డకు పాలు పట్టడం తప్పనిసరి. ఎందుకంటే రాత్రంతా పిల్లలకు పాలు పట్టకుండా ఉండడం వల్ల చిన్నారులు ఆకలికి తట్టుకోలేరు. అలాగే తల్లులు కూడా ఎక్కువ సమయం పాలివ్వకుండా ఉండడం వల్ల కొన్నాళ్లకు వారిలో పాల ఉత్పత్తి కూడా తగ్గిపోతుందంటున్నారు నిపుణులు. కాబట్టి పగలులాగే రాత్రుళ్లు కూడా నిర్ణీత వ్యవధిలో తల్లులు బిడ్డలకు పాలివ్వడం మర్చిపోకూడదు.

**ఇవి తింటున్నారా...** గర్భధారణకు ముందు, గర్భం ధరించిన తర్వాత.. ఇలా ప్రసవమయ్యే దాకా తల్లులు కఠినమైన ఆహార నియమాలు పాటించడం తప్పనిసరి. హమ్మయ్య.. బిడ్డ పుట్టింది. ఇక ఎలాంటి ఆహార నియమాలు పాటించాల్సిన పనిలేదు. అనుకొని చేతులు దులిపేసుకుంటే పొరపడ్డట్లే, ఎందుకంటే నిజానికి ప్రసవానంతరం అనుసరించాల్సిన ఆహార నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరింత ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ఈ సమయంలో మరిన్ని అంశాలు దృష్టిలో ఉంచుకోవడం తప్పనిసరి. ముఖ్యంగా చాక్లెట్లు, బిస్కట్లు, స్వీట్లు, శీతల పానీయాలు.. మొదలైన వాటిని బాగా తగ్గించాలి. ఎందుకంటే వీటిలో ఉండే కెఫీన్, చక్కెరలు తల్లుల్లో పాల ఉత్పత్తిని తగ్గిస్తాయి. అలాగే పిల్లలు తల్లిపాలు తాగడం వల్ల వారికీ దగ్గు, జలుబు , జీర్ణ సంబంధ సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి పిల్లలకు పాలివ్వడం ఆపే వరకు తల్లులు ఇలాంటి ఆహార పదార్థాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

**చిన్న చిన్న సమస్యలకు...** కొంతమంది రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. అది గర్భం ధరించిన సమయంలో, ప్రసవం తర్వాత కూడా అలాగే కొనసాగుతుంది. దీంతో వాతావరణంలో కలిగే మార్పులు, ఇతర పరిణామాల వల్ల వారు త్వరగా జబ్బు పడే అవకాశాలుంటాయి. మరి, వీటి బారి నుంచి బయటపడడానికి వారే స్వయంగా ఏవో ఒక మాత్రలు వేసుకుంటూ ఉంటారు. ఇలాంటి మందుల వల్ల పాల గ్రంథులు కుచించుకుపోయి పాల ఉత్పత్తి క్రమంగా తగ్గుముఖం పడుతుంది. తద్వారా బిడ్డకు సరిపడా పాలు ఉత్పత్తి కాకపోగా.. పాపాయికి లేనిపోని ఆరోగ్య సమస్యలు కూడా ఎదురయ్యే అవకాశాలుంటాయి. కాబట్టి తల్లులు ఏ చిన్న ఆరోగ్య సమస్యతో బాధపడినా.. దానికి స్వయంగా మందులు తీసుకోవడం కాకుండా. ఓసారి సంబంధిత వైద్య నిపుణుల్ని సంప్రదించి వారు సూచించిన మందులు వేసుకోవడమే తల్లీబిడ్డలిద్దరికీ శ్రేయస్కరం.

**ఒత్తిడి అనర్థదాయకం...** బిడ్డకు జన్మనిచ్చిన తల్లుల్లో ఒత్తిడి, ఆందోలనలు సహజం. ఓవైపు బిడ్డ ఆలనాపాలనా చూసుకుంటూనే.. మరోవైపు ఇతర పనుల్ని చక్కబెట్టుకోవాలి. వీటితో పాటు సిజేరియన్ అయిన తల్లుల్లో పలు ఆరోగ్య సమస్యలు తలెత్తడం సర్వసాధారణం. వీటిన్నింటినీ తట్టుకొని ముందుకు సాగాలంటే చాలా ఓపిక అవసరం. కానీ కొందరు మహిళలు ఏకకాలంలో ఇవన్నీ నిర్వర్తించుకోవడానికి తెగ ఇబ్బంది పడిపోతూ టెన్షన్‌కి గురవుతుంటారు. కానీ ఇలా బిడ్డకు పాలిచ్చే సమయంలో ఒత్తిడికి గురవడం అంత మంచిది కాదంటున్నారు నిపుణులు. దీనివల్ల తల్లుల్లో పాల ఉత్పత్తి క్రమంగా తగ్గిపోతుందనేది వారి అభిప్రాయం. ఇలా పిల్లలకు సరైన మొత్తంలో తల్లిపాలు అందకపోవడం వల్ల వారి ఎదుగుదలకు అవసరమైన పోషకాలూ లభించకుండా పోతాయి.




కాబట్టి ఇలాంటి సమయంలో ఎలాంటి ఒత్తిళ్లు, ఆందోళనలకు గురికాకుండా నిరంతరం మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి ప్రయత్నించాలి. ఇందుకోసం నచ్చిన పుస్తకాలు చదవడం, సంగీతం వినడం, ధ్యానం చిన్న చిన్న వ్యాయామాలు..ఇలా వయసుకు నచ్చిన పనులతో ఆనందంగా ముందుకు సాగాలి. పాలిచ్చే తల్లులు ఎలాంటి విషయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలో! మరి, మీరూ ఇవన్నీ పాటించి ఇటు మీ ఆరోగ్యాన్ని అటు మీ పాపాయి ఆరోగ్యాన్ని సంరక్షించుకుంటారు కదూ ! ❑

# పొట్ట తగ్గాలంటే ఇవి..

వ్యాయామం చేయకపోవడం, జీవనశైలిలో మార్పుల నేపథ్యంలో బరువుతో పాటు పొట్ట కూడా పెరుగుతుంది. అలాంటప్పుడు కొవ్వు పదార్థాలు తగ్గించడం మాత్రమే కాదు. .కొన్ని పదార్థాలను రోజూ తీసుకోవాలి. వాటిలోని పోషకాలు పొట్ట చుట్టూ కొవ్వు పేరుకోకుండా చూస్తాయి.





**ఓట్స్..** ఉదయం పూట నూనెతో చేసిన అల్పాహారాలకు బదులుగా ఓట్స్ కి ప్రాధాన్యం ఇవ్వాలి. తద్వారా జీవక్రియల రేటు వృద్ధి అవుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. తక్షణ శక్తి అంది ఎక్కువ సమయం ఆకలి వేయదు. దీనిలోని పీచు కూడా జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. ఓట్స్ తీసుకునేటప్పుడు అందులో చక్కెరకు బదులుగా ఏవైనా తాజా పండ్ల ముక్కలు, రసాలు కలిపితే సహజ చక్కెర్లు అందుతాయి. పొట్ట వస్తుందనే భయం కూడా ఉండదు.

**గుడ్డు....** మాంసకృత్తులు అధికంగా అందించే గుడ్డు పొట్ట చుట్టూ ఉండే కొవ్వుని కరిగించడంలో కీలకపాత్ర పోసిస్తుంది. ముఖ్యంగా తెల్లసొన తీసుకోవడం వల్ల బి12, డి విటమిన్లు, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు శరీరానికి అధికంగా అందుతాయి. ఇవి బరువు తగ్గడంలో కీలక పాత్ర పోషిస్తాయి. దీనివల్ల ఎముక సాంద్రత పెరుగుతుంది. గుండె పని తీరు కూడా మెరుగవుతుంది.



**బాదం., పండ్లు ..** మోనోశ్యాచురేటెడ్ ఫ్యాట్స్ శరీరంలో కొవ్వును కరిగించే శక్తిని పెంచుతాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. వీటివల్ల శరీరంలో నీరు కూడా పేరుకోకుండా ఉంటుంది. ఆ పోషకాలు అందాలంటే బాదంతో పాటు ఇతర నట్స్ పండ్లు కూడా తినాలి. ❑

# ఆన్‌లైన్‌లో ఫౌండేషన్ కొంటున్నారా ..

షాపింగ్ చేసేటప్పుడు ముఖ ఛాయకు సరిపడే ఫౌండేషన్ ను చెక్ చేసుకొని మరీ కొనుక్కో వచ్చు. ఆన్‌లైన్‌లో ఆ అవకాశం ఉండదు. అది సరిపడక పోతే శ్రమ, కొన్ని సార్లు డబ్బు వృథా. కాబట్టి.. పొడి చర్మం ఉన్నవారికి లిక్విడ్ ఫౌండేషన్ సరైన ఎంపిక ఇది చర్మాన్ని తేమగా ఉంచుతుంది. పొడి చర్మం ఉన్నవారికి లిక్విడ్ ఫౌండేషన్ సరైన ఎంపిక. ఇదిచర్మాన్ని తేమగా ఉంచుతుంది. జిడ్డు చర్మం వారు మ్యాటిఫైయింగ్ లేదా పౌడర్ తరహాది తీసుకొంటే మేకప్‌ను ఎక్కువసేపు తాజాగా ఉంచుతుంది. కొందరికి మొటిమల సమస్య ఉంటుంది. వారికి మైల్డ్ మినరల్ బేస్ట్ ఫార్ములేషన్స్ అయితే ముఖం నునుపుగా కనిపించేలా చేస్తాయి. పరిశీలించి.. ప్రస్తుతం పలు సౌందర్య సాధనాల సంస్థలు ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తే వినియోగదారులకు వర్చువల్ ట్రై-ఆన్ సర్వీస్ సౌకర్యాన్ని అందిస్తున్నాయి. ప్రత్యేక సాంకేతికత ద్వారా చర్మవర్ణం తీరులను గుర్తించి తగిన షేడ్స్‌ను ఎంపికచేసి మరీ సూచిస్తున్నాయి. ఈ సౌకర్యాలనూ వినియోగించుకోవచ్చు. ముఖానికి నప్పితే సరిపోదు నాణ్యతకు కూడా పెద్దపీట వేయడం మంచిది. ఉత్పత్తులను ఎంపిక చేసుకొనేముందు వాటి రివ్యూలను పరిశీలించాలి. అలాగే రసాయనరహితమైన వాటిని ఎంచుకొంటే ముఖచర్మం ఎటువంటి చెడు ప్రభావానికీ లోను కాకుండా సంరక్షించుకో వచ్చు. ❑



## చెలిచిట్కా



నెయిల్ పాలిష్ రిమూవర్‌ను తరచూ వాడటం వల్ల గోళ్లు నునుపూ.. మరుపూ కోల్పోయి రంగుమారినట్లు కనిపిస్తున్నాయా. ఈ సారి గోళ్లకు రంగువేయకండా నాలుగైదు రోజుల పాటు ఆలివ్ అయిల్‌తో గోళ్ల చుట్టూ మెల్లగా మర్దన చేసి చూడండి. ❑

# మెటబాలిజం రేటు పెంచేద్దామిలా..

ఈ మధ్య ఆరోగ్య ప్రస్తావన వచ్చినప్పుడల్లా.. ఎక్కువగా చర్చకొచ్చే అంశం మెటబాలిజం. తీసుకునే ఆహారంలోని పోషకాలని శరీరం సమర్థంగా ఉపయోగించుకుని వాటితో మనక్కావాల్సిన శక్తిని అందించడమే మెటబాలిజం మారిన జీవనశైలితో చాలామందిలో ఇది మందగిస్తోంది. దాని ఫలితమే ఊబకాయంతో పాటు అనేక అనారోగ్య సమస్యలు. ఇది వేగమందుకోవాలంటే..



**తిండి మానొద్దు..** జీవక్రియ రేటు మందగించడానికి ఆహార వేళలు పాటించకపోవడం, పోషకాహారం తీసుకోకపోవడం వంటివీ కారణలే. ముఖ్యంగా ఉదయం అల్పాహారాన్ని దాటేయడం, డైటింగ్ పేరుతో పొట్ట మాడ్చుకోవడం వల్ల కావాల్సిన పోషకాలు అందవు. దాంతో శరీరం తన అవసరాల కోసం కండర కణజాలంలో ఉండే శక్తిని వాడుకుంటుంది. దీనివల్ల మరింత బలహీనమవుతారు. ఈ పరిస్థితి దాటి జీవక్రియా రేటు బాగుండాలంటే.. ఆకుకూరలూ, కాయగూరలూ, పండ్లూ, గుడ్లు, చేపలూ, నట్స్, చిరు, తృణ ధాన్యాలు.. ఉండే సమతులాహారాన్ని ఎంచుకోవాలి.

**నీళ్లూ తాగాలి..** శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపి జీవక్రియని వేగవంతం చేయడంలో నీటిది కీలకపాత్ర రోజూ కనీసం ఎనిమిది గ్లాసుల నీళ్లు తాగగలిగితే అవయవాలన్నీ వాటి విధుల్ని అవి సక్రమంగా నిర్వర్తిస్తాయి. నిద్రా ముఖ్యమే.. రోజుకి ఎన్ని గంటలు నిద్రపోతున్నారు. ఎంత గాఢంగా కునుకు తీస్తున్నారు వంటివీ మెటబాలిజం రేటు హెచ్చు తగ్గులపై ప్రభావం చూపేవే. అందుకే నిద్రవేళల్ని పాటించాలి. షిఫ్టుల్లో పనిచేస్తుంటే కనీసం ఎనిమిదిగంటల తప్పనిసరి నిద్ర అవసరమనే విషయం మరిచిపోవద్దు. ఫలితంగా ఒత్తిడి దరిచేరదు. శరీర వ్యవస్థా సరిగా పని చేస్తుంది.

**శ్రమ ఉంటేనే..** అవయవాలన్నీ సరిగా పనిచేయాలంటే వ్యాయామం తప్పనిసరి కానీ, మారిన జీవనశైలితో ఎక్కువ సేపు కూర్చుకోవడం చాలామందికి అలవాటుగా మారింది. దీంతో మన శరీరంలో కొవ్వు కరిగించే ఏంజైమ్‌లు తగ్గిపోతాయి. జీవక్రియల రేటు తగ్గిపోతుంది. ఈ పరిస్థితిని అధిగమించాలంటే రోజూ కనీసం నలభై ఐదు నిమిషాలు వ్యాయామానికి కేటాయించాలి. అప్పుడు ఆహారం సరిగా జీర్ణమవడమే కాదు అదనంగా కొవ్వూ చేరదు. ❑

# జొన్న దోసె..



**కావలసినవి :** మినపప్పు-కప్పు, జొన్నపిండి-3 కప్పులు, అటుకులు - పావుకప్పు, మెంతులు-పావుటీస్పూన్, ఉప్పు-అరటీస్పూన్, నూనె లేదా నెయ్యి - టీ స్పూన్‌లు.

**తయారీ :** మినపప్పు, మెంతులను కడిగి మంచి నీటిలో ఐదారు గంటలు సేపు నానబెట్టాలి. ఆ తర్వాత నీటిని వంపేసి మిక్సీలో వేసి, ఉప్పు, కలిపి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఆ పిండిని ఒక పెద్ద పాత్ర లోకి తీసుకుని, అదే జార్‌లో జొన్నపిండి, నీరు వేసి బాగా కలపడం కోసంకొద్దిసేపు గ్రైండ్ చేయాలి. దీనిని మినపప్పు మిశ్రమంలో వేసి బాగా కలిపి గట్టిగా మూత పెట్టి రాత్రంతా ఉంచాలి. ఉదయం పిండిని గరిటెతో కలిపి చూసుకుని తగినంత నీరు, ఉప్పు కలిపి దోసెలు వేసుకోవడమే. ఈ దోసెలు వేరుశనపప్పు చట్నీ లేదా కొబ్బరి-పచ్చిశనగపప్పు చట్నీతో తింటే చాలా రుచిగా ఉంటాయి. ఇవి బరువు తగ్గాలనుకునే వారికి, డయాబెటిస్ పేషెంట్‌లకు మంచి ఆహారం. ❑

# యోగముద్రలో అమ్మవారు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో కంచి ఒకటి. కాంచీపురం, కాంజీవరం పేర్లతోనూ పిలుచుకుంటాం. మధురైలోని మీనాక్షి అమ్మవారి ఆలయం, తిరుచిరాపల్లి సమీపంలోని తిరువనైకవిల్ అఖిలాండేశ్వరి అమ్మవారి ఆలయం. కంచి కామాక్షమ్మ దేవాలయం తమిళనాట పేరు పొందిన అమ్మవారి ఆలయాలు. అమ్మవారి అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన కంచిలో అమ్మవారు పద్మాసనంలో యోగముద్రలో ఉండటం ప్రత్యేకత. ఈ ఆలయం ఐదెకరాల స్థలంలో ఉంది. ఆవరణలో పెద్ద తటాకం కూడా ఉంది. ఈ ఆలయ సమీపంలో వరాహ దేవాలయం (తిరు కల్వనూర్ దివ్యదేశ) ఉండేది. గుడి శిథిలమవటంతో మూల విగ్రహాన్ని అమ్మవారి ఆలయంలో పునఃప్రతిష్ఠించారు.



గర్భగుడి ఎదుట గాయత్రీ మండపం, అరూపలక్ష్మి, స్వరూపలక్ష్మి విగ్రహాలున్నాయి. అమ్మవారి ఉగ్రరూపాన్ని శాంతపరచటానికి, ఆదిశంకరాచార్యులు స్థాపించిన శ్రీచక్ర యంత్రం ఉంది. కామాక్షి అమ్మవారిని పరబ్రహ్మ స్వరూపిణిగా పూజిస్తారు. చేతుల్లో చెరకుగడ, చిలుక, పాశ, అంకుశాలను ధరించి దర్శనమిస్తుంది. అమ్మవారు ఇసుకతో చేసిన శివలింగంతో మామిడిచెట్టు కింద తపస్సు చేయగా శివుడు ప్రత్యక్షమై కామాక్షి దేవతను వివాహం చేసుకున్నాడు.కంచిలో ఏటా రథోత్సవం, తెప్పోత్సవం, శంకర జయంతి, వసంత ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ❑

ఆధ్యాత్మికం

# వద్దంటున్నా నాన్న సిలిండర్లు మోస్తూనే ఉన్నారు!

### పేదరికం నుంచి వచ్చిన క్రికెట్‌స్టార్ రింకూసింగ్




న్యూఢిల్లీ: ఐపిఎల్ 2023 సీజన్‌లో ప్రపంచక్లాస్ క్రికెటర్‌గా ఎదిగిన టీమిండియా యువప్లేయర్ రింకూసింగ్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రంచేసేందుకు సిద్ధం అవుతున్నాడు. ఐర్లాండ్ పర్యటనలో భారత్‌జట్టులో చోటు సాధించిన రింకూ సింగ్ ఈసిరీస్‌లో టీమిండియా క్యాప్ అందుకుంటున్నాడు. పేదరికంలో పుట్టిన రింకూసింగ్ తనకు ఇష్టమైన ఆటకోసం ఎన్నో కష్టాలుపడ్డాడు. ఒకప్పుడు గ్యాస్ డెలివరీ బాయ్‌గా స్వీపర్‌గా కాలం వెళ్లదీసిన ఆతడు ఇపుడు ఐపిఎల్ స్టార్‌గాకోట్లు ఆర్జిస్తున్నాడు. కోట్ల ఆదాయం వస్తున్నా తనతండ్రి ఇంకా గ్యాస్ సిలిండర్లు డెలివరీచేస్తున్నట్లు రింకూసింగ్ ఆవేదన చెందాడు. నాన్నను విశ్రాంతి తీసుకోమని చెప్పాను. కానీ ఆయన ఇప్పటికీ ఇంటింటికీ గ్యాస్ సిలిండర్లువేసే పనులు మానుకోలేదు. ఆయనకు ఆపనిచేయడం ఇష్టం. ఇంట్లోనే కూర్చుంటే బోర్‌కొడుతున్నదని చెపుతున్నాడని చెప్పాడు. చిన్నవయసులనుంచే కష్టం అలవాటైన వ్యక్తి కావడంతో ఖాళీగా ఉండలేదని రింకూ సింగ్‌చెప్పాడు. కెకెఆర్ ఆకాడమీతో రాటుదేలిన రింకూసింగ్ ఆరంభ సీజన్లలో గాయాలతో ఇబ్బందిపడినా ఐపిఎల్ 2023సీజన్‌లో చెలరేగిపోయాడు. ఒంటిచేత్తో విక్టరీ సాధించాడు. గుజరాత్ టైటాన్స్‌తోజరిగిన మ్యాచ్‌లో చివరి ఐదు బంతులకు ఐదు సిక్స్‌లు బాది అందరి దృష్టిలోపడ్డాడు. మొత్తం 14 ఇన్నింగ్స్‌లో 149.56 స్ట్రైకరేట్‌తో 474 పరుగులుచేసాడు.

## డబ్ల్యుటిసి పాయింట్లల్లో

# భారీ కోత

### మ్యాచ్‌ఫీజులోను తగ్గింపే.. యాష్‌సిరీస్‌లో ఇరుజట్లపైనా ఐసిసి గుస్సా




లండన్: ఇంగ్లండ్ ఆస్ట్రేలియా మధ్య జరిగిన యాషెస్ 2023 క్రికెట్ అభిమానులకు మంచి మజా అందించింది. హోరాహోరీ సాగిన సిరీస్ సమం అయింది. తొలిరెండు టెస్టుల్లో ఆసీస్ విజయం సాధించింది. బలం పుంజుకున్న ఇంగ్లండ్ మూడు, ఐదు టెస్టుల్లో గెలిచింది. వర్షం అంతరాయం కలిగించడంతో నాలుగోటెస్టు డ్రాగాముగిసింది. ఇక ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ భారత్ ఆస్ట్రేలియాజట్లమధ్య జరిగింది. ఆమ్యాచ్‌లో గెలిచి ఆసీస్ టెస్టుఛాంపియన్‌గా నిలిచింది. అయితే యాషెస్ సిరీస్‌నుంచి వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ 20న23-25 ప్రారంభం అయింది.
ఈ సైకిల్‌లో టాప్2లో నిలిచిన జట్లమధ్య ఫైనల్ మ్యాచ్ జరగనున్నది. అయితే యాషెస్ సిరీస్‌లో స్లో ఓవర్‌రేట్ కారణంగా ఆటగాళ్లకు మ్యాచ్‌ఫీజులో జరిమానా విధించడంతోపాటు రెండు జట్లకు డబ్ల్యుటిసి పాయింట్లలోను భారీ కోత విధించింది. ఓల్డ్‌ట్రఫార్డ్ వేదికగా జరిగిన నాలుగో టెస్టులో స్లోఓవర్ రేట్‌నమోదుచేసింది. టెస్టుల్లో ఒకరోజుకు ఇన్నింగ్స్‌లో 90 ఓవర్లువేయాలి. కానీ నిర్ణీత సమయంలో పది ఓవర్లు తక్కువ వేసింది. ఓవర్‌కు ఐదుశాతం చొప్పున జరిమానాతోపాటు డబ్ల్యుటిసి పాయింట్ కోత విధిస్తారు. ఈ లెక్కన ఆసీస్ పది ఓవర్లు చొప్పున పది పాయింట్లను నష్టపోయింది. ఇక ఇంగ్లండ్‌పరంగా అయితూఏ భారీ కోట పడింది. తొలిటెస్టులో రెండు ఓవర్లు,
రెండో టెస్టులో తొమ్మిది ఓవర్లు, నాలుగో టెస్టులో మూడు ఓవర్లు చివరి టెస్టులోఐదు ఓవర్లు మొత్తంగా 19 ఓవర్లు తక్కువేసింది. ఫలితంగా ఓవర్‌కు ఒక పాయింట్‌చొప్పున 19 ఓవర్లకు 19 డబ్ల్యుటిసి పాయింట్లుకోతపడ్డాయి. ఆటగాళ్ల మ్యాచ్‌ఫీజులోనూ జరిమానా పడింది. ఇంగ్లండ్‌సాధించిన మొత్తం 28 పాయింట్లలో 19 పాయింట్లు నష్టపోయి ప్రస్తుతం తొమ్మిది పాయింట్లతో పట్టికలో ఐదోస్థానంలో నిలిచింది. ఆసీస్ పది పాయింట్లు నష్టపోయి 18 పాయింట్లతో మూడోస్థానంలోనిలిచింది. పాయింట్లలోకోతపడటం ఇంగ్లండ్, ఆసీస్‌లకు భారీ దెబ్బ. 2023-25 సైకిల్‌లోఫైనల్‌చేరేందుకు ఇవే కీలకం అవుతాయి. ఐసిసి తీసుకున్న నిర్ణయంపై ఆసీస్ ప్లేయర్ ఖవాజా సహా పలువురు మాజీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు.

# శిక్షణ నుంచి ముందే వచ్చేసిన రెజ్లర్స్

న్యూఢిల్లీ: ఒలింపిక్స్ పతక విజేతలు భజరంగ్‌పునియా వినేష్ ఫొగాట్‌లు ఆసియాగేమ్స్ కోసంకిర్గిస్థాన్‌లో శిక్షణ పూర్తిచేసుకుని భారత్‌కు తిరిగి వచ్చారు. అయితే బజరంగ్ తనకు నిర్ణయించిన తేదీలకంటేముందుగానే తిరిగి రావడం గమనార్హం. ఈనెల 12వ తేదీ రెజ్లింగ్ సమాఖ్యకు ఎన్నికలు జరగనున్నాయి.



హర్యానాకు చెందిన రెజ్లర్ అనిత షియోరాన్ అధ్యక్షపదవికోసం పోటీలో నిలిచారు. అనిత 2010 కామన్వెల్త్‌గేమ్స్‌లో బంగారుపతకం సాధించారు. అధ్యక్షపదవికోసం నలుగురు పోటీపడుతున్నారు. మొత్తం 15 పోస్టులకు 30 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అధ్యక్ష పదవికి నలుగురు సీనియర్ వైస్‌ప్రెసిడెంట్‌పదవి కోసం ముగ్గురు. ఉపాధ్యక్షపదవికి ఆరుగురు, ప్రధానకార్యదర్శి పదవికోసం ముగ్గురు అభ్యర్థులు బరిలోనిలిచారు. అయితే వినేష్‌ఫొగట్, భజరంగ్‌పూనియాలు ముందే భారత్ రావడం అంటే కేవలం ఎన్నికల కోసమేనని స్పష్టం అవుతోంది. రెండురోజుల ముందే భారత్‌కు చేరుకున్న వీరిరువురూ రెజ్లింగ్‌సమాఖ్య ఎన్నికల్లో కీలక పాత్రపోషిస్తారని సమాచారం.



# ఫామ్‌లోకి వచ్చిన సింధు

### ఆస్ట్రేలియా టోర్నీలో క్వార్టర్స్‌కు చేరిక

సిడ్నీ: ఆస్ట్రేలియన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్ల జోరు కొనసాగిస్తున్నారు. మహిళల సింగిల్స్‌లో పివిసింధు, పురుషుల సింగిల్స్‌లో కిడాంబి శ్రీకాంత్, హెచ్‌ఎస్ ప్రణయ్‌లు క్వార్టర్స్‌లో ఆడుగుపెట్టారు. మహిళల సింగిల్స్‌లో భాగంగా గురువారం జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో పివిసింధు మన దేశానికే చెందిన ఆకర్షి కశ్యప్‌ను 21-14, 21-10 తేడాతో ఓడించింది. కేవలం 28 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించిన సింధు క్వార్టర్స్‌లోప్రవేశించింది. సింధు ఆడిన గత మూడు టోర్నీల్లో తొలిరౌండ్‌లోనే వెనక్కివచ్చింది. తాజాగా క్వార్టర్స్‌కు చేరుకోవడంతో ఫామ్‌లోకి వచ్చినట్లు తెలుస్తోంది ఇక క్వార్టర్స్‌లో సింధు అమెరికాకు చెందిన నాలుగోసీడ్ బీవెన్‌జాంగ్‌తో తలపడుతుంది. ఇక పురుషుల సింగిల్స్ విభాగంలో కిడాంబి శ్రీకాంత్ అస్ట్రేలియన్‌ఓపెన్‌లో క్వార్టర్స్‌లోకివచ్చాడు. వరుసగా మూడోసారి క్వార్టర్స్‌లోకి వచ్చాడు. రెండోరౌండ్‌లో శ్రీకాంత్ చైనీస్ తైపీకి చెందిన సూలీ యాంగ్‌ను 21-10, 21-17 తేడాతో ఓడించి క్వార్టర్స్ చేరాడు. మరోగేమ్‌లో హెచ్‌ఎస్‌ప్రణయ్ చైనీస్ తైపీకి చెందిన వైచీని 21-19, 19-21, 21-13 తేడాతో ఓడించి క్వార్టర్‌ఫైనల్స్‌లోకి ప్రవేశించాడు. ఇక మరో షట్లర్ ప్రియాన్షు రజావత్ రెండో రౌండ్‌లోచైనీస్ తైపీకి చెందిన వాంగ్ జూ వెయ్‌పై 21-13, 13-21, 21-19తో కష్టపడి గెలిచి క్వార్టర్‌ఫైనల్‌కు చేరాడు. ఇక ప్రియాన్షు రజావత్ క్వార్టర్స్‌లో కిడాంబి శ్రీకాంత్‌తోపోటీపడుతున్నాడు.

## మరోసారి తెరపైకి సానియా,

# షోయబ్ డైవోర్స్ టాపిక్!

ముంబయి: టెన్నిస్‌స్టార్ సానియా మీర్జా పాకిస్థాన్‌క్రికెటర్‌షోయబ్ మాలిక్‌లు విడాకుల వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. ఇద్దరు విడిపోతున్నారంటూ గత ఏడాదిగాప్రచారంజరుగుతోంది. ఈ వార్తలను సానియా, షోయబ్‌లు కూడా ఖండించలేదు. పట్టించుకోలేదు. ఇద్దరూ విడాకులకు దరఖాస్తుచేసుకున్నారని వ్యాపార ఒప్పందాల్లో భాగంగా ఈ అంశం బహిర్గతం చేయడంలేదని పాకిస్థాన్ మీడియా వెల్లడించింది. ఇన్‌స్టా వేదికగా షోబయ్‌మాలిక్ తన బయోను మార్చడంతోమరోసారి ఈ వ్యవహారం చర్చకు వచ్చింది. షోయబ్ తన బయోలో అథ్లెట్, సూపర్‌వుమన్ సానియా మీర్జాకు భర్త, ప్రేమకు ప్రతిరూపమైన ఒకరికి తండిని అని ఉండేది. అయితే ఇపుడు దాన్ని మాలిక్ మార్చేసాడు. సూపర్‌వుమన్‌సానియా మీర్జాకు భర్తను అన్న పదాన్ని తొలగించి ఓ బిడ్డకు తండ్రి అన్న పదం మాత్రమే ఉంచాడు. దీనితో వీరు విడాకులు తీసుకున్నారన్న పుకార్లువచ్చాయి. పాక్ క్రికెటర్‌మాలిక్‌ను సానియా మీర్జా ప్రేమించి పెళ్లిచేసుకుంది. 2010లో హైదరాబాద్ వేదికగా వీరి పెళ్లిజరిగింది. 2018లో వీరికి ఒక కుమారుడున్నాడు. వీరి వైవాహిక బంధం షోయబ్ అఫైర్ దెబ్బతీసిందన్న ప్రచారం ఉంది. పాకిస్థాన్ మోడల్ ఆయేషాతో మాలిక్ రహస్య బంధం కలిగి ఉన్నాడని, సానియా కు తెలిసి ఆతనికి చెప్పకుండా భారత్‌కు వచ్చేసిందని అప్పట్లో వార్తలు గుప్పుమన్నాయి. ఓ యాడ్‌షూటింగ్‌లోభాగంగానే మాలిక్ ఆయేషాతో బోల్డ్‌ఫోటోలు దిగాడని అప్పట్లో సర్దుబాటుజరిగింది. అప్పటినుంచి ఇద్దరూ వేరుగా ఉంటున్నట్లు తేలింది. హైదరాబాద్‌లోజరిగిన సానియా వీడ్కోలు మ్యాచ్‌కు మాలిక్ హాజరుకాలేదని ఈ అంశాలే వీరినిడైవోర్స్ వరకూ తీసుకెళ్లినట్లు పాకిస్తాన్ మీడియా కోడైకూసింది. వీటిలో వాస్తవం ఎంత ఉందనేది ఈ స్టార్‌కపుల్ మాత్రమే స్పష్టంచేయాల్సిన అవసరం ఎంతో ఉంది.






# బాలీవుడ్ సింగర్‌తో స్మృతి ప్రేమాయణం!

ముంబయి: మహిళాక్రికెట్‌జట్టులో స్మృతి మంధాన ప్రత్యేక పరిచయం అవసరం లేదు. భారత మహిళా టీమ్ వైస్‌కెప్టెన్ ఆటకంటే అందానికే ఫ్యాన్స్ ఎక్కువ. యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉంది. స్మృతి మంధాన ఇపుడు ఓ సింగర్ తమ్ముడితో డేటింగ్‌చేస్తున్నదన్న వార్తలు కుర్రాళ్లకు షాక్ ఇచ్చింది. బాలివుడ్ ఫేమస్ సింగర్ పలక్ ముచ్చల్ తమ్ముడు పలాష్ ముచ్చల్‌తో స్మృతిప్రేమాయణం నడుపుతోందని బాలివుడ్ కోడైకూస్తోంది. దీనికి తగ్గట్టు ఇద్దరూ బాహాటంగానే చెట్టపట్టాలేసుకుని తిరుగుతున్నారు. ఇద్దరూ ఇప్పటికీ స్పష్టంచేయకపోయినావీరిపై లవ్‌ప్రచారం మాత్రం భారీగా ఉంది. ముచ్చల్ ఒక మ్యూజిక్ కంపోజర్, మహారాష్ట్రవాసి అయిన ఆతనికి సోషల్‌మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. బాలివుడ్ హీరోను తలపించే ఆతనిఆహార్యానికి మంచి ఫ్యాన్స్ ఉంది. పలాష్ ముచ్చల్‌చేతిపై ఎస్‌ఎంఅనే టాబూ ఉంది.

# వాణిజ్యం

# ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌ల దిగుమతులపై ఆంక్షలు

న్యూఢిల్లీ, ఆగస్టు 3: విదేశాల నుంచి ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్లెట్లు, పర్సనల్ కంప్యూటర్ల దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించింది. తక్షణమే ఇవి అమల్లోకి వస్తాయని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గురువారం ఓ ప్రకటన విడుదలచేసింది. అయితే 8742 కింద దిగుమతి చేసుకునే ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్లెట్లు, వ్యక్తిగత కంప్యూటర్లు, అల్ట్రా స్మాల్ ఫామ్ ఫ్యాక్టర్ కంప్యూటర్లు, సర్వర్లపై ఆంక్షలు విధిస్తున్నాం' అని వాణిజ్య, పరిశ్రమల శాఖ వెల్లడించింది. అయితే, బ్యాగేజీ రూల్స్ కింద చేసుకునే దిగుమతులకు ఈ ఆంక్షలు వర్తించబోవని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. బ్యాగేజీ రూల్స్ అంటే దేశంలోకి ప్రవేశించే ప్రతి ప్రయాణికుడి లగేజీని కస్టమ్స్ అధికారులు తనిఖీలు చేస్తారు. దీని ప్రకారం విదేశాల్లో ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు కొనుగోలు చేసి కస్టమ్స్ వద్ద సరైన ధ్రువపత్రాలు చూపిస్తే వాటిని అనుమతిస్తారు. ఇక ఇ-కామర్స్ పోర్టల్స్‌లో కొనుగోలు చేసి పోస్ట్ లేదా కొరియన్ ద్వారా దిగుమతి చేసుకునే ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు, కంప్యూటర్లకు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు కల్పించినట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అంతేకాకుండా, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, బెంచ్‌మార్కింగ్, మరమ్మత్తులు, రీ-ఎక్స్‌పోర్ట్, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ కోసం దిగుమతి చేసుకునే వాటికి కూడా ఈ ఆంక్షలు వర్తించబోవని పేర్కొంది. అయితే ఇలా దిగుమతి చేసుకునే వాటిని ఎట్టి పరిస్థితుల్లో విక్రయించకూడదని స్పష్టం చేసింది.



దీనికి కొన్ని మినహాయింపులు కూడా ఇచ్చింది. సరైన అనుమతులు ఉంటే, వాటిని దిగుమతి చేసుకునేందుకు వీలు కల్పించనున్నట్లు తెలిపింది.

హెచ్‌ఎస్‌ఎన్

# 'ఓవర్‌వెయిట్'లో భారత్ మోర్గాన్ స్టాన్లీ రేటింగ్

న్యూఢిల్లీ, ఆగస్టు 3: ఆసియా దేశాల ఆర్థిక వ్యవస్థల రేటింగ్‌లలో ప్రముఖ బ్రోకరేజీ సంస్థ 'మోర్గాన్ స్టాన్లీ' కీలక మార్పులు చేసింది. భారత్ రేటింగ్‌ను మరింత మెరుగుపర్చి 'ఓవర్‌వెయిట్'గా పేర్కొంది. దేశ ఆర్థిక వ్యవస్థలో సంస్కరణల అజెండా మూలధన వ్యయాలు, లాభాల విషయంలో సానుకూల దృక్పథంలో పయనిస్తుందని మోర్గాన్ స్టాన్లీ ఈ సందర్భంగా భారత్‌పై విశ్వాసం వ్యక్తం చేసింది. ఇక ఇదే సమయంలో చైనా రేటింగ్‌ను 'ఈక్వల్ వెయిట్'కు కుదించింది. 'సంస్కరణలు, స్థూల ఆర్థిక స్థిరత్వానికి భారత్ కట్టుబడి ఉంది. దీంతో భారత్‌లోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, పోర్ట్‌ఫోలియోలు పెరిగేందుకు అనుకూల పరిస్థితులు, యువ జనాభా మరింత ఉపయోగపడుతున్నాయి. దీర్ఘకాల అభివృద్ధి దిశగా భారత్ అడుగులు వేయడం ప్రారంభించింది' అని మోర్గాన్ స్టాన్లీ తన నివేదికలో వెల్లడించింది. భారతస్థూల ఆర్థిక వ్యవస్థ సూచీలు స్థిరంగా ఉన్నాయని, ఆర్థిక వ్యవస్థ 6.2 శాతం వృద్ధి అంచనాలను అందుకునే దిశగా పయనిస్తోందని పేర్కొంది. కొద్ది నెలల క్రితమే మోర్గాన్ స్టాన్లీ భారత్ రేటింగ్‌ను 'అండర్‌వెయిట్' నుంచి 'ఈక్వల్ వెయిట్'కు పెంచగా, తాజాగా దన్ని మరింతి పెంచి 'ఓవర్‌వెయిట్' కేటగిరిలోకి చేర్చింది. చైనాలో ఆర్థిక వ్యవస్థ మందగిస్తుండడం, అమెరికా రుణ రేటింగ్‌ను ఫిట్చ్ తగ్గించిన సమయంలో మోర్గాన్ స్టాన్లీ భారత్ రేటింగ్ పెంచడం ప్రాధా న్యం సంతరించుకుంది. 'ఓవర్‌వెయిట్' రేటింగ్ అంటే భవిష్యత్తులో భారత్ ఆర్థిక వ్యవస్థ మెరుగైన పరితీరు కనబర్చేందుకు సిద్ధంగా ఉందని, అంచనా వేస్తూ మోర్గాన్ స్టాన్లీ ఈ రేటింగ్ ఇస్తుంది.





# క్షీణించిన స్టాక్ సూచీలు

ముంబై, ఆగస్టు 3: దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం కూడా నష్టాల్లోనే ముగిసాయి. ఫిట్చ్ రూపంలో మార్కెట్లకు తగిలిన షాక్ కొనసాగుతోంది. దీంతో అంతర్జాతీయ మార్కెట్లతో పాటు దేశీయ మార్కెట్లూ భారీగా నష్టపోయాయి. దీనికి తోడు అమెరికా బాండ్ రాబడులు పెరగడం, విదేశీ పెట్టుబడులు తరలిపోవడం వంటి పరిణామాలు నెగిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. ప్రముఖ బ్రోకరేజీ సంస్థ మోర్గాన్ స్టాన్లీ భారత్ మార్కెట్ల రేటింగ్‌ను ఓవర్ వెయిట్‌గా మార్చి, చైనా రేటింగ్‌ను ఈక్వల్‌వెయిట్‌కు కుదించింది. అయినా ఇవేవీ ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని నింపలేకపోయాయి. వరుసగా రెండ్రోజుల్లో సెన్సెక్స్ 1200 పాయింట్ల మేర క్షీణించింది. దీంతో ఇన్వెస్టర్ల సంపద రూ.5లక్షల కోట్లు ఆవిరైంది. చివరికిసెన్సెక్స్ 542.10 పాయింట్లు క్షీణించి 64,963.08 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 144.90 పాయింట్లు నష్టపోయి 19,381.65 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.72గా ఉంది. ఇన్ఫోసిస్, ఎన్‌టిపిసి, సన్‌ఫార్మా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు స్వల్ప లాభాల్లో ముగిసాయి. టైటాన్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐ బ్యాంకు, నెస్లే ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.





# 'సివిఎస్ హెల్త్'లో లేఆఫ్స్

వాషింగ్టన్, ఆగస్టు 3: అమెరికాకు చెందిన ప్రముఖ రిటైల్ ఫార్మా, హెల్త్ కేర్ సొల్యూషన్స్ కంపెనీ 'సివిఎస్ హెల్త్ కార్పొరేషన్' తన ఉద్యోగులకు బ్యాడ్ న్యూస్ చెప్పింది. మొత్తం వర్క్ ఫోర్స్‌లో 5వేల మందికి ఉద్వాసన పలకనున్నట్లు వెల్లడించింది. తద్వారా ఖర్చులు తగ్గించుకుంటూ, ఆరోగ్య సంరక్షణ సేవలపై ఎక్కువగా ఫోకస్ పెట్టాలని చూస్తోంది. హోమ్ కేర్ ప్రొవైడర్ సిగ్నిఫై హెల్త్, ప్రైమరీ-కేర్ కంపెనీ ఓక్ స్ట్రీట్ హెల్త్‌ను సివిఎస్ ఇటీవల అక్వైర్ చేసింది. తద్వారా తన రిటైల్ బిజినెస్ నుంచి హెల్త్ కేర్ దిశగా మరింత విస్తరించడంపై దృష్టిసారించింది. ఇందులో భాగంగా ఇప్పుడు ఉద్యోగాల కోత విధించింది. తమ క్లినికల్ ట్రయల్స్ యూనిట్‌ను కూడా వచ్చే యేడాది చివరి నాటికి పూర్తిగా మూసివేయనున్నట్లు మేలోనే ప్రకటించింది. అయితే స్టోర్స్, ఫార్మసీలు, క్లినిక్స్ లేదా కస్టమర్ సర్వీస్ సెంటర్లలో కస్టమర్-ఫేసింగ్ పొజిషన్ లను ఈ లేఆఫ్స్ వల్ల ప్రభావితం కావని కంపెనీ ప్రతినిధి తెలిపారు. ప్రత్యర్థి సంస్థ వాల్‌గ్రీన్స్ బూట్స్ అలయన్స్ ఇంక్ కూడా ఇటీవల రిటైల్ ఫార్మసీ కార్యకలాపాల నుంచి వైదొలిగే సమయంలో ఇదేవిధంగా ఉద్యోగాల కోత విధించింది. దాని కార్పొరేట్ వర్క్ ఫోర్స్‌లో 504 మందిని తొలగించగా, ఇప్పుడు సివిఎస్ కూడా అదే బాటలో నడుస్తోంది.





# సెక్షన్ 80సి లిమిట్ పెంపుపై క్లారిటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 3: వేతన జీవులు సంపాదిస్తున్న ఆదాయానికి అనుగుణంగా యేటా టాక్స్ కట్టాల్సి ఉంటుంది. అయితే ఈ పన్ను పోటు నుంచి సెక్షన్ 80సి ద్వారా కొంత మేర లబ్ధి పొందేందుకు కేంద్రం వెసులుబాటు కల్పించింది. అయితే పెరుగుతున్న ఖర్చులు, మెరుగవుతున్న జీవన విధానం వల్ల ఈ మొత్తం ఏ మాత్రం సరిపోదని, ఈ లిమిట్ పెంచాలనే డిమాండ్ ఎక్కువగా వినిపిస్తోంది. సెక్షన్80సి పరిమితిని పెంచాలని ట్యాక్స్ పేయర్స్, టాక్స్ నిపుణులు ఎప్పటి నుంచో కోరుతున్నారు. ఐసిఎఐ కూడా తన ప్రీ బడ్జెట్ 2023 సిఫార్సుల్లో సెక్షన్ 80సి కింద పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పిపిఎఫ్)కు సంబంధించిన మినహాయింపును 1.5 నుంచి 3 లక్షలకు పెంచాలని ప్రభుత్వానికి సూచించింది. అయితే కేంద్రం మాత్రం అందుకు బదులుగా తక్కువ పన్నురేట్లతో న్యూటాక్స్ రెజీమ్‌ను ప్రవేశపెట్టింది. అయితే సెక్షన్ 80సి లిమిట్ పెంపుపై తాజాగా కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేసింది. దీనిపై లోక్‌సభపై లేవనెత్తిన ఓ ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. మినహాయింపులు, ప్రోత్సాహకాలను తొలగించి, పన్ను రేట్లను తగ్గించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. అందువల్ల 80సి పరిమితి పెంచే ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదని చెప్పారు.




# కాగ్నిజెంట్ లాభాల్లో 20% క్షీణత

చెన్నై, ఆగస్టు 3: చెన్నైలో ప్రారంభమై అమెరికా కేంద్రంగా వ్యాపారాన్ని నిర్వహిస్తున్న ఐటి సేవల సంస్థ కాగ్నిజెంట్ తాజాగా జూన్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుతం కంపెనీలో మొత్తం గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 463 మిలియన్ డాలర్లుగా నిలిచింది. గత యేడాది ఇదే కాలంతో నికర లాభం 577 మిలియన్ డాలర్లతో పోలిస్తే ఈ సారి 20 శాతం మేర క్షీణించింది. ఇదే సమయంలో యేడాది ప్రాతిపదికన ఆదాయం 0.4శాతం మేర క్షీణించి 4.9 బిలియన్ డాలర్లుగా నమోదైంది. గడచిన త్రైమాసికంలో కంపెనీ ఆర్థిక సేవలు, కమ్యూనికేషన్స్, మీడియా అండ్ టెక్నాలజీ రంగాల నుంచి రాబడుల్లో క్షీణతను చూసింది. అయితే హెల్త్ కేర్, ప్రొడక్ట్స్ అండ్ రిసోర్సెస్ రంగాల నుంచి ఆదాయం మాత్రం వృద్ధిని నమోదు చేసింది. జూన్ త్రైమాసికం ముగిసే నాటికి మొత్తం కంపెనీ ఉద్యోగుల సంఖ్య 3,45,600గా ఉంది. ఇది అంతకుముందు త్రైమాసికం కంటే 5,900 తక్కువ. ఇదే సమయంలో అట్రిషన్ రేటు 19.9 శాతానికి తగ్గింది. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి కొనసాగుతున్నప్పటికీ కంపెనీ మెరుగైన పనితీరును కనబరిచిందని సిఇఒ రవికుమార్ వెల్లడించారు. 2022 చివరిలో ఇన్ఫోసిస్ నుంచి కాగ్నిజెంట్‌కు మారిన రవికుమార్ కొద్ది రోజుల్లోనే సిఇఒగా బాధ్యతలు చేపట్టారు.




# యుపిఐ రికార్డు బ్రేక్

ముంబై, ఆగస్టు 3: యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) దేశం బ్యాంకింగ్ రంగ రూపురేఖలను మార్చేసింది. జులైలో 9.96 బిలియన్ల లావాదేవీలు యూపిఐ ద్వారా జరిగాయి. జూన్‌లో ఇది 9.43 బిలియన్లుగా ఉండగా, ఏకంగా ఏడు శాతం అధిక లావాదేవీలు నమోదయ్యాయి. జులైలో ఈ లావాదేవీలన్నీ కలిపి మొత్తం రూ.15.34 లక్షల కోట్లుగా నమోదైంది. ఇదే జూన్ నెలలో అయితే రూ.14.75 లక్షల కోట్లుగా నమోదు కాగా, ఇప్పుడు 4 శాతం అధికంగా లావాదేవీలు సాగాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) షేర్ చేసిన డేటా ప్రకారం, గత యేడాది ఇదే నెలతో పోలిస్తే లావాదేవీ పరిమాణం 58 శాతం, విలువ 44 శాతం పెరిగింది. జులై 2022లో రూ.10.63 లక్షల కోట్ల విలువతో 6.3 బిలియన్ లావాదేవీలు యుపిఐ ద్వారా జరిగాయి. మే 2023లో దాదాపు 9.41 బిలియన్ల విలువతో రూ.14.31 లక్షల కోట్ల లావాదేవీలు జరిగాయి. అలాగే జులై 2023లో ఇమ్మిడియెట్ పేమెంట్ సర్వీస్ (ఐఎంపిఎస్) లావాదేవీలు వాల్యూమ్‌లో 468.1 మిలియన్ల నుంచి 5 శాతం పెరిగి 490 మిలియన్లకు చేరుకున్నాయి. విలువపరంగా ఇది జూన్‌లో రూ.5 లక్షల కోట్ల నుంచి 2.4 శాతం పెరిగి జులైలో రూ.5.12 లక్షల కోట్లకు చేరుకుంది. జులై 2022తో పోలిస్తే, ఇది వాల్యూమ్‌లో 7శాతం, విలువలో 15 శాతం పెరిగింది. మేలో ఇది విలువపరంగా రూ.5.26 లక్షల కోట్లు, పరిమాణంలో 500 మిలియన్లు. ఏప్రిల్ 2023లో ఇది వరుసగా రూ.5.21 లక్షల కోట్లు, 496 మిలియన్లు. ఫాస్టాగ్ లావాదేవీల విషయానికి వస్తే, జూన్‌లో 316మిలియన్లుగా ఉన్న వాల్యూమ్ పరంగా ఈ నెల 7శాతం క్షీణతతో జులైలో295 మిలియన్లకు చేరుకుంది. జూన్‌లో రూ.5,196 కోట్ల నుంచి జులైలో రూ.4,981 కోట్లకు 4శాతం తగ్గింది. జులై 2022తో పోలిస్తే ఈ విభాగంలో 11 శాతం వాల్యూమ్ వృద్ధి, 20శాతం విలువ పెరుగుదల కనిపించింది. ఆసక్తికరంగా మేలో పోలిస్తే జులై గణాంకాలు వాల్యూమ్‌లో 12శాతం, విలువలో 8శాతం తగ్గాయి. మేలో రూ.5,437 కోట్లతో 335 మిలియన్ల లావాదేవీలు జరిగాయి. ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ జూన్‌లో 96మిలియన్ల నుంచి 109 మిలియన్లకు 14శాతం పెరిగింది. విలువపరంగా ఇది 11 శాతం పెరిగింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.